విశ్వాసవీరులైన

# సైలస్ ఫాక్స్ - అగ్రిప్ప

## హేండ్లీ బర్డ్ - జార్జ్ ముల్లర్

రచయిత :

బ్రదర్. టి.పి. వరప్రసాదరెడ్డి



సైలస్ ఫాక్స్



అగ్రిప్ప

విశ్వాస వీరులైన

# సైలస్ ఫాక్స్, జార్జి ముల్లర్ హేండ్లీ బర్డ్, అగ్రిప్ప

(సైలస్ ఫాక్స్, జార్జి ముల్లర్, హేండ్లీబర్డ్, అగ్రిప్పగార్ల జీవిత చరిత్ర గ్రంథముల నుండి క్లుప్తముగా సమకూర్చడమైనది)

ప్రచురణ

పి. అబ్రహాం

డోర్ నెం. 13/285, రెవిన్యూ కాలనీ,

అనంతపురం - 515 001.

ప్రథమ ముద్రణ : మే-96

ద్వితీయ ముద్రణ : ఏప్రిల్-2004

2000 కాపీలు

వెల రూ. 15-00

*No Part of our publication may be reprinted without our written permission.*

ప్రతులకు :

బ్రదర్. ఆర్. ఇశ్రాయేల్

లోగోస్ పబ్లిషర్స్

రాజేంద్రనగర్, 3వలైను, గుంటూరు-6.

# సైలస్ ఫాక్స్ గారి జీవిత చరిత్ర

సైలస్ ఫాక్స్‌గారు కెనడా దేశములోని 'ఆల్‌బర్టా' అను పట్టణములో 1893 డిశంబర్ 23న కాలేబు, చెస్సి దంపతులకు జన్మించారు. వారికి అప్పటికే పాల్ అను నాలుగేండ్ల కుమారుడు ఫ్లొరెన్స్ అను కుమార్తె వుండేవారు సైలస్ ఫాక్స్‌గారు మూడవ సంతానముగా వారికిచి జన్మించెను.

ఫాక్స్‌గారు తాను జన్మించిన 23 రోజులకే తన తండ్రిని కోల్పోయినారు. తండ్రి రొమాటిక్ ఫీవర్‌తో 1894 జనవరి 14వ తేదీన మరణించినాడు.

తల్లి ముగ్గురు పిల్లల పోషణాభారము భరించలేక రాబర్ట్స్ అను వ్యక్తిని పెళ్ళాడింది. కానీ ఆరుమాసములైనా కాకముందే రాబర్ట్స్ త్రాగుబోతుగాను, భార్యను బాధించువానిగను వుండెను. రాత్రి గడిచిన తరువాత ఇంటికివచ్చి తన తల్లిని కొట్టుట గమనించిన మూడేండ్ల ఫాక్స్‌గారు తల్లికి అడ్డుగా నిలిచేవారు. "చెడ్డవాడా వెనుకకు వెళ్ళు నా తల్లిని ముట్టవద్దు" అని మారు తండ్రితో అనేవారు. ఆ మాటలోశక్తి వున్నది కాబోలు ఆ మాటలు విన్న రాబర్ట్స్ తన భార్యని కొట్టువాడుకాదు. తిరిగి రోజూ యధాప్రకారం త్రాగి హాజరయ్యేవాడు. ఈ విధంగా రాబర్ట్స్ ప్రతిరోజు అర్ధరాత్రి తరువాత ఇల్లుచేరేవాడు).

దినములు గడిచేకొలదీ తల్లిని కొట్టుట మానని కారణాన తన తల్లి రాబర్ట్స్ నుండి వేరై ఒంటరిగా బిడ్డలతో నివసించనారంభించింది. అన్న పాల్‌కు టొరొంటోలో రైల్వేలో ఉద్యోగము వచ్చిన కారణాన కుటుంబమంతా టొరొంటోకు మార్చవలసి వచ్చింది (అన్న పాల్ తన మిగతా జీవితకాలములో రైల్వేవారి మెప్పుతో అతి ఉన్నత స్థానమునకు వెళ్ళాడు).

బాలుడైన ఫాక్స్‌గారు నాలుగున్నర సంవత్సరములకే స్కూలుకు వెళ్ళగా పదకొండున్నర సం॥ల వరకు చదువు కొనసాగింది. చదువులో చురుకుగానుండి మొదటి స్థానములో నుండేవాడు. 11 ఏండ్ల వయసులో తను విద్యాభ్యాసం చేసేటప్పుడు ఒక నగలవ్యాపారి కుమారుడు అతనికి స్నేహితుడుగా వుండేవాడు. ఆ నగల వ్యాపారి తన కుమారునితో పరీక్షలలో మొదటిస్థానము సంపాదించిన

# సైలస్ ఫాక్స్ గారి జీవిత చరిత్ర

సైలస్ ఫాక్స్‌గారు కెనడా దేశములోని 'ఆల్‌బర్టా' అను పట్టణములో 1893 డిశంబర్ 23న కాలేబు, చెస్సి దంపతులకు జన్మించారు. వారికి అప్పటికే పాల్ అను నాలుగేండ్ల కుమారుడు ఫ్లారెన్స్ అను కుమార్తె వుండేవారు సైలస్ ఫాక్స్‌గారు మూడవ సంతానముగా వారికిచి జన్మించెను.

ఫాక్స్‌గారు తాను జన్మించిన 23 రోజులకే తన తండ్రిని కోల్పోయినారు. తండ్రి రొమాటిక్ ఫీవర్‌తో 1894 జనవరి 14వ తేదీన మరణించినాడు.

తల్లి ముగ్గురు పిల్లల పోషణాభారము భరించలేక రాబర్ట్స్ అను వ్యక్తిని పెళ్ళాడింది. కానీ ఆరుమాసములైనా కాకముందే రాబర్ట్స్ త్రాగుబోతుగాను, భార్యను బాధించువానిగను వుండెను. రాత్రి గడిచిన తరువాత ఇంటికివచ్చి తన తల్లిని కొట్టుట గమనించిన మూడేండ్ల ఫాక్స్‌గారు తల్లికి అడ్డుగా నిలిచేవారు. "చెడ్డవాడా వెనుకకు వెళ్ళు నా తల్లిని ముట్టవద్దు" అని మారు తండ్రితో అనేవారు. ఆ మాటలోశక్తి వున్నది కాబోలు ఆ మాటలు విన్న రాబర్ట్స్ తన భార్యని కొట్టువాడుకాదు. తిరిగి రోజూ యధాప్రకారం త్రాగి హాజరయ్యేవాడు. ఈ విధంగా రాబర్ట్స్ ప్రతిరోజు అర్ధరాత్రి తరువాత ఇల్లుచేరేవాడు).

దినములు గడిచేకొలదీ తల్లిని కొట్టుట మానని కారణాన తన తల్లి రాబర్ట్స్ నుండి వేరై ఒంటరిగా బిడ్డలతో నివసించనారంభించింది. అన్న పాల్‌కు టొరొంటోలో రైల్వేలో ఉద్యోగము వచ్చిన కారణాన కుటుంబమంతా టొరొంటోకు మార్చవలసి వచ్చింది (అన్న పాల్ తన మిగతా జీవితకాలములో రైల్వేవారి మెప్పుతో అతి ఉన్నత స్థానమునకు వెళ్ళాడు).

బాలుడైన ఫాక్స్‌గారు నాలుగున్నర సంవత్సరములకే స్కూలుకు వెళ్ళగా పదకొండున్నర సం॥ల వరకు చదువు కొనసాగింది. చదువులో చురుకుగానుండి మొదటి స్థానములో నుండేవాడు. 11 ఏండ్ల వయసులో తను విద్యాభ్యాసం చేసేటప్పుడు ఒక నగలవ్యాపారి కుమారుడు అతనికి స్నేహితుడుగా వుండేవాడు. ఆ నగల వ్యాపారి తన కుమారునితో పరీక్షలలో మొదటిస్థానము సంపాదించిన

సంతకాలు చేసినారు ఈ ఎమ్మాగారు టొరొంటో పట్టణములో ఫాక్సుగారున్న వీధిలోనే నివసించుచున్న ఫాక్సుగారి స్నేహితుడైన వాల్టర్‌గారి చెల్లెలు. ఈమెను ఫాక్సుగారి భార్యగా ముమ్ముందు చూడగలము.

ఫాక్సుగారు చిన్నవాడుగా సినిమాకు వెళ్ళుచూ 'మేరిపిక్‌షర్ట్' అను సినీతార అభిమానిగానుండి వారమునకు ఐదారు రాత్రులు ఆమె సినిమాలకు వెళ్ళుచూ తానుకూడా ఒక సినీనటుడు కావలెనన్న ఆశ కలిగియుండెను. నటనా చాతుర్యము గలవాడై యుండెను అప్పుడు తాను పనిచేస్తున్న కంపెనీలో పాటలను నేర్పించు ఒక స్నేహితుడుండెను. అతని సహవాసములో ఫాక్సుగారు పాటలు పాడుట, తన స్వరమును పాటలకుఅనుగుణముగా మార్చుట నేర్చుకున్నాడు.

స్వాభావికంగానే ఫాక్సుగారు రమ్యమైన స్వరాన్ని కలిగి యుండిరి. వారి సహవాసములోనే మరొక వ్యక్తిద్వారా తమాషాలు చేయుట, పిల్లలను సంతోషపరచుట నేర్చుకున్నాడు, తనపాటలు, స్వరము, తమాషాలు అన్నియూ తరువాత సేవా జీవితములో ఫాక్సుగారి కెంతో సహాయపడినవి.

## రక్షణ పొందుట

18 సంవత్సరముల వయసురాగా తన జీవితములో గొప్ప మార్పు జరిగినది. తాను కలిగిన నటనా చాతుర్యముతో వేదిక నెక్కుటయా? లేదా ప్రభువునునమ్మి ఆయన సేవ చేయుటయా? ఈ పోరాటములో నుండగా ఒక త్రాగుబోతు ఫాక్సును చూచి "ఫాక్స్! త్రాగుబోతునైన నానుండి ఒక పాఠము నేర్చుకొనుము. ప్రభువును నీ స్వంత రక్షకుడుగా అంగీకరించుము. నావంటి భయంకరమైన ముగింపు నీకుండదు. ఉచితంగానే ఈ మంచి అనుభవమును క్రీస్తును నమ్ముటద్వారా పొందగలవు" అన్నాడు. అటుతర్వాత ఒక రాత్రి తన జీవితములో మరువలేని రక్షణ కార్యము జరిగినది. ఫాక్సుగారి రక్షణ అనుభవమును ఆయన మాటలలోనే విందాము.

"ఆ దినము మధ్యరాత్రి దాటిన తరువాత ఇంటికి వచ్చితిని . బయట ఆకాశములో అలముకొనివున్న చీకటివలె నా ఆత్మలో పూర్తిగా చీకటి అలముకొని యుండెను. నేను పాపములోనూ అపరాధములలోనూ చచ్చినవాడనై యుంటిని.

ప్రభువు నన్ను సమీపించి నాతో ఇట్లు చెప్పుట వింటిని. 'ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును'. (మత్తయి 11:28) నా పాపభారముతో ఏమాత్రము నెమ్మది లేకుండెను. నా జీవిత అంత్యమున నరకము ఖచ్చితమని గ్రహించితిని. నా హృదయములో పోరాటముండెను. ఆ చీకటిలోనే నా గదిలో మోకరించి ప్రభువును నా హృదయములోనికి రమ్మని చేర్చుకొంటిని. ప్రభువు మాటను నమ్మి ఆయనను ఆశ్రయించితిని. ఆ తరువాత ఆనందము, సమాధానము నాలోనికి పొరలి వచ్చెను. పండుకొని నెమ్మదితో నిద్రించితిని. నా హృదయము దేవునితో చక్కబడినది. రక్షణ నిశ్చయతను ప్రభువు నాకప్పుడే యిచ్చెను. నాకిచ్చిన ప్రభువు తనను నమ్ము వారి కెవరికైనను రక్షణ నిశ్చయత ఇచ్చును."

దేవుని నమ్మిన తరువాత సహవాసం ప్రాముఖ్యమైనది. 'ఆంద్రు ఇమ్రి' అను శక్తిగల సంఘకాపరి, సువార్తసేవ, ఆత్మల సంపాదన భారముగల సేవకుని సహవాసమునకు ఫాక్స్‌గారు క్రమముగా వెళ్ళిడివారు. ఈ దైవజనుడైన ఆంద్రూ ఇమ్రిగారు నమ్మిన ఒక్కొక్కరిని ఆత్మల సంపాదకులుగా మార్చువారు. ఒకరోజున ఆత్మల సంపాదనమీద మాటలాడుచూ ఫాక్స్‌గారితో "ఫాక్స్, నీవే! నీవొక ఆత్మ సంపాదకుడవు కావాలి" అన్నాడు. ఫాక్స్‌గారు ఆ భారముతో ఇంటికి వెళ్ళారు.

# ఆత్మల సంపాదనలో

మరుసటి దినము ఆఫీసుకు వెళ్ళి ముగింపు వేళవరకు కూర్చుండి యుండగా ఒక వ్యక్తి ఫాక్స్‌గారితో 'ఇంటికి వెళ్ళక ఇంత అలస్యంగా వున్నావే' అని అన్నాడు. ఆ వ్యక్తి బయటకు వెళ్ళుచుండగా "నీవు రక్షించబడ్డావా?" అని ఫాక్స్‌గారు ఆ వ్యక్తిని అడిగారు. ఆశ్చర్యంగా అతడు వెనుకకు తిరిగి - "లేదు, కానీ రక్షింప బడవలెనన్న ఆశ వుంది" అన్నాడు. ఫాక్స్‌గారు వివరంగా మాటలాడకముందే ప్రభువును నమ్మటానికి సిద్ధంగా ఉన్నానన్నాడు కానీ వాక్యము చెప్పడానికైననూ ఫాక్స్‌గారి చేతిలో బైబిలు లేదు. ఆ సంగతి అర్థము చేసుకున్న వ్యక్తి తన జేబునుండి క్రొత్త నిబంధన గ్రంథము తీసి ఫాక్స్‌గారికిచ్చాడు. " ఈ పుస్తకము నీకు పనికి రాగలదేమో చూడుము ఎవరో నాకిచ్చారు కానీ నేను చదువలేదు" అన్నాడు.

ఫాక్స్‌గారికి బైబిలులో చాలా వచనాలు తెలియవు. తెలిసిన కొద్దిమాటలు అప్పుడు కనిపించలేదు. రోమా 12:11 తీసి చదివినాడు. "ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి". ఇదిగో నీవు మంచివాడవుగాను ప్రభువును నమ్మి మంచి క్రైస్తవుడుగాను ఉండగలవని ఫాక్స్‌గారతనితో అన్నారు. బదులు చెప్పకుండా ఆ వ్యక్తి తీర్మానముచేసి రక్షించబడి చాలా సంతోషముతో వెళ్ళాడు.

అప్పుడు ఫాక్స్‌గారు సంతోషముతో ఆంధ్రూఇమ్రిగారికి ఫోనుచేసి ఒక వ్యక్తిని యేసునొద్దకు నడిపించిన సంగతి తెలిపిరి. "మంచిది! ఈసారి రెండవ వ్యక్తిని నడిపించాలి" అన్నాడు. ఆంధ్రూ ఇమ్రిగారు ఆ రీతిగా పురికొలుపు వ్యక్తి. అప్పుడు ఫాక్స్‌గారు సంతోషముతో నింపబడి "మీ కొరకు ఆత్మలను సంపాదించుట తప్ప ప్రభువా ఇంకేమి చేయును" అని మనసులో తీర్మానించెను. తనకొరకై లక్షలరూపాయలు సంపాదించవలెనన్న ఆశ సన్నగిల్లెను. ఇదియే తన జీవిత ఉద్దేశమని దేవుడు తనకు నియమించిన ఉద్యోగమని ఎరిగెను. పైమాటలు చెప్పచూ సమయమునకు సంబంధించని వాక్యమును తాను చెప్పినను దేవుడు కోతకు సిద్ధముగానున్న పండును తనకిచ్చుట ఆయన ఆశ్చర్యకార్యము.

కొద్దిమందికి రక్షణ వర్తమానము, వాక్యము బాగుగా తెలిసినను ప్రభువుకొరకు ఏ పనిచేయరు. ఫాక్స్‌గారికి తెలిసిన కొద్దిని దేవుడు వాడుకొన్నాడు. ఆ తరువాత ఫాక్స్‌గారు, తాను పనిచేస్తున్న ఆఫీసు పైకప్పుమీద ఆఫీసు పని ముగిసిన వెంటనే ఒక అర్ధగంట బైబిలు క్లాసు జరుపుటకు అధికారుల అనుమతి తీసికొని క్రమముగా జరుపుచుండెను. ఆ పరిచర్యలో ఒక వ్యక్తి ప్రభువును నమ్మి బాప్తీస్మముపొంది సంఘమునకు ఆకర్షించబడెను. కానీ ఆ వ్యక్తి కొద్ది మాసములలోనే మొదటి ప్రపంచ యుద్ధములో చనిపోయెను. బైబిలు కాలేజీలో చేరి మంగళ, గురువారముల సాయంకాలమున తరగతులకు వెళ్ళుచుండెడివాడు. వాక్యమువైపు ఆకర్షించబడి మోకాళ్ళపై వాక్యము ధ్యానించుట నేర్చుకొన్నాడు.

ప్రతి దినము వేకువనే ఒక గంట ముందులేచి వాక్యమును ధ్యానించెడివారు. పగటివేళకూడ బైబిలు కాలేజికి వెళ్ళి వాక్యమును నేర్చుకొన ఆశపడెను కానీ

డబ్బులేదు. కుటుంబపోషణ సమస్యగా నుండెను. ఫాక్స్‌గారు తాను పనిచేయు కంపెనీ వారిని కలసి సాయంకాలము 1 గంటనుండి 5 గంటల వరకు మాత్రమే పనిచేయగలనని చెప్పగా వారు సమ్మతించిరి. కాబట్టి ఉదయము బైబిలు కాలేజి, సాయంత్రము కంపెనీపని! ఈ రీతిగా రెండేండ్లు బైబిలు కాలేజి చదువు ముగించెను. సేవకై గొప్ప చదువు అవసరమా? ఫాక్స్‌గారు ఏడేండ్లు బడిలోను (అనగా ఏడవ తరగతి వరకు) రెండేండ్లు బైబిలు కాలేజీలోను చదివిరి. అంతేకాదు. తానారంభించిన బైబిలు ధ్యానము జీవితాంతము కొనసాగినది.

ఇండియాకు సేవకు రావలెనన్న మనసు మొదట ఫాక్స్‌గారికి లేదు. ఎందుకనగా ఇండియా అప్పుడు బ్రిటీష్ పరిపాలనలో నున్న కారణాన సువార్త బాగుగా వ్యాపించియుండునని తలంచెను. ప్రపంచ పటము చూడగా ఇండియా చిన్నదిగాను ఆఫ్రికా చాలా పెద్దదిగాను కన్పించుచుండెను. ఇండియా విషయము ఫాక్స్‌గారికి తెలియనందున అలాగనుకున్నాడు.

ఒకసారి ఒక దొరగారు ఇండియానుండి వచ్చి కాలేజిలో విద్యార్థులతో ఇండియాలోని సేవనుగూర్చి చెప్పగా, ఈ దొరలంతా తమ సేవను గురించి గొప్పగా చెప్పి యవ్వనస్థులను ఆకర్షించువారని తలంచినారు. మరుదినము ఫాక్స్‌గారు లైబ్రరీలో ఆ దొరగారిని కలసి మాటలాడగా "యవ్వనుడా! నీ జీవితములో ప్రభువు కొరకు ఏమి చేయవలెనని ఉన్నావు" అని ఫాక్స్‌గారిని అడుగగా ఫాక్స్‌గారు సేవచేయవలెనని ఉన్నాను కానీ ఇండియాలో కాదనెను. ఆ దొరగారు మరల తనను కలవమని చెప్పగా ఇండియాను గురించి, మీరు మాటలాడని యెడల మీతో కలిసెదననెను, ఆ దొరగారు సరేనన్నాడు.

# భారతదేశమును గూర్చి భారము

రెండు రోజులైన తరువాత ఫాక్స్‌గారే ఇండియా విషయము అడిగెను. ఆ దొరగారు, మనము "ఇండియా విషయము మాటలాడకూడదనుకున్నాము గదా!" అనెను. "ఫరవాలేదులెండి, ఇండియాలో సువార్త వినబడని పల్లెలున్నవా"? అని అడిగిరి. అనంతపురం జిల్లాలోని మడకసిర అను తాలూకాలో 300 పల్లెలకు

నేటికి సువార్త అందలేదని చెప్పగా అలాంటి స్థలమైన ఇండియాకే నేను వెళ్ళవలెనని ఫాక్సుగారు నిశ్చయించుకొనిరి.

ఇండియాకువచ్చి మొదటిగా ఆ 300 పల్లెలకు ఒక్కొక్కటిగా వెళ్ళి సువార్తను, ప్రకటించిరి. కానీ ఇండియాకువచ్చుట సులువుగా జరుగలేదు. అన్న, అక్కలు పెండ్లి చేసుకొని వేరుగానున్నందున, తల్లి పోషణభారము ఫాక్సుగారిపై నుండెను. తన స్నేహితులు, తాను ఒక గదిలో రహస్యంగా తన తల్లి పోషణ విషయమై ప్రార్థించుచుండిరి. చైనాలో సేవ ముగించుకొని వచ్చిన ఒక మిస్సమ్మ తన ప్రార్థనలో తాను పొందిన జవాబు వారికి తెలుపుటకై వారి ప్రార్థనా మందిరములోనికి ప్రవేశించినది. ఫాక్సుగారు తన అవసరత నిమిత్తమై చేయుప్రార్థనను వినెను. ప్రార్థన ముగిసిన తరువాత ఆ మిస్సమ్మ తన్నుతాను పరిచయము చేసుకొని తనవద్ద మిగులుగా ఉన్న డబ్బును ఏ రీతిగా వాడవలెనని ప్రార్థించుచుండగా జవాబుగా తాను ప్రార్థనా గదిలోనికి పంపబడినట్లుగా తెలిపి, ఫాక్సుగారి తల్లి పోషణకై ఆ డబ్బును వినియోగించుటకు ఇష్టపడెను. ఆ సంగతి విన్న ఫాక్సుగారు సంతోషించిరి. తన తల్లి స్వనీతిపరురాలు కాన ఆ రకమైన పోషణకు అంగీకరించునోలేదో అని తలంచెను. తరువాత ఫాక్సుగారు ఈ సంగతి తన తల్లికి తెలుపగా ఆమె సంతోషముతో అంగీకరించెను.

అద్భుతమైన రీతిగా దేవుడు ఇండియాదేశము కొరకైన సేవా పిలుపును దృఢపరచుచు ఆటకంములను తొలగించెను. ఇండియా సేవకై దేవుడు ద్వారము తెరుచుచున్నను పలు అటంకములు కలుగుచుండెను. ఎమ్మాగారితో ఫాక్సుగారి వివాహము నిశ్చయమైయుండెను. ఫాక్సుగారిని ఇండియాకు పంపుచున్న సి.ఐ.జి. మిషన్‌వారు తామిద్దరు అవివాహితులుగానే ఇండియాకు వెళ్ళవలయుననియు ఇండియాకు వెళ్ళిన తరువాతనే వివాహమాడ వచ్చునని షరతు విధించిరి. ప్రయాణపు ఖర్చుల కొరకై తమంతకు తామే డబ్బు సమకూర్చు కొనవలసియుండెను. ప్రయాణము కొరకై దేవుడు అశ్చర్యరీతిగా డబ్బును సమకూర్చెను. కానీ ఇంకను నూరు డాలర్లు కావలసియుండెను. తాము బయలుదేరుటకు కొన్ని దినములు ముందుగా టొరొంటో బైబిలు కాలేజివారు వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా చైనాలో

దేవుని సేవలో గొప్పగా వాడబడిన దైవజనుడైన 'జోనాథాన్ గోఫోర్త్'గారు మిషను కొరకై అప్పుడు నేను ఎవరిని పంపెదను! నా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను - చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా' అను వాక్యముపై ప్రసంగించిరి. ఆ సమయానికి అది ఎంతో చక్కని వాక్యమైయుండెను.

ఆ సమయమున ఎమ్మాగారు టొరొంటోలోనున్న బైబిలు కళాశాలలో రెండవ సంవత్సరపు విద్యార్థిగా నుండిరి. ఫాక్స్‌గారును, ఎమ్మాగారును పాస్‌పోర్టు నిమిత్తము పాస్‌పోర్టు కార్యాలయమునకు వెళ్ళిరి. ఫాక్స్‌గారు కెనడా దేశస్థుడు కాన ఆయనకు పాస్‌పోర్టు లభించినది. ఎమ్మాగారు అమెరికాలో పుట్టి కెనడాలో పెరిగిన కారణాన అమెరికావారే ఆమెకు పాస్‌పోర్టు ఇవ్వవలెనని తెలిపి, అమెరికాకు వెళ్ళి పాస్‌పోర్టు తెచ్చుకొనుము అనిరి. కాని తాము ప్రయాణము చేయవలసిన దినము (అనగా నవంబరు 25, 1916) ఇంక రెండు దినములు మాత్రమే ఉన్నది. అందుచేత తాను ఆమెను వివాహమాడిన యెడల తన పాస్‌పోర్టుపైనే భార్యగా ఆమెను ఇండియాకు తీసుకొని వెళ్ళుట సాధ్యమని తలంచి ఆ దినమే ఆమెను వివాహమాడ నిశ్చయించెను. అప్పుడు సమయము సాయంకాలము 4 గంటలు. ఆ దినము 1916 నవంబరు 23వ తేది.

## వివాహము

తమ సంఘ కాపరియైన ఆండ్రూ ఇమ్రీగారికి తమ వివాహ నిశ్చయమైన విషయమును తెలుపగా అదే రోజు రాత్రి 9 గంటలకు వివాహ కార్యక్రమము జరుపునట్లుగా నిర్ణయించిరి. ఈ విషయమై అందరికీ తెలుపుటకు సమయములేదు గాన తమకు వీడ్కోలు చెప్పుటకై తమ్మును దర్శించవచ్చిన [illegible] తలచిరి. ఫాక్స్‌గారి తల్లి, అన్న, అక్క, ఎమ్మాగారి అక్క మొదలగువారికి సంగతి తెలుపబడగా వారును వివాహమునకు వచ్చిరి. పెళ్ళి బట్టలు కొనడానికి సమయములేదు. డబ్బుకూడ లేదు. ఉదయము నుండి సాయంకాలము వరకు అక్కడను, ఇక్కడను తిరుగవలసిన మాసిన బట్టలతోనే వివాహవేదికపైకి వెళ్ళిరి. సమయానికి సరిగా

రాత్రి 9 గంటలకు నిరాడంబర రీతిలో వివాహము జరిగినది. ఎమ్మాగారు వారి వివాహ విషయమై ఎవరైన ప్రశ్నించినప్పుడు "వివాహమంతా పరుగెత్తినట్లుగా జరిగినది. అప్పటినుండి ఇప్పటివరకు సేవలో పరుగెత్తుచునే ఉన్నాము" అని చెప్పేదురు. వివాహమైన తరువాత తాము ఎక్కడికి వెళ్ళవలయునో తెలియని స్థితిలోనుండిరి. ఆ సంగతి గమనించిన ఎమ్మాగారి అక్క తన ఇంటికి ఆహ్వానించగా, ఆమె ఇంటిలోనే వారు ఆ రాత్రి గడిపిరి.

మరుసటి దినము పాస్‌పోర్టు ఆఫీసుకు వెళ్ళగా అది మొదటి ప్రపంచ యుద్ధకాలము (1914-1918) కాన అమెరికాకు మాత్రమే పాస్‌పోర్టు యిచ్చిరి. ఇండియా వరకు వెళ్ళుటకు డబ్బు లేనందున హాంకాంగ్ వరకు వెళ్ళు పడవలో హాంకాంగ్‌కు టిక్కెట్లు కొనిరి. హాంకాంగ్ నుండి సిలోన్‌కు, అక్కడినుండి ఇండియాకు రావలసియుండెను. హాంకాంగ్‌లో టిక్కెట్టు కొను సమయానికి దేవుడు డబ్బు సమకూర్చునన్న దృఢ విశ్వాసముతో తమ ప్రయాణం ప్రారంభించిరి.

## మిషనరీ ప్రయాణము

మొదటిగా తూర్పు టొరొంటో నుండి వ్యాన్‌కువర్ వరకు రైలు ప్రయాణము చేసిరి. వారికి వీడ్కోలు చెప్పుటకై వారితో ఎమ్మాగారి అక్కయు, ఫాక్స్‌గారి తల్లియు, అక్కయు ప్రయాణమైరి. ఈ ముగ్గురు పడమటి టొరొంటోలో దిగినప్పుడు ఎమ్మాగారి అక్క నూరు డాలర్లు ఫాక్స్‌గారి చేతికిచ్చిరి. దీనితో ఇండియావరకు చేయు ప్రయాణానికి అవసరమైన చార్జీలు దేవుడు సమకూర్చెను. ఈ ఈవి దేవుడు తమతో ఉన్నాడు అనుటకు నిశ్చయపరచినది. ఈ ఎమ్మాగారి అక్క మరికొద్దిమంది ఆత్మీయులు కలసి ఇండియాలోనిసేవకొరకైన ప్రార్థనా దళముగా ఏర్పడి నమ్మకముగా ఫాక్స్ దంపతుల సేవకై ప్రార్థించుచూ ఫాక్స్‌గారు తన తల్లిని, అక్కను చివరిగా అప్పుడే చూచిరి. (ఫాక్స్‌గారు ఇండియా చేరిన కొలది దినములకు ఆయన తల్లియు, అక్కయు మరణించిరి).

వ్యాన్‌కువర్ లోని ఓడరేవులో 'రష్యారాణి' అను ఓడనెక్కిరి. ఈ ఓడలో హాంకాంగ్ వరకు వెళ్ళవలసియుండెను. ఓడలో నూతన దంపతులకు ప్రత్యేకగదులు

ప్రశ్నించుచుండిరి. అది విన్నపుడు ఆ వ్యక్తి వద్దకు వెళ్ళగా టిక్కెట్లను ఫాక్స్‌గారి కందించి "ఎంత ఆశ్చర్యము! మీరు ఆఫీసునుంచి బయటకు వెళ్ళిన తక్షణమే ఇద్దరు సహరా ఓడ ప్రయాణీకులు తమ ప్రయాణమును రద్దుచేసుకొనిరి. ఎంత అదృష్టవంతులో మీరు" అని చెప్పెను. ఈలాగు జరుగునని తాను ముందే ఎరుగుదునని ఆయన ఆ వ్యక్తితో చెప్పిరి. ఫాక్స్‌గారు, ఎమ్మాగారు ఓడలో ప్రవేశించగా, ముందుగా ఓడలో ప్రవేశించిన ప్రయాణీకులు సయితము ఆశ్చర్యచకితులై ఏరీతిగా జరిగెనని ప్రశ్నించిరి. 'సర్వశక్తిగల దేవుడు' ఈలాగు చేసెనని జవాబిచ్చిరి. ఆ రీతిగా సహరా ఓడలో సిలోన్ చేరి అక్కడనుండి సాయంకాలము 6 గంటలకు బెంగుళూరు పట్టణమునకు వచ్చిరి. ఆ రాత్రి రైల్వేస్టేషన్‌లోని విశ్రాంతి గదిలో మొదటిసారిగా నల్లులు, దోమలు మధ్య నిద్రించిరి.

# ఇండియాలో, ఆంధ్రలో సేవ

ఇండియాలో మొట్టమొదట నుదుటిమీద పురుషులు మూడు నామములు కలిగియుండుట చూచి ఆశ్చర్యపడిరి. అక్కడనుండి అనంతపురం జిల్లాలోని హిందూపురమునకు వచ్చి కొద్దిమాసములు తెలుగు నేర్చుకుంటూ నివసించిరి. తెలుగు నేర్పించుటలో పాస్టరు దేవదాసుగారు సహాయపడిరి. ఒక బ్రాహ్మణ ఉపాధ్యాయుడు తెలుగు నేర్పుచుండిరి. తెలుగు నేర్చుకొనుట ప్రారంభించిన రెండు మాసములలోనే హిందూపురములోని మార్కెట్‌లోనికి వెళ్ళి మొదటిసారిగా ప్రసంగించిరి.

తన తెలుగు భాషా జ్ఞానమును పరీక్షించుకొనుటకు ఒకనాటి సాయంకాలమున చీకటి పడుచుండగా తనకు తెలుగు నేర్పు బ్రాహ్మణోపాధ్యాయుని ఇంటి వద్దకువెళ్ళి భిక్షగాడివలె ధర్మం చెయ్యిస్వామి అని అడిగిరి. ఉపాధ్యాయుడు భిక్షగాడని తలంచి పోయిరమ్మనెను. తిరిగి భిక్షగాడివలె ధర్మం చెయ్యిస్వామి అని బిగ్గరగా అరచెను. ఈ మారు ఉపాధ్యాయుడు కోపంతో గట్టిగా పోయిరమ్మనెను. మూడవమారు ధర్మం చెయ్యిస్వామి అని గట్టిగా అడుగగా ఉపాధ్యాయుడు భిక్షగాడిని తరుము నిమిత్తమై బయటకిరాగా భిక్షగాడికి బదులు ఫాక్స్‌గారు కనబడగా ఆశ్చర్యపడి కనూా [illegible]

అనంతపురము జిల్లాలోని మడకశిరలో ఉన్న మిస్సమ్మ ఆరోగ్యమును బట్టి ఫాక్స్‌గారిని మడకశిరకు సేవ నిమిత్తము మిషన్‌వారు పంపిరి. మొట్టమొదటగా ఎద్దులబండిలో గతులకుల రోడ్డులో ఇరవై ఎనిమిది మైళ్ళ దూరము సాయంత్రం నుండి రాత్రంతయు తెల్లవారువరకు ప్రయాణము చేసిరి. మడకశిరలోని పల్లెలకు కొన్ని సార్లు నడచుచూ, కొన్నిసార్లు సైకిల్‌పై, మరికొన్నిసార్లు ఎద్దుల బండిపై, మరికొన్నిసార్లు గుర్రములపై వెళ్ళుచూ సేవచేయుచుండిరి.

ఇండియాలో ప్రతి 100 మందికి 90 మంది పల్లెలోనే నివసించుచున్న [illegible] పల్లెలకు తిరిగి సువార్త ప్రకటించుట మినహా ఇండియా అంతటా సువార్త వ్యాపింపచేయుటకు వేరొక మార్గము లేదు అని నిశ్చయించుకొనిరి. సువార్త ప్రకటించునపుడు అనుకూలమైన స్థలము చెట్టుక్రిందనో, సంత మధ్యనో ఏర్పరచుకొని పాటపాడిన పిమ్మట సువార్తను ప్రకటించి పత్రికలను పంచుట, వ్యక్తిగతముగా మాటలాడి వారిని ప్రభువునొద్దకు నడిపించెడివారు. మధ్యాహ్నపు ఎండవేళ ఎద్దులబండిలోనే విశ్రాంతి తీసుకొనెడివారు. సాయంకాలపు వేళ మ్యాజిక్ లాంతరు సహాయంతో సువార్తను ప్రకంచువారు.

దూరప్రాంతపు పల్లెలకు వెళ్ళునప్పుడు ఒక గుడారము వేసికొని సుమారు వారము దినములు ఫాక్స్‌గారు, ఎమ్మాగారు అందులో నివసించుచూ సువార్తను ప్రకటించువారు. పగటివేళ ఎమ్మాగారు గృహములను దర్శించుచూ ఎక్కువగా వ్యక్తిగతమైన సేవ జరిగించువారు. ఇండియాకువచ్చిన కొద్దికాలములోనే వరుసగా ఆరుమంది సంతానము కలిగిరి. వారిలో మొదట రూతీ, తదుపరి డొనాల్డ్, జాన్, మేరి, డేవిడ్, జార్ అనువారు.

ఒకమారు గుడారము వేసుకొనివున్న సమయమున గుర్రముపై ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి కోపముగా ఎవరి అధికారంతో ఇక్కడ గుడారము వేసితిరి అని ఫాక్స్‌గారిని ప్రశ్నించిరి. దానికి ఫాక్స్‌గారు ప్రభువైన యేసుక్రీస్తు ఆజ్ఞప్రకారముగా ప్రతి స్థలమునకు వెళ్ళి సువార్తను ప్రకటించుచున్నామని జవాబిచ్చెను. మీరిక్కడ గుడారము తీసి, ఇక్కడనుంచి వెళ్ళిపొమ్మని గట్టిగా ఆజ్ఞాపించెను. ఫాక్స్‌గారు అతనితో నేను ముందు ప్రార్థించెదనని చెప్పి మోకరించి తెలుగులో ఈ రీతిగా

ప్రార్థించెను. "ఓ ప్రభువా, ఈ వ్యక్తి హృదయాన్ని మార్చండి ఇక్కడ నుండి వెళ్ళునది నేను కాక అతనై వుండునుగాక, క్రీస్తు నామమున ప్రార్థిస్తున్నాను. ఆమేన్" అనెను. ఆ తరువాత ఫాక్స్‌గారు కన్నులు తెరచి చూడగా గుర్రముపైనున్న వ్యక్తి గుర్రమును వెనుకకు త్రిప్పి వెళ్ళుట గమనించెను. ఆ వ్యక్తి మరెన్నడు కనిపించలేదు, ప్రభువుకు మహిమ కలిగెను.

## సేవ విజయములు

వీధులలో సువార్తను ప్రకటించడమంటే నాకు ఎంతో ఇష్టం అని ఫాక్స్‌గారు అంటారు. మడకశిరలోని ప్రాముఖ్య స్థలంలో చెట్టుక్రింద నిలబడి సువార్తను ప్రకటించుచుండగా వందలకొలది ప్రజలు గుమికూడి సువార్తను వినేవారు. అనేకులు ప్రభువును నమ్మిరి. కాని ఒకసారి సువార్తను ప్రకటించిన పిదప ఆ గుంపులో నుండి ముగ్గురు పూజారులు ఒక సంస్కృత శ్లోకమును వల్లించగా ఫాక్స్‌గారికి సంస్కృత భాష రానందున మౌనియై జవాబివ్వక యుండెను. ఆ పూజారులు చేరివచ్చిన జనసమూహమునుద్దేశించి ఫాక్స్‌గారికి వేదములు తెలియవనియు, అలాంటి వ్యక్తి మాటలు వినవలసిన పనిలేదనియు చెప్పిరి. ఆ జన సమూహమంతయు అప్పుడు చెదరిపోయిరి. ఈ విధంగా వరుసగా మూడు దినములు జరిగెను.

ఫాక్స్‌గారు కొంత కలతచెందిరి. కానీ ఇంటిలో ఒక ఆత్మీయ పత్రిక చదువుచుండగా ఒక అద్భుతకరమైన ఆలోచన తట్టెను. ఆ మరుసటి దినము వీధిలో సువార్తను ప్రకటించగా పూజారులు వచ్చి మరల సంస్కృత శ్లోకమును చదివిరి. ఫాక్స్‌గారికి అర్థముకాలేదు. కానీ తానొక ఇంగ్లీషు పద్యము చదివి దాని అర్థము చెప్పమన్నట్లుగా వారివైపు చూచెను. పూజారులకు ఇంగ్లీషు రాని కారణాన అర్థము చెప్పలేక మెల్లగా అక్కడనుండి జారుకొనిరి. ఈ రీతిగా ఆటంకములకు సమయోచితమైన జవాబును ఇచ్చెడివారు.

ఒకమారు కొండప్రాంతములో సువార్తను ప్రకటించునప్పుడు ఒకవ్యక్తి కొండవైపు తన చేతిని ఎత్తి చూపించుచూ "ఈ కొండలమీద బఠానీగింజల వంటి

మీ మాటలను ప్రయోగించుట వలన ఫలితమేమియు ఉండదు" అనెను. అందుకు ఫాక్సుగారు-ఆ కొండలలో అక్కడక్కడవున్న మట్టిలో పండిన బఠానీగింజలు జీవము కలిగినవై మొలకెత్తి ఫలించగలవని జవాబిచ్చిరి. ఇందులో ఫాక్సుగారి సమయోచితమైన జవాబును గమనించగలము.

తాను జవాబిచ్చిన రీతిగా తిమ్మయ్య అను ఒక పూజారిలో దేవుని వాక్యము కార్యము జరిగించుట చూడగలము. ఈ తిమ్మయ్యగారు పూజారియై సొంత దేవాలయమును, బహుమంది శిష్యబృందమును కలిగినవాడు. ఈ పూజారిగారు భుజముల వరకు పెంచబడిన వెంట్రుకలు, నల్లని కన్నులు కలిగినవాడు, నల్లమందును సేవించువాడు. ఒకమారు సువార్త ప్రకటించుచుండగా విని ఒక సువార్త ప్రతినిమ్మని ఫాక్సుగారిని కోరెను. ఫాక్సుగారతనికి యోహాను సువార్తనిచ్చి వెళ్ళిన కొన్ని మాసముల తరువాత తిమ్మయ్యలో నిజమైన మార్పుకలిగి తనకు మరికొన్ని పుస్తకములు కావలయునని ఆయనకి వర్తమానము పంపెను. ఆయన ఆ వ్యక్తిని దర్శించి తిమ్మయ్య ప్రభువును రక్షకునిగా అంగీకరించినట్లు గుర్తించి వాక్యానుసారమైన బాప్తీస్మమిచ్చిరి. ఆ తరువాత తిమ్మయ్యగారు అమరాపురములో సంఘము మందిరముకలిగి ఒక సువార్తసేవకుడై గొప్ప ప్రయోజనకరమైన పనిని జరిగించెను. తిమ్మయ్యగారు చనిపోయిరి కానీ వారి పరిచర్య ప్రభావము నిలచి యుండెను.

ఆ తరువాత ఆ గ్రామములో సువార్త ప్రకటించుటకు ఎవరైనా వ్యతిరేకించినయెడల చేరివచ్చిన జనసమూహము పూజారి తిమ్మయ్యగారిని మార్చిన వర్తమానము ఇదేనని గుర్తించి, మరి ఏ ఆటంకమును కలిగించువారు కాదు.

ఫాక్సుగారు ఒకసారి ఒక పల్లెలో సువార్త ప్రకటించునప్పుడు ఒక వ్యక్తి ఆయనను సమీపించి భుజముపై కొట్టి మీరుగానీ మీ సువార్తగానీ మా దేశములో అక్కరలేదనెను. అది ఆయనకి ఆశ్చర్యము కలిగించెను. కానీ వారితోపాటు నిలచిన మార్కు అను స్థానిక సేవకుడు "దొరగారి మీద చేయివేయవద్దు, నేను భారతీయుడిని ప్రభువైన యేసును నమ్మి సువార్త ప్రకటించుచున్నాను. కావలయునంటే నామీద చేయివేయుము" అని మాటలాడెను. ఆ వ్యక్తి

ఎవరిమీదనూ చేయి వేయలేదు కానీ గట్టిగా మాట్లాడుచూ అక్కడి నుండి వెళ్ళిపోయెను.

ఆయన ఈ సందర్భమును మరచిపోయిరి కానీ సుమారు 5 సం॥ తరువాత తిరిగి ఆ ప్రాంతములో కూడికలు జరిగించుచుండగా ఒక వ్యక్తి వచ్చి పైసందర్భమును ఆయనకు జ్ఞాపకము చేసి, "మిమ్ములను అవమానపరచిన వ్యక్తి ఇప్పుడు అస్వస్థత గా ఉన్నాడనియు చేసిన తప్పు విషయమై పశ్చాత్తాపపడి మిమ్మును క్షమించమని అడుగుటకు నన్ను పంపెను" అని చెప్పెను. ఆయన ఈ మాటలువిని అనేక సంవత్సరముల తరువాత దేవుని వాక్యము జరిగించిన శక్తిగల కార్యము విషయమై ఆశ్చర్యపడిరి క్రీస్తుయేసు సేవకులకు విత్తువానిని గూర్చిన ఉపమానము ఎంతో పురికొల్పు కలిగించును అనిరి. అన్ని విత్తనములు కాకపోయినా, కొన్నియైననూ లోతుగా మన్నుగల ప్రదేశములోపడి ఫలించును.

సువార్తలో మ్యాజిక్ ల్యాంటన్ ఉపయోగించుచూ జనసమూహములను ఆకర్షించెడివారు ఫాక్సుగారు. గోడపై పతకాగితమును ఒకదానిని తెరగావుంచి క్రీస్తు రెండవరాకడను గురించిన పటములను ప్రదర్శించువారు ఒకమారు చివరగా అంత్యతీర్పును గురించిన పటములను ప్రదర్శించుచుండగా, జనసమూహములో నుండి ఒక వ్యక్తి కోపముతో ముందుకువచ్చి తెరను చించివేసెను. తెరగా వాడినది పాతకాగితము కావున నష్టంలేదు, అదియునుకాక అప్పటికి అన్ని చిత్రములు ప్రదర్శింపబడి చిట్టచివరిచిత్రము ప్రదర్శింపబడు చున్నది కావున ఆయన దుః ఖపడలేదు. మరియొకమారు చిత్రములు ప్రదర్శించుచుండగా ఒక వ్యక్తి ముందుకు వచ్చి, ఆయన ప్రదర్శనా వస్తువులు అన్నియు తీసివేయుమనియూ, యిక్కడ ప్రదర్శించవద్దనియూ చెప్పెను. ఆయన వ్యతిరేకత చూపక ప్రదర్శనా వస్తువులన్నీ తీసుకొని ప్రక్కకు వెళ్ళిపోయిరి. కూడిక విఫలమైన పిమ్మట గ్రామ పెద్దలు ఆయనను సమీపించి మీరు చూపించిన పటములలో తప్పేమియూ లేదనియు, కాని మిమ్మును ఆటంకపరచిన వ్యక్తి యికఱకడి పూజారనియు కావున మేమేమి ఎదుట చెప్పలేదనిరి. "దేవుని కార్యములును దేవుడే ఆటంకపరచునా?" అని వారు ఆయనను అడిగిరి. అందుకు ఆయన దేవుని కార్యములను ఆటంకపరచు నేత్రాళ

శక్తికలదు. ఆ శక్తియగు సాతాను దేవుని సువార్త ప్రకటనను ఆటంకపరచునని జవాబిచ్చెను.

గ్రామ పెద్దలు అయనను మరునాడు గ్రామములో సువార్తను ప్రకటించు నిమిత్తమై ఆహ్వానించి ఏ తొందర జరగకుండా చూచెదమని హామి యిచ్చిరి. అకనీ అయన ఉద్రిక్తవాతావరణము తగ్గిన తరువాత మీ గ్రామమునకు వచ్చెదనని, రెండు దినముల తరువాత గ్రామ పెద్దలకు ముందుగా తెలిపి వచ్చిరి. అయన ఆ గ్రామంనకు వచ్చునప్పటికి గ్రామంలో కట్టెలు కొట్టుకొనిన వ్యక్తులను క్షణ నిమిత్తమై ఏర్పరచి, గ్రామ పెద్దలు ఆయనకు ఎదురుగా సంపూర్ణమైన రక్షణ క్రింద సువార్త ఏ ఆటంకము లేకుండా ప్రకటించబడెను.

మరొకసారి సువార్త ప్రకటించునప్పుడు సువార్తను వినిన ఒక వ్యక్తి అయనతో "అయ్యా! ఈ సువార్త మీ దేశములో ఎంత కాలము నుండి వుందని" ప్రశ్నించెను. అనేక ఏండ్లనుండి ఉన్నదని అయన జవాబిచ్చిరి. ఆ వ్యక్తి "అలాగైతే గత కాలములోనే ఈ సువార్తను మా దేశములోనికి ఎందుకు తీసుకురాలేదని" ప్రశ్నించెను. ఈ మాట అయనను ఎంతో గుచినట్లుగా ఉండెను.

వాక్యము విని రక్షణపొందిన ఒక స్త్రీకి ఒకసారి దిగుడు బావిలో బాప్తీస్మము ఇచ్చునప్పుడు బాప్తీస్మము పొందు స్త్రీయు, ఫాక్సుగారును బావిలోని మెట్ల మీదనుండి కాలుజారి నీటిలోనికి పడిపోయిరి అయన పైకిలేచి చూడగా ఆ సహోదరి కన్పించలేదు. ఆమెకు ఏమైనా ఆపద కల్గియుండునేమో అని సహాయపడ తలంచుచుండగా ఆమె నీటిలో నుండి పైకి తేలి వచ్చుచుండెను. ఆమె పైకి వచ్చి "అయ్యా! నేనెంత పాపాత్మురాలనో దేవుడు నన్ను నీటిలోనికి ముంచివేసెను" అని జవాబిచ్చెను. అయన ఈ సంఘటన విషయమై మొదట కలత చెందిననూ ఆ స్త్రీ ఇచ్చిన జవాబును బట్టి ఎంతో సంతోషించిరి.

ఇండియాలోని సేవలో ఇండియా తరహా వస్త్రధారణను అయన ప్రేమించువారు. ఆ రీతిగా తాను ప్రజలకు సన్నిహితుడు కాగలడని తలంచువాడు. బ్రిటీష్ ప్రభుత్వ అధికారులు ఈ విషయమై అభ్యంతరము చెప్పిననూ యిష్టపడలేదు.

ఒకమారు జిల్లా కలెక్టరుగారు ఈ దుస్తులను ధరించుకొనుట ద్వారా నిన్ను నీవే హీనపరచుకొనుచున్నావని చెప్పిరి. కానీ ఆయన ఇండియా దేశపు దుస్తులు తనకెంతో సౌకర్యముగా నుండునని తలంచెడివారు. ప్రారంభకాలములో బూట్లకు బదులుగా చెప్పులను వాడువారు. ఒక మారు సువార్తకు వెళ్ళుచూ చెప్పులవలన కాలి బొటనవ్రేలికి గాయము కాగా ముందుకు సాగలేక కూర్చుండి 'ప్రభువా! ఒక్క అంగుళమైనను ఇంక ముందుకు సాగలేను సహాయము చేయుము' అని ప్రార్థించెను. ప్రార్థింపగా ఇండియా పద్ధతిలోనే వస్త్రములు, చెప్పులు మాత్రమే వాడవలెనని ప్రభువు సెలవివ్వలేదని గుర్తించి నాటినుండి చెప్పులు మాత్రమే కాక అనుకూలత కొరకై బూట్లు కూడ వేసుకొనెడివారు కానీ ఇండియాదేశపు దుస్తులను ప్రేమించుట మానలేదు. అర్థంలేని విపరీతమైన పద్ధతులు మంచివి కావని, వాటి వలన ప్రభువు పనికి నష్టము కలుగునని పాఠము నేర్చుకొనెను. అజాగ్రత్తవలననూ, విపరీతమైన పట్టుదలవలననూ పాదములను పాడుచేసికొనక, ఆయన సేవలో వాడబడుటయే తన జీవితములో ప్రాముఖ్యమని తలంచెను. ఆయన మడకశిరలో సేవచేసిన కాలములో ఆ 300 పల్లెలను తిరిగి సువార్తను ప్రకటించిరి.

కెనడా నుండి ఇండియాకు బయలుదేరిన ప్రారంభదినములలో ఇండియాదేశపు ఆహారపదార్థములు భుజించుటకు కష్టపడుచుండిరి. దంపతులిరువురు ఈ విషయమై ప్రభువును ప్రార్థించగా అద్భుతరీతిగా వీరి అభిరుచులు మారి ఇండియా భోజనములు రుచిగా కన్పించసాగెను. ఇండియా దేశములోని పలు ప్రాంతములలోని నీరు త్రాగుటవల్ల అనేకసార్లు అనారోగ్యమునకు గురియైరి. పలుమారులు మరణపడకలో నుండిరి. కదిలించ వీలులేనిస్థితిలో వైద్యులే పడక యొద్దకు వచ్చి మందివ్వవలసి వచ్చేదిది.

ఒకనాడు అలాంటి ప్రాణాపాయ స్థితిలోనున్నప్పుడు తన పెద్ద కుమారుడైన డొనాల్డ్‌ను పిలిచి తలపై చేతులుంచి "దేవుడు నిన్ను ప్రార్థనాపరునిగాను, దైవజనుని గాను, వాక్యము నేర్చుకొను వానిగను చేయునుగాక" అనెను. దేవుని కృపవలన కొంత ఆరోగ్యము మెరుగైన తరువాత బెంగుళూరులోని మిషన్ బంగళాలో విశ్రాంతి

తీసుకొన తలంచి బెంగుళూరు రైల్వేస్టేషను నుండి గుఱ్ఱపుబండిలో మిషను బంగళావరకు వెళ్ళగా, బంగళాలోని మిషనరీవారు బంగళాలో ఖాళీ లేనందున ఆయనను లోపలికి ఆహ్వానించలేదు. దానిని గమనించిన ఆయన బంగళాలో బయటున్న గుఱ్ఱపుబండి వరకు రాగా బండిని తోలువాడు. "అయ్యా ఇంకెక్కడికి వెళ్ళాలి?" అని ప్రశ్నించెను. రోడ్డు వెంబడి వెళ్ళమని ఆయన జవాబిచ్చిరి. గుఱ్ఱపుబండి రోడ్డు వెంబడి వెళ్ళుచుండగా ఒక యూరోపియన్ వనిత ఆయనను గుర్తించి "అయ్యా, మిరెక్కడికి వెళ్ళుచున్నారు? లోనికిరమ్ము" అని ఆహ్వానించి వారి నిమిత్తమై బస సిద్ధముచేసి వారు బెంగుళూరులో ఉన్నంతకాలము వారిని పరామర్శించెను. ఆమె ఒక జిల్లా విద్యుత్ ఇంజనీర్‌గారి భార్యయై యుండెను. ఆ ఇంజనీర్‌గారు, వారి భార్య ఆత్మీయులైన కారణాన ఆయనతో ఎక్కువగా పరిచయము లేకపోయినను వారిని చేర్చుకొని చక్కని పరిచర్య జరిగించిరి.

ఒకమారు 107 డిగ్రీల జ్వరము వచ్చినది. కానీ దేవుని కృపవలన ఇటువంటి ప్రాణాపాయములనుండి కాపాడబడిరి. ఆయన మాత్రమే కాకుండా పిల్లలందరుకూడ పలుమార్లు వ్యాధిగ్రస్తులయిరి. పెద్ద కుమార్తె రూతు ఒకసారి మరణపడకలో నుండిరి. కానీ దేవుడు ఆశ్చర్యరీతిగా వారిని కాపాడెను. ఆ బిడ్డయే ఫాక్స్ దంపతులను వృద్ధాప్యకాలములో జాగ్రత్తగా పరామర్శించెను, (మిగిలిన బిడ్డ లందరు కూడా పలుమార్లు అనారోగ్యముచేత బాధింపబడగ దేవుడు ఆశ్చర్యరీతిగా వారిని కాపాడుచుండెను.)

## అగ్రిప్పగారిని కలుసుకొనుట

కళ్యాణదుర్గములో మిషనరీగానున్నప్పుడు 'అగ్రిప్ప' గారను సువార్తసేవకునితో పరిచయమేర్పడినది. ఆ పరిచయము సహవాసముగా మారి వారిద్దరి మధ్య విడదీయరాని ఆత్మీయ బంధమేర్పడెను. వారిరువురు పౌలు-బర్నబాలవలె, పౌలు-సీలలవలె, సీల-తిమోతీల వలె సేవలో కలిసి ముందుకు సాగిరి.

మిషన్ కట్టడల క్రింద సేవలో స్వాతంత్ర్యములేదని గుర్తించి 1925 ఆగష్టు నెలలో మిషన్ పనికి రాజీనామా చేసి ప్రభువు మీద అనుకొని సేవచేయుటకు

తీర్మానించి ఫాక్స్‌దంపతులు బెంగుళూరుకు వెళ్ళిరి. ఆ మీదట కొద్దికాలమునకు రాజీనామా చేసిన అగ్రిప్పగారు అనంతపురమునకు వచ్చి ప్రభువును సేవించిరి. ఫాక్స్‌గారు అగ్రిప్పగారు కలసి చేసిన సేవ ఎంతో గొప్పది. (వారి సేవా వివరములు తరువాత చూడగలము.) మిషనుకు రాజీనామా చేసిన తరువాత ఆయనకు గతములో సహాయము చేయుచున్న కెనడా దేశములోని సంఘమువారికి తనకిప్పుడు సి. ఐ జి. మిషన్‌తో సంబంధము లేదనియు, ఈ విషయము మీకిష్టములేనిచో ఆర్థిక సహాయము ఆపివేయవచ్చుననియు తెలిపిరి.

ఆ సంఘము వారు అప్పటినుండి ఆర్థిక సహాయం పంపలేదు. కానీ ఆయన మిషన్‌పనికి రాజీనామా చేసిరని ఐగుప్తులోని నైలునదీ ప్రాంతములో నివసించు అరబ్ క్రైస్తవులు తెలిసికొని ఆర్థికముగా ఆదుకొనిరి. ఆ దినములలో వారి పిల్లలు స్కూలులో చదువుచున్న కారణమున ఈ డబ్బు వారికి అవసరమైయుండెను. పలుమారులు బిడ్డలు స్కూలు ఫీజుల నిమిత్తమును దేవునివైపు చూచుచూ రాత్రంతయు ప్రార్థనలో గడిపెడివారు. కొంతకాలము బిడ్డలను హాస్టలులో నుంచక, ఉదకమండలములో నివసించుచూ ఎమ్మాగారు బిడ్డలను చూచుకొనుచుండగా ఆయన సేవలో ముందుకు సాగువారు. ఆ దినములలో ఆర్థిక ఇబ్బందులను బట్టి పాత బట్టలనే మాటిమాటికి కుట్టి బిడ్డలకు తొడిగించుచుండగా, స్కూలు యాజమాన్యపువారు వారిపిల్లల దుస్తులు స్కూలు స్థాయికి తగినట్టుగా లేవని ఫిర్యాదు చేయువారు. వీటన్నిటికి ప్రార్థనలో పోరాడి ఫాక్స్ దంపతులు జవాబు పొందుచుండిరి. స్కూలుఫీజు కట్టుటలో పలుమార్లు అలస్య మయ్యేడిది.

ఒకరోజు స్కూలు ఫీజు విషయమై ప్రార్థించుచుండగా, వారి వీధిలోనే నివసించుచున్న 'బెవన్ మిస్సమ్మ' గారికి నూరు రూపాయలు ఈవి వచ్చినది. ఆమెకు అవసరములు వున్నను తన హృదయములో నున్న భారమునుబట్టి ఆ డబ్బును తన కొరకై వాడుకొనక ఫాక్స్‌గారు ప్రార్థనలో గడిపిన రాత్రికి, మరునాడు ఉదయము మిస్సమ్మగారు ఆ నూరు రూపాయలు ఆయన కందించిరి. ఈ రీతిగా ఆశ్చర్యకరముగా దేవుడు సహాయం పంపుచుండెను.

స్కూలు ఫీజు విషయమైన భారము ఆయన భరించుచుండగా, బిడ్డలకు

ఆహారము పంచిపెట్టు భారము ఎమ్మాగారిపై నుండెను. కొన్నిమార్లు తన దగ్గరనున్న డబ్బుతోనే తన ఇంటిలోని అవసరతలను తీర్చుచుండెను. వారి ధాన్యము నిలువయుంచు పాత్ర యెప్పుడూ నిండుగా నుండకపోయినను ఖాళీగా ఎన్నడును వుండినదికాదు. 'సింహపు పిల్లలు లేమికలవై ఆకలిగొనినను యెహోవా నాశ్రయించు వారికి ఏ మేలుయు కొదువనుండదు, 'మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము' అని పలుమార్లు వారు చదివిన మాటలలోని అర్థమును తమ అనుభవములో నేర్చుకొనిరి.

(కుటుంబములో ఒకసారి జరిగిన క్రింది అనుభవమును తమాషాగా వారి జీవితకాలమంతా బిడ్డలు చెప్పుకొనుచుండిరి. ఒక రోజు అల్పాహారముగా బియ్యము గంజిని త్రాగిరి. మధ్యాహ్నం అన్నము, రాత్రియు అన్నము తినిరి. ఎప్పుడునూ అన్నము తినలేక పిల్లలు, "ఎప్పుడూ అన్నమేనా?" అని అడుగగా, ఎమ్మాగారు తమకున్నదదేననియు, ఇష్టమున్నచో తినవచ్చుననియు లేనిచో భోజనములేకుండ వుండవచ్చుననియు చెప్పిరి. ఆ దినమున తండ్రి ఇంటిలో లేని కారణాన పిల్లలు ఆ రీతిగా అడిగిరే కానీ తండ్రి ఉండిన యెడల ఆ రీతిగా మాట్లాడు ధైర్యము లేకుండిరి.)

1925లో ఫాక్స్‌గారు మిషనును వదలినది మొదలు ఇండియాలో చిట్టచివరిగా సేవ చేసిన 1968 సంవత్సరము వరకు సువార్త కొరకై బాహాటముగా ద్వారము తెరువబడియుండెను. అనేక సంఘములలోను, మిషన్‌వారి సమావేశములలోను వాక్యపరిచర్యకై ద్వారము తెరువబడియుండెను. సువార్త ప్రకటనలో ఏ బేధము లేకుండ తెరువబడిన స్థలములకు వెళ్ళి సువార్తను ప్రకటించువారు. ఆంధ్ర ప్రాంతమంతటను పట్టణములలోను, వందలకొలది పల్లెలలోను తిరిగి సువార్తను అందించుచుండిరి.

## హేండ్లిబర్ట్ గారిని కలుసుకొనుట

తాను మిషన్‌లో వుండగనే సేవలో ఆతురత కలిగి మద్రాసు పట్టణపు వీధులన్నిటిలోను సువార్తను ప్రకటించుచూ, కరపత్రములను పంచుచున్న

హేండ్లీబర్డ్‌గారను ఒక ఆంగ్లేయ దొరగారి గురించి అయన వినిరి. వారితో పరిచయము చేసికొను నిమిత్తమై మద్రాసుకు వెళ్ళిరి. వారి పరిచయమును అయన మాటలలోనే విందాము.

"ఒకనాటి ఉదయం కలకత్తా మెయిలులో మద్రాసు చేరి హేండ్లీ బర్డ్ నివసించుచున్న గది వద్దకు వెళ్ళితిని వారు నా కొరకై కనిపెట్టుట లేదు కానీ నేను తలుపుతట్టగానే తలుపుముందు నిలబడి వున్న సన్యాసివంటి కాషాయ వస్త్రమును ధరించియున్న తెల్లనివ్యక్తినైన నన్ను చూచి మీరెవరని ప్రశ్నించిరి. దేవుని సేవకుడనని జవాబిచ్చితిని. గదిలోనికి రమ్మని ఆహ్వానించి ఫలహారము నిచ్చిరి. ఆ దినమే హేండ్లీబర్డ్‌గారు, నేను మద్రాసు పట్టణపు వీధులలోనికి వెళ్ళి తెలుగు వారి మధ్య సువార్తను ప్రకటించితిమి. వారితో కొన్ని దినములు గడిపి ఒకరి ద్వారా ఒకరము సంతోషించితిమి.

నేను ధరించిన వస్త్రములను గురించి వారిష్టపడలేదని నేను గమనించితిని. కానీ దాని విషయమై వారేమియు మాటలాడలేదు ఈ మా మొదటి పరిచయం ఒక గాఢమైన బాంధవ్యముగా మారి తర్వాత అనేక సంవత్సరముల వరకు పలుమారులు మద్రాసుకు వెళ్ళి వారితో కలసి సువార్త కూడికలను జరిగించుటకును, ఆత్మలు సంపాదించుటకును తోడ్పడింది. ఆ దినములలో హేండ్లీబర్డ్‌గారు మద్రాసులో ఒక ఇంటిని అద్దెకు తీసికొని ఇంటిపైన గడ్డితో కప్పబడిన అతి సామాన్యమైన గదిలో నివసించుచుండిరి. క్రింది అంతస్తులోనున్న ఇంటిని సంఘము కూడుకొనుటకును, మద్రాసుకు చదువు నిమిత్తము, ఉద్యోగముల నిమిత్తమును వచ్చు యవ్వనస్థుల నివాసముగను వాడుచుండెను. ఈ రీతిగా యవ్వన సహోదరులను క్రైస్తవప్రేమలోను, శిష్యత్వములోను తర్ఫీదు చేయువాడు. పట్టణములోని భయంకరమైన పరిస్థితుల నుండి వారిని కాపాడుట యందు ఆశ కలిగియుండెను. (మేము కలసి పాల్గొనిన మొదటి రొట్టె విరుచు ఆరాధనా క్రమమునందు నేనేమైనా మాటలాడవలెనా? అని హేండ్రీబర్డ్‌గారిని అడిగితిని. జవాబుగా-ఫాక్స్‌గారూ! మీ మాటలు వినుటకై మేమిక్కడికి రాలేదు. అందరికంటే ప్రముఖమైన ప్రభువైన యేసుకొరకు ఇప్పుడు మనము ఎదురు చూడవలయుననిరి.

హేండ్లీబర్గ్ గారి, ఇటువంటి స్వేచ్ఛతోకూడిన రొట్టెవిరుచు ఆరాధనా క్రమమునన్నెంతో ఆకర్షించినది. హేండ్లీబర్గ్‌గారి జీవితము, సేవ నాసేవాజీవితముపై ఎంతో ప్రభావమును కలిగించినవి. మా మధ్య పౌలు - తిమోతిల బాంధవ్యమేర్పడెను. హేండ్లీబర్గ్ గారి నుండి అనేకమైన సంగతులు నేర్చుకొంటిని" సైలస్ ఫాక్స్‌గారు. ఒక విధముగా హేండ్లీబర్గ్ గారి ఆత్మీయ కుమారుడని చెప్పవచ్చును.

## కేరళలో ఫాక్స్

ఒకమారు ఆయన కేరళలో ఉజ్జీవసభలు జరిపించుచుండగా 'కురియన్' గారను ఒక సహోదరుడు మళయాళం భాషలోనికి అనువాదము చేయుచుండిరి. "అప్పుడు నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట - నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపమనగా"మా నిమిత్తమై ఎవడుపోవును అని ఆయన బహిరంగముగ సవాలు చేసెను. జవాబుగా భాషాంతరము చేయుచున్న కురియన్ గారు దేవుడు ఈ మాట తనతోనే మాటలాడినట్టు గమనించి "నేనున్నాను. నీ సేవకై నన్ను పంపుము ప్రభువా!" అనిపలికెను. సహోదరుడు కురియన్ గారితో దేవుడు తన సేవకొరకై ముందుకు రావలెనని ప్రేరేపించగా మునుపు తాను దేవుని పిలుపునకు విధేయత చూపలేదని తెలిపిరి. తాను చక్కెర కర్మాగారములో మంచి ఉదోగ్యము చేయుచుండెను. ఈ మారు దేవుని పిలుపును ఎదిరించలేక విధేయత చూపి ఉద్యోగమునకు రాజీనామ చేసి సేవకై తన జీవితమును సమర్పించుకొనిరి.

మరొకసారి ఆయన ఉజ్జీవసభలలో 2 రాజులు 6 : 6 పై 'ఇనుము నీటిపై తేలగదా' అను అంశముపై ప్రసంగించు చుండిరి. " ఆ దైవజనుడు - అదెక్కడ పడెనని అడిగెను; వాడు అతనికి ఆ స్థలమును చూపింపగా కొమ్మయొకటి నరికి నీళ్ళలోవేయగా గొడ్డలి తేలెను."

ఆ కూడికలో 'టమిల్ డేవిడ్' అను ఒక సేవకుడు వాక్యము వినుచుండెను. గతంలో ఈ టమిల్ డేవిడ్ గారు సిరియన్ క్రైస్తవుల మధ్య గొప్పసేవను చేసి

సుమారు 30 వేల మందిని ప్రభువు యొద్దకు నడిపించియుండిరి. ఇప్పుడు ఆత్మీయ జీవితములో చల్లారి సుమారు ఏడేండ్లు సేవలో వెనుకబడియుండెను. ఆ సమయములో అతడు ఫాక్స్‌గారి ప్రసంగమును వినుచుండెను. ఆ సమయములో ఆయన ప్రవక్తల శిష్యుడు నీటిలో పోగొట్టుకొనిన ఇనుపగొడ్డలి, ప్రవక్త ఆజ్ఞమేరకు నరుకబడిన కొమ్మ నీటిలో వేయబడగా గొడ్డలి తేలెనియు, ఆ శిష్యుడు చేయి చాపి గొడ్డలిని పట్టుకొనెననియు ప్రకటించుచుండిరి. ప్రవక్త శిష్యుడు పోగొట్టుకొనిన ఆ గొడ్డలి విశ్వాస జీవితము అనియు గొడ్డలి నీటిలో మునుగుట అనగా విశ్వాస జీవితములో వెనుకబడుట అనియు బోధించెను. నరుకబడిన కొమ్మ లేనియెడల ఇనుపగొడ్డలి నీటిలో తేలుట అసాధ్యమని బోధించిరి, నరుకబడిన ఈ కొమ్మ సర్వలోకము నిమిత్తము వధించబడిన ప్రియ ప్రభువైన 'యేసుక్రీస్తు' అనియు, ఆయననుబట్టి ఆత్మీయ జీవితములో చల్లారినవారు తిరిగి పైకి లేవవచ్చునని బోధించుచుండిరి. ఈ మాటలు వినుచున్న టమిల్ డేవిడ్ గారు విశ్వాసముతో ప్రభువైన యేసువైపు చూచి తన వెనుకబడిన జీవితము విషయమై పశ్చాత్తాపపడి తన జీవితమును నూతనముగా ప్రభువుకు సమర్పించుకొని ప్రభువు సేవలో ముందుకు సాగెను.

## మంటలు..... మంటలు

1935లో హేండ్లీబర్డ్ గారు బొంబాయిలో నుండగా అయనతో ఫాక్స్‌గారు సేవకై బొంబాయి వెళ్ళిరి. ఒకగదిలో ఆ రాత్రివేళ యూదా పత్రిక లోని 23వ వచనముపై అగ్ని అను మాటమీద ప్రసంగించుచుండిరి. బైబిలులోనున్న మూడు రకములయిన, అగ్నిలను గురించి మాటలాడుచుండిరి. అందులో మొదటిది - 'హృదయముననున్న అగ్ని' అనగా దురాశలనియు, రెండవ అగ్ని - 'నాలుక' అనియు, మూడవది - 'నరకాగ్ని' అనియు బోధించుచుండెను. నరకాగ్ని యొక్క భయంకరత్వమును గురించి వివరించుచూ తన ముందున్న కుర్చీపై ఆనుకొని "మంటలు... మంటలు...." అని అరుచుచుండిరి. ఆ శబ్దమునకు కూడికలో వుందువారిలో ఏ ఒక్కరు నిద్ర మత్తులు కాక అందరూ ఆశ్చర్యచకితులై, ఏమి జరుగునోయని గమనించుచుండిరి.

ఆ అరుపులకు వీధిలో నివసించువారు అగ్నిమంటలు నిజముగా వ్యాపించినవేమో అని తలంచి అగ్నిమాపక దళము వారికి తెలియపరచిరి. ఆ గది చుట్టుప్రక్కల నివసించు ప్రజలు కూడ ఆ గదిలో నిజముగా అగ్నిమంటలు వ్యాపించుచున్నవని తలంచి మంటలు ఎక్కడ వున్నవోనని గమనించుచుండిరి. కానీ ఆయన ఇంకను "మంటలు....మంటలు..." మంటలు అని అరచుట మానలేదు. అప్పుడు దైవజనుడైన హేండ్లీబర్డ్ గారు అగ్ని మంటల తీవ్రత ఎంతో గొప్పదనియు ప్రతి ఒక్కరు. ప్రతిమానవుడు దేవునితో సమాధానపడవలసిన సమయము ఆసన్నమైదని వివరించిరి. అదే సమయానికి బొంబాయి పట్టణపు అగ్నిమాపక దళమువారు యంత్రముతోసహా ఆ స్థలమునకు చేరి ఎక్కడ అగ్నిమంటలు వ్యాపించి యున్నవోనని పరీక్షించుచుండిరి. కానీ నిజమైన అగ్నిమంటలు అక్కడలేవని నరకాగ్నియొక్క తీవ్రతను గురించిన బోధ అక్కడ చేయబడుచున్నదని తెలిసికొని ఆశ్చర్యచకితులై అక్కడనుండి వెళ్ళిపోయిరి.

మరుసటి దినము బొంబాయి పట్టణపు వార్తాపత్రికలన్నిటిలోనూ 'అగ్నివంటి అమెరికా దేశపు దేవుని సేవచేయు సువార్తికుడు, బోంబాయి అగ్నిమాపకదళం వారిని పిలిపించెను' అను వార్తను ప్రచురించిరి. ఈ వార్తద్వారా ఆయన ఒక శక్తిగల ప్రసంగీకుడని బొంబాయి పట్టణములోని వారందరు గుర్తెరిగి తరువాత కాలములో బొంబాయి పట్టణములో జరిగిన ప్రత్యేక సభలకు బహుమంది జనము ఆకర్షించబడిరి.

1938లో కుటుంబసమేతంగా ఆయన అనంతపురం చేరి ఒక అద్దెఇంటిలో కాపురముండి దైవజనుడైన 'అగ్రిప్ప' గారితో కలసి దేవుని సేవలో 1945వ సంవత్సరము వరకు ముందుకు సాగిరి. అనంతపురంలోని ఈ సేవ ఫాక్స్‌గారి సేవాజీవితమంతటిలో ఉన్నతమైనది. అనంతపురమును కేంద్రముగా కలిగి ఆంధ్రప్రాంతమంతయూ సంచరించుచూ దేవుని సేవ చేయుచుండిరి.

అనంతపురం చుట్టుప్రక్కలగల గ్రామములకు కాషాయవస్త్రములను ధరించుకొని ఆయన తంబూరాను వాయించుచూ, పాటలు పాడుచూ సువార్తను బోధించువారు. అనంతపురంలో సంఘమును దైవజనులైన ఆయనయు,

అగ్రిప్పగారును కలసి క్రొత్తనిబంధన సత్యముల ప్రకారము కట్టుచుండిరి. మరియు యవ్వనస్థులను తమ స్వంత బిడ్డలవలె చూచుకొనుచూ "మా బిడ్డలు ఇప్పుడు దూరముగానున్నారు. మీరే మా బిడ్డలు" అనుచుండిరి. ఆయన అనుదినము యవ్వనస్థులకు వాక్యము నేర్పించుచుండిరి.

మరియవలె యేసు పాదములయొద్ద కూర్చుని దేవుని వాక్యమును నేర్చుకొనిన యువ్వనులు ఇప్పటికిని ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రములలోనూ పలుప్రాంతములకు చెదరి సంఘముల విషయము, సేవల విషయము భాధ్యతగల్గి ప్రభువును సేవించుచున్నారు. ఆయన దాదాపు ఆరు, ఏడు భాషలలో చక్కగా మాటలాడగలరు. ఇవికాక మరి మూడు, నాలుగు భాషలు మాటలాడగలరు. పల్లెలలోనూ, పట్టణములలోనూ, సంఘములలోనూ ఆయన చేసిన పరిచర్య ఫలించి వ్యాపించుట మనము చూడగలము.

ఒకసారి కూడిక జరిగిన తరువాత ఆయనకి బాగుగా పరిచయమైన ఒక వ్యక్తి ముందుకు వచ్చి "దొరగారూ! నా కొరకై ప్రార్థించండి" అని అడుగగా ప్రార్థించుటకు నిరాకరించిరి. ఆ వ్యక్తి "అయ్యా! మీరెందుకు నిరాకరించుచున్నారు?" అని ప్రశ్నించినప్పుడు, "నీకు ఇప్పుడు కావలసినది విధేయత కానీ ప్రార్థనకాదు" అని జవాబిచ్చెను. ఆ వ్యక్తి అక్కడనుండి వెళ్ళిపోయి తన జీవితములోని అవిధేయతను సవరించుకొని మరలవచ్చి ఆయనకు ఆ విషయమై తెలిపి ప్రార్థించమని కోరగా ఆయన సంతోషముతో ప్రార్థించిరి.

ఆయన సేవలో ఎంత శక్తివంతముగా నుండిరో అంతటి సంతోషమును వారి ముఖములో ఎప్పుడునూ కనబడుచెండెడిది. ఒకమారు పడవలో మద్రాసు పట్టణమునకు చేరున్నటికి మద్రాసు పట్టణములోని 'ఒక్లే' అను దొరగారు తన సేవకుని ఆయనను తోడ్కొని వచ్చుటకు ఓడరేవుకు పంపిరి. ఆ సేవకుడు తాను ఫాక్స్‌గారినెన్నడూ చూడలేదని కావున గుర్తించుట కష్టమని ఒక్లేగారితో చెప్పగా, పడవనుండి దిగువారినందరిని గమనించుము. వారందరిలో సంతోషముగా చిరునవ్వుతో కన్పించు వ్యక్తియే ఫాక్స్‌గారుఅని తెలిపిరి. ఆ సేవకుడు ఓడరేవులో ఆయనను సులువుగా గుర్తించి ఇంటికి తీసుకొనివచ్చెను.

# పిల్లలతో ఫాక్స్

ఆయన ఇంటిలో సహితము ఎంతో ఆనందముగాను భార్య, పిల్లలతో సంతోషముగా గడుపువారు. పిల్లలమధ్య తానొక పిల్లవాడిగా ఆటలాడుచూ వారిమధ్య గడిపెడివారు. పిల్లలు స్కూలులో ఉండగా వారికి వ్రాయు ఉత్తరములలో కార్టూనులు గీసి పంపెడివారు. పిల్లలు వాటిని చూచి ఆనందించి తమ స్నేహితులకు చూపించి తమ తండ్రి ప్రేమ విషయమై గర్వించెడివారు. పిల్లలు సెలవులకు ఇంటికి వచ్చినప్పుడు కుటుంబ ప్రార్థనలో ప్రతిరోజు ఆసక్తికరమైన కథలద్వారా ఆత్మీయ సంగతులు నేర్పించువారు. సెలవుల తర్వాత పిల్లలు బోర్డింగ్ స్కూళ్ళకు వెళ్ళునప్పుడు అటువంటి కథలను తమకు చెప్పిన తండ్రి తమకు దూరముగా నుండునని తలంచి దుఃఖించెడివారు. పిల్లలతో ఎంతగా కలసి ఆనందించెడివారో అంతటి క్రమశిక్షణలో పిల్లలను పెంచెడివారు. ఇంటిలో పిల్లలను అవసరమైనప్పుడు శిక్షించుటకు కూడ వెనుకంజ వేయువారుకారు. ఇంటిలోని పనులన్నియు అనగా వంటకై కట్టెలు నరుకుటతో సహా పిల్లలతో చేయించెడివారు. పిల్లలు సాయంత్రము చీకటి పడకముందే ఇంటికి చేరవలెనను షరతు ఉండెడిది. ఆలస్యమైన యెడల పిల్లలను శిక్షించెడివారు. శనివారము సాయంకాలము నుండియే ఆదివారము ప్రారంభమైనట్లు తలంచి చిన్న పిల్లలతో సహా ప్రభువు దినమునకై సిద్ధపడవలసియుండెను. బట్టలు ఉతుకుకొనుట, బూట్లు పాలిష్ చేసికొనుట మొదలైన పనులు పిల్లలు చేయుచుండిరి.

ఆదివారము ఆడుకొనుటకు పిల్లలకు సెలవిచ్చువారు కారు. ఆత్మీయ పుస్తకములు, ఆత్మీయ మాసపత్రికలు తప్ప మరియే పుస్తకములు చదువనిచ్చువారు కాదు. ఆయన చిన్నపిల్లలు స్కూలుకు తీసుకెళ్ళు పుస్తకముల సంచులపైన సహితము దేవుని వాక్యములను వ్రాసెడివారు. కొంతకాలము తమతో కూడ ఉన్న 'సువార్త రథము' అను వ్యాను యొక్క నాలుగు వైపుల దేవుని వాక్యములను వ్రాయించిరి. వర్షాకాలమున ఒకనాటి రాత్రి భయంకరమైన ఉరుములకు మేరి అను నాల్గవ బిడ్డ భయపడగా ఆయన ఆమెను తన భుజములపై కూర్చుండ బెట్టుకొనెను. ఆ బిడ్డ సంతోషించుచూ తండ్రి భుజముల మీదనున్న కారణమును

బట్టియే కాక తన తండ్రి దేవుని హస్తములలోనున్న కారణమున తాను భద్రముగా నున్నానని తెలిపెను.

ఆయన భార్య ఎమ్మాగారును ఆయనకు అన్ని విధముల తగిన భార్యగా చూడగలము. ఆమెను గురించి ఎక్కువగా చెప్పకపోయిననూ ఆమె కలిగిన వాటితో తృప్తిచెంది ఆయనగారి నీడలో ముందుకు సాగునటువంటి సేవా భారము కలిగిన సేవకు ఆత్మీయ భార్యగా చూడగలము. 'క్రైస్తవ నిరీక్షణ' అను మాసపత్రిక బహుకాలము ఆంధ్రలోని విశ్వాసులను బలపరచుట వెనుకగల ఆమె సేవను చూడగలము. పత్రిక నడిపించుట వెనుకగల చాలా పనిని ఆమె నమ్మకముగా చేయుచుండెను.

వారు అద్దెఇంట కాపురము ఉండగా వారి జీవితమును గమనించిన హైందవుడైన గృహ యజమాని ఆమెను ఒక మహా తల్లిగా వర్ణించెడివారు. వారి కుటుంబ జీవితమునకు సన్నిహితముగా నుండిన మరొక దైవజనురాలు ఎమ్మాగారిని గురించి మాట్లాడుతూ-ఆమె ఆయనకు సంపూర్ణమైన విధేయత చూపుచూ, సమయోచితమైన సలహాలను, ప్రేమాపూర్వకమైన హెచ్చరికలను ఇచ్చునని తెల్పిరి.

## ఇండియా వదలి వెళ్ళుట

ఫాక్సుగారును, ఎమ్మాగారును 1961లో ఇండియా నుండి కెనడా దేశమునకు వెళ్ళిరి. అనారోగ్య కారణమున ఎమ్మాగారు పిల్లలతో కెనడా దేశములోనేయుండగా ఆయన పలుమార్లు ఇండియాకు వచ్చుచూ ఆంధ్రలోను, ఇతర రాష్ట్రములలోని సంఘములను బలపరచుచుండిరి. 1968వ సంవత్సరము ఫిబ్రవరి నెలలో చివరిసారిగా ఇండియాను సందర్శించి కెనడా తిరిగి వెళ్ళిన తరువాత అనారోగ్య పరిస్థితులనుబట్టి మరల ఆయన ఇండియాకు రాలేదు. కానీ 'ఇండియా ప్రార్థనా దళము'గా కొద్దిమంది ఆత్మీయులతో కలసి ఇండియాలోని సేవ నిమిత్తమై ప్రార్థించుచుండిరి. 1981లో ఎమ్మాగారికి మొదటిసారి హార్ట్ ఎటాక్ సంభవించెను.

కానీ దేవుని కృపవలన కాపాడబడెను. ఆయనకు ఆరోగ్యము సరిగా లేకపోయినను తాను కెనడా వీధులలో సువార్త ప్రకటించుట మానలేదు. 1975లో ఆయనకు నడువ శక్తి లేని కారణమున చక్రముల కుర్చీలో పలు ప్రాంతములను దర్శించుచూ సువార్త సేవను జరిగించిరి. ఫాక్స్ దంపతులను వృద్ధాప్య కాలమున పెద్ద కుమార్తెయగు రూతు జాగ్రత్తగా చూచుకొనుచూ నమ్మకముగా వారికి సేవ చేయుచుండెను. తరువాత ఎమ్మాగారు కొన్ని సంవత్సరములు అపస్మారక స్థితిలోనుండి 1981వ సంవత్సరమున ప్రభువునందు నిద్రించిరి. ఎమ్మాగారు అపస్మారకస్థితిలోనుండగా ఫాక్స్‌గారును, కుమార్తెయైన రూతును ఆమెకు చక్కని పరిచర్య చేసిరి.

ఇండియాకు అనారోగ్య పరిస్థితులను బట్టి 1968 తర్వాత ఫాక్స్‌గారు రాలేకపోయిననూ వర్తమానములను టేపు ద్వారా ఇండియాకు పంపుటను బట్టి అనేకులు ఆత్మీయముగా మేలుపొందిరి. తన సేనను గురించి అనగా 'నాకు సేవలో పదవీ విరమణ లేదు' అనువారు. సుమారు 90 సంవత్సరములు జీవించిన ఫాక్స్‌గారు 1982 మే మాసమున ప్రభువునందు నిద్రించిరి. ఇండియాలో క్రైస్తవ్యములో అగ్రిప్పగారి మరణముతో ఒక యుగము ముగిసినట్లును, ఫాక్స్‌గారి మరణముతో రెండవ యుగము ముగిసినట్లును భక్తులు తలంచుచున్నారు.

# జార్జిముల్లర్ గారి జీవితచరిత్ర

# జార్జిముల్లర్‌గారి జీవిత చరిత్ర

జార్జిముల్లర్‌గారు జపాన్ దేశమునందలి క్రోపన్‌స్టేట్ అను పట్టణము 1805 సం॥ సెప్టెంబర్ 27న జన్మించెను. ముల్లర్‌గారి తండ్రి ఎక్సైజ్ కలెక్టర్‌గా వుండిరి. పుత్రుని అల్లారుముద్దుగా పెంచుతూ, బాలుడైన ముల్లర్ చేతికి విరివిగా డబ్బును ఇచ్చెడివారు. ఇచన్ననాటినుంచే డబ్బును విచ్చలవిడిగా ఖర్చుపెడుతూ, తన తండ్రి వద్దనున్న సర్కారు డబ్బును కూడా దొంగిలించుచూ ఖర్చు పెట్టెడివాడు.

జార్జిముల్లర్ తండ్రి తన కుమారునికి విద్యాబుద్ధులు నేర్పింపదలచి, సమీపముననున్న పట్టణములోని క్రైస్తవ సంఘ పాస్టరుగారి వద్ద ఉంచెను. కాని అచట బాలుడైన ముల్లర్ చెడు సహవాసముచేసి నవలలను చదువుచూ, పేకాట, త్రాగుడు మొదలగు చెడు అలవాట్లు నేర్చుకొనెను. ఇట్టి పాపపు స్థితిలో దొంగతనము జేయుట మొదలగు చెడ్డ అలవాట్లు పాపముకాదను నమ్మకమును కలిగి యుండెను. కాని దొంగతనము చేసి పట్టుబడినపుడు తన తప్పు బయటపడెను గదా? అని పశ్చాత్తాపము నొందెడివాడు.

ముల్లర్‌గారు తన 14 సం॥ వయసులో త్రాగి మత్తులో రోడ్లపై తిరుగులాడువాడు. ఒకసారి త్రాగి మత్తులోనున్న విషయమున తన తల్లి మరణించెనను వార్త విని ఎంతో దుఃఖించి ప్రార్థించెను. కాని ఆ మార్పు తాత్కాలికమే. ఆయన కొంత లోకజ్ఞానము సంపాదించిరి కానీ జీవితము మాత్రము నామకార్థ క్రైస్తవ జీవితమే.

కొంతకాలమైన తరువాత ముల్లర్‌గారు "హల్లె" అను విశ్వ విద్యాలయము నందు ప్రవేశించెను. ఆ కళాశాలలో వెంగర్ అను భక్తుడు అధ్యాపకుడుగా వుండెను.

ఆయన ఇంటిలో ప్రతిదినము ప్రార్థనా కూటములు జరుగుచుండెడివి. ముల్లర్ ఆ ప్రార్థనా కూటములకు ప్రతి దినము హాజరు అయ్యెడివాడు. ఒకనాటి కూటములో గొప్ప విద్వాంసుడైన ఒక భక్తుడు ఆఫ్రికా ఖండమునకు మిషనెరీగా పోవుటకు నిశ్చయించుకొని, ఆ కూటమునందే మోకరించి, సువార్త సేవకై తన

జీవితమును సంపూర్ణముగా సమర్పించుకొనెను. ఆ దృశ్యము ముల్లర్ హృదయమునందు గొప్ప మార్పు కలిగించెను. ఆ కూటములు మహా భక్తి ఆవేశములతో జరుపబడుచుండెను. అచ్చట నున్నవారు మోకాళ్ళపై దేవుని స్తుతించుచూ ప్రార్థించిరి. బైబిలు గ్రంథమును ఆసక్తితో చదువుచూ అందలి విషయములను ధ్యానించుటలో సమయము గడిపెడివారు. ముల్లర్‌గారు ఆ ప్రార్థనా కూటమునకు హాజరగుచూ ఆత్మీయ విషయములను గమనింపసాగెను.

ముల్లర్‌గారు ఫ్రెంచ్‌భాషలోని ఒక నవలను ఇంగ్లీషులోనికి తర్జుమాచేసి దాని ద్వారా వచ్చు డబ్బుతో పారిస్ నగరమునకు వెళ్ళి విలాసముగా తన సెలవులు గడపదలచెను. కానీ పరిశుద్ధాత్మ ప్రేరేపణచే ఆ ప్రయత్నము మానుకొని ఆ నవలను కాల్చివేసెను. నాటినుండి ఆయన కూటములకు హాజరగుచు, వాక్యమును పఠించుచు, ఎడతెగక ప్రార్థించుచు, తన పొరుగు వారిని ప్రేమించుచు, క్రొత్త జీవితమును జీవించుటకు ప్రయత్నించుచుండెను. మనస్సాక్షి ఎంత గద్దించిననూ మార్పునొందని పాపపు జీవితము, క్రీస్తు ప్రభువు యొక్క ప్రేమచేత మార్చబడెను.

ఒకనాటి రాత్రి ముల్లర్‌గారు అర్థగంట మోకరించి యేసు లోకమును రక్షించడానికి వచ్చినాడని పలుమారులు విన్న మాటలలోని సత్యమును ఆ రాత్రి లోతుగా గ్రహించాడు. తనను రక్షించమని ప్రార్థించి, తన జీవితాన్ని ప్రభువు హస్తమునకు సమర్పించాడు. తన జీవితము సంపూర్తిగా మార్చబడింది.

1825 సం॥ము జార్జిముల్లర్‌గారి యొక్క ఆత్మీయ జన్మ సంవత్సరము. మిషనెరీలను, దైవసేవకులను హెచ్చరించుచూ, పత్రికలను చదువుచూ, తానుకూడా విదేశములకు ఒక మిషనెరీగా పోదలచెను. ఈ నిర్ణయాన్ని తెలుపుచు తండ్రికి ఒక ఉత్తరము వ్రాసెను. తన కుమారుడు మిషనెరీగా సేవచేయుటకు తండ్రిగారు ఇష్టపడలేదు. కాని ముల్లర్ పట్టుదలతో తండ్రిపై ఆధారపడక దేవునిపై ఆధారపడి జీవించవలెనని నిశ్చయించుకొని పట్టువదలక దేవుని ప్రార్థించుచుండెను.

హాల్లె విశ్వవిద్యాలయములో తొలక్ అను భక్తిగల అధ్యాపకుడు

యవ్వనస్థులను ఆకర్షించి వారికి ఆత్మీయ సహాయము చేయుచుండెను. వారిద్వారా ముల్లర్‌గారు విదేశములకు సేవకు పోదలచి ఒక లాటరీ టికెట్‌కొని దానిద్వారా వచ్చిన కొద్ది డబ్బుతో సేవకు పోదలచెను. కాని ఆ రాత్రిగా వెళ్ళుట దేవుని చిత్తము కాదు గనుక ఆనబడెను; ఆ ద్రవ్యములో దీవెన లేదు.

ముల్లర్‌గారు ఒక రోమన్ క్యాథలిక్ కన్యను ప్రేమించి పెండ్లాడగోరెను. ఆ విషయమై దేవుని ప్రార్థించి, దేవుని చిత్తము కాదని తిరిగి ఆ తలంపు మానెను. 1826వ సం॥న కరపత్రములను పంచిపెట్టుచూ, పొలములో పనిచేయు రైతులకు సువార్తను ప్రకటించుట మొదలుపెట్టిరి. ఆయన వేదాంత విద్యార్థిగావుండి తనముందు కర్ర సిలువను వుంచుకొని ధ్యానించుచూ పాపముపై విజయమును పొందగోరెను. తరువాత ఆ ఉద్దేశ్యము పొరపాటని గ్రహించి విడచిపెట్టెను.

హల్లె పట్టణములోనిసంఘములో సరియైన వాక్యపోషణ లేని కారణమున ముల్లర్ పదిహేను మైళ్ళు నడచి దూరముగానున్న చర్చిలో తౌలక్‌గారి ప్రసంగములన్ని విని ఆత్మీయ మేలు పొందుచుండెను. ఆయా గ్రంథములతో కాలయాపన చేయక బైబిలు గ్రంథమును ఎక్కువగా ధ్యానించెడివారు.

జపాన్ దేశములో పట్టభద్రులు తాము ఏ పనిలోనైనా ప్రవేశించకముందు ఒక సం॥ము సైనిక శిక్షణ నొందవలసి యుండెను. కాని ఆయన ఆరోగ్యము సరిగాలేని కారణాన ప్రభుత్వ వైద్యుడు పరిక్షించి సైనిక కొలువునకు పనికిరాదని తీర్మానించి నిర్బంధ సైనిక కొలువు నుండి తప్పించబడెను. ముల్లర్‌గారు ఇంగ్లాండు దేశమునకు వచ్చి పేదల గృహములలోను, చెరసాలలోను ప్రతి దినము వాక్యమును ఉపదేశించువా.

## లండన్‌లో ముల్లర్‌గారు

1829 మార్చి నెల 19న లండన్‌లోని వేదాంత పాఠశాలలో ప్రవేశించి హెబ్రీ భాషలో బైబిలు గ్రంథమును దినమునకు 12 గం॥లు చదువుచుండెను. ఆ పట్టణములో గ్రోవ్స్‌గారు అను భక్తిపరుడైన ఒక దంతవైద్యునితో పరిచయమైరి,

గ్రోవ్స్‌గారి త్యాగము, ప్రభువుపై అనుకొని జీవించు జీవితమును గమనించి తాను పురికొల్పబడెను. 1830వ సం॥న ఆయా ప్రదేశములు దర్శించుచూ టిన్‌మత్ పట్టణము చేరెను. అక్కడ ఒక సంఘములో ముమ్మారు ప్రసంగించగా కొందరు రక్షింపబడిరి. కొందరు పరిశుద్ధాత్మ గద్దింపుకు విధేయత చూపక ఆ సంఘమును విడచిరి కాని 12 వారములైన పిమ్మట ఆ సంఘ సహోదరులు తమ సంఘమునకు కాపరిగా వుండుమని బ్రతిమలాడిరి. జార్జిముల్లర్ నిర్ణీత జీతమును పుచ్చుకొనని వారికి తెలిపి విశ్వాసముపై ఆధారపడి సేవచేయుచుండెను. విశ్వాసులు దైవ ప్రేరేపితులై ముల్లర్‌గారి అవసరములు తీర్చుచుండిరి.

## వివాహము

ఒకమారు ముల్లర్‌కు, ముగ్గురు విశ్వాసులైన సోదరీలకు మధ్య బాప్తీస్మమును గూర్చిన చర్చి జరిగెను. చంటిబిడ్డగా వున్నప్పుడు బాప్తీస్తమము పొందితిననియు ఒకసారి బాప్తీస్మము పొందిన పిమ్మట రక్షించబడిన తరువాత బాప్తీస్మము పొందనక్కరలేదని గతములో ముల్లర్ తలంచెను. కాని క్రొత్త నిబంధనను జాగ్రత్తగా చదివి సత్యమును గ్రహించి బాప్తీస్మము (ముంచడం) పొందెను. దంత వైద్యుడైన గ్రోవ్స్‌గారి సహోదరి మేరిగ్రోవ్స్‌ను 1830వ సం॥ము అక్టోబర్ నెల 7వ తారీకున వివాహము చేసికొనెను. సంఘసేవలో ఆ దంపతులు లూకా 12:33 ప్రకారం

"మీకు కలిగినవాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలిని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి; అక్కడికి దొంగరాడు; చిమ్మెటకొట్టదు"

అన్న వాక్యమునకు విధేయులై తమకు కలిగిన దానిని ధర్మము చేసిరి. వివాహమైన క్రొత్తలో మేరి తమ నూతన గృహమును విలువైన వస్తువులతో అలంకరించిరి. భూమిమీద ధనము కూర్చుకొనుట వాక్యానుసారము కాదని తెలిసి ఆమె సమ్మతితో వాటినమ్మి ధర్మం చేసిరి. ముల్లర్ జీవించినది ఒక చిన్నగది. రెండుబల్లలు, కుర్చీలు అందువుండెను.

1830వ సం॥ము డిన్ మత్ పట్టణములో హెన్రీక్రేక్ అను భక్తునితో ఇరువురు కలసి వాక్యము ధ్యానించుచుండగా ఆదివారము రొట్టె విరుచుటకు కూడుకొనుట ప్రారంభించెను.

ఆదే సమయములో పరిశుద్ధాత్మ దక్షిణ అమెరికా మొదలు రంగూన్, ఇండియా వరకు 1812 నుండి 1825 మధ్యకాలములో ఆత్మీయులమధ్య వాక్యానుసారమైన సహవాసము అను అంశముపై ఉత్తరములు వ్రాసుకొనుట జరిగెను. వీరిలో కొందరు సహోదరులు 1825 ఐర్లాండ్‌లోని డబ్లిన్ పట్టణములో మొట్ట మొదటిగా ప్రతి ఆదివారము రొట్టె విరుచుటకు ప్రారంభించిరి. ఈ దినములలోనే దాదాపు ప్రపంచపు నలుమూలలనుండి 100 మందికి పైగా ప్రాముఖ్యమైన సహోదరులు వాక్యముద్వారా ఒప్పించబడి ప్రతివారము రొట్టెవిరుచుటకు కూడుకొనుట అనేక పట్టణములలో ప్రారంభించిరి. ఎడ్వర్డ్ క్రానిన్‌గారు, డబ్లిన్‌గారు, గ్రోవ్స్‌గారు ఎక్సిటర్‌లోనూ, పిదప సెయింట్ అంధ్రూస్‌లోనూ ప్లిమత్‌లోనూ ఈ విధముగానే కూడుకొనుట ప్రారంభించిరి.

వీరిలో కొందరు తమవలె ఇతర స్థలములలో కూడుకొనుచున్నారని తెలియకయే తమంటతాము పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడి ప్రారంభించి కొన్ని సం॥లు ముందుకు సాగిరి. ఈ దినములలోనే జార్జిముల్లర్‌గారు పరిశుద్ధాత్మద్వారా నింపబడి ప్రతి ఆదివారము రొట్టె విరుచుటకు ఆరంభించెను. ఈ కూడికలో నడిపించువారు పరిశుద్ధాత్ముడు తప్ప మరి ఎవ్వరు ఉండరు. పలు ప్రాంతములలో సహోదరులకు మధ్య పెల్లుబికిన ఈ ఉద్యమము సహోదరుల ఉద్యమము అని పిలువబడినది. (BROTHERN MOVEMENT)

జార్జిముల్లర్‌గారు 1832లో హెన్రీక్రాక్ గారితో బ్రిస్టల్ పట్టణమురాగా తమ వాక్యపరిచర్యను ప్రేమించు ఒక వ్యక్తి తమ కొరకు ఒక స్థలమును అద్దెకు తీసుకొనెను. డిన్‌మత్ పట్టణములోవలె ప్రతి ఆదివారము రొట్టె విరుచుటను ప్రారంభించిరి. నిర్ణీతమైన జీతము లేకయే పనిచేయుచుండి మందిరమునకు గాని, మందిరములోని కుర్చీలకుగాని ఎలాంటి రుసుము వసూలు చేయకుండ

పనిచేయుటచే అనేకులు వారితో కలసికొని సంఘసహవాసముతో ముందుకు కొనసాగిరి. ఆ సంఘము బెతెస్థా అను పేరుతో పిలువబడెను. సంఘములకు అయన ఇచ్చు హెచ్చరికలు

1. సంఘములో ఆరాధన, రొట్టె విరుచుట మొదటి శతాబ్దపు క్రైస్తవులవలె నిరాడంబరముగా నుండాలి.

2. సంఘం సేవకులను గురువులను అభిషేకించుట, నియమిత జీవితములిచ్చుట వాక్యానుసారము కాదు.

3. సంఘ పెద్దలు పరిశుద్ధాత్మపూర్ణులై వుండాలి.

1832లో కలరా వ్యాధిసోకి పలువురు బాధపడుచుండ ముల్లర్‌గారు వారికి పరిచర్య చేయుచూ వాక్యముగా అందించి పలువురు పేదలను ప్రభువులోనికి నడిపించెను, ఇందులో తాను బాగుగా అలసిపోయి బలహీనముగా నుండగా గర్భవతియైన తన భార్య ఆయనను ఇక బయటకు వెళ్ళవద్దనియు, వెళ్ళినయెడల ఆయనకుకూడా కలరా సోకునని బ్రతిమలాడెను తన నిమిత్తము కాకపోయినను ఒక మాసములో పుట్టనున్న బిడ్డ నిమిత్తమైనా ఆ దినము బయటకు వెళ్ళవద్దని బ్రతిమలాడెను. కాని తన జీవితము సేవకు అంకితము అని గుర్తుచేయబడి ఆమెను తప్పించుకొని వీధిలోనికి పరుగునవెళ్ళి, రోగులకు పరిచర్యచేసి సువార్త బోధించెను. ప్రభువు దయవలన కలరావ్యాధి అక్టోబరు మాసానికి తగ్గు ముఖము పట్టెను. వ్యాధి తనకు సోకలేదు తన భార్యయు సురక్షితముగా అప్పుడే ప్రసవించెను. వారు చేసిన పరిచర్యను బట్టి అనేకులు ఆకర్షించబడి ప్రభువును రక్షకుడుగా అంగీకరించిరి. సంఘములోని సహోదరుల సంఖ్య కొన్ని వందలకు చేరెను.

అప్పుడు తన బావగారైన గ్రోవ్స్‌గారు బాగ్దాద్ సేవకువెళ్ళిరి. ముల్లర్‌గారు కూడా బాగ్దాద్‌కు పిలువబడిరి. కాని బ్రిస్టల్ నందుండుట దైవచిత్తమని తలంచి తాను వెళ్ళలేదు. బాగ్దాద్‌లో సేవ ఫలింపలేదు. పైగా గ్రోవ్స్‌గారి భార్య, చిన్నకూతురు చనిపోయిరి. గ్రోవ్స్‌గారు, ఈ లోకపు అవసరాల కొరకు సంపూర్ణముగా దేవునిపై

ఆధారపడవలెనన్న సారాంశముగల పత్రికను రచించి యుండిరి. 1818లో ఇంగ్లాండ్ నుండి ఇండియాకు వచ్చి ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఆత్మీయుడగు కాటన్‌గారు 1832లో ఈ పత్రిక వలన ప్రభావితుడై బాగ్దాద్‌వెళ్ళి గ్రోవ్స్‌గారిని ఇండియా సేవకై ఆహ్వానించెను.

గ్రోవ్స్‌గారు 1833వ సంవత్సరములో మద్రాసులో సువార్త పనిచేసిరి. 1835లో ఇంగ్లాండ్‌చేరి బేడన్ మరియు బీర్ దంపతులను ఇండియాలోని ఉత్తర ఆంధ్రప్రాంతమునకు నడిపించిరి. 1836 ఫిబ్రవరి 26న జార్జిముల్లర్‌గారి అధ్యక్షతన బెతెస్థ సంఘములో వీరికి వీడ్కోలు సభ, విందు జరిగెను. తదుపరి బల్ల ఆరాధనలో అందరు పాల్గొనిరి. ఈ ఇద్దరిని ఉత్తర ఆంధ్ర ప్రాంతమునకు పంపుటకు మార్చి 1న ముల్లర్‌గారు ఓడరేవుచేరి వీడ్కోలు ఇచ్చిరి. (ముల్లర్‌గారు ఈ సమయంలోనే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తన అనాథ ఆశ్రమం ప్రారంభించిరి.)

ఓడలో మార్చి 1న బయలుదేరి మార్గమధ్యములో మిల్‌పోర్టు హెవెన్‌లో రెండు వారములు సమయమువుండగా ఆ దినములలో వారు ఆ ఊళ్ళో బహిరంగ సాక్ష్యము ఇచ్చినారు. మరల ప్రయాణము కొరకై ఓడ ఎక్కవలసిన సమయానికి ఒక సహోదరుడు వారి ఆహారమునకు గొర్రెలు, ఆవును, మేకలు, బాతులు తెచ్చి ఓడ కేవుకు 700 పౌన్లు కావలసియుండగా వారికి పరిచయములేని వ్యక్తి ఒకరు వచ్చి 200 పౌన్లు వారికి ఇచ్చాడు. దేవుడు వారి మార్గము సరాళముచేయు విధము గొప్పది. మార్గములో తెలుగు కొద్దిగా నేర్చుకొన్నారు. 1836 జులై 8న మద్రాసు రేవు చేరినారు.

గ్రోవ్స్‌గారు ఓడదిగి తన సహచరులతో నివసించుటకై పెద్ద ఇల్లు అద్దెకు తీసుకొని ప్రాక్టీసుపెట్టిరి. మొదటి ఆదివారపు ఆరాధన ఎంతో రమ్యముగా నుండెను. దగ్గరలోని సెంట్ థామస్‌మౌంట్ సైనిక శిబిరాలలో 40 మంది విశ్వాసులు సహవాసమునకు కూడుకొనుచుండిరి. తదుపరి ఆయా ప్రాంతాలలో సేవచేయువారి సహాయము నిమిత్తము ఒక నిధి మద్రాసులో ఏర్పడినది. ప్రారంభ కాలములో వీరి సేవ గొప్పగా ఫలింపకపోయిననూ నిరాశచెందక ముందుకు సాగటం

గమనింపదగినది. బేడన్, బీర్ దొరలు ఇండియాకు వచ్చినపుడు 23 ఏండ్ల వయసు గలవారు. వీరు చాప్‌మన్‌గారి పర్యవేక్షణలో వీధి ప్రసంగాలు సువార్తసేవ కార్యక్రమములలో పాల్గొనువారు. వీరిద్దరి ఆత్మతీవ్రత, ఆత్మల సంపాదన భారము ఎక్కువై విదేశాలలోనున్న సేవాభారముచేత నింపబడి తూర్పు ఇండియా సేవకై దేవుడు వారిని పిలుచుచున్నాడని గుర్తింపుతో తమ భార్యలతో ఇండియాకు వచ్చినారు. గోదావరి ప్రాంతానికి వచ్చేసరికి ఆ ప్రాంతమంతా కరువుతో నిండి జనసంఖ్య 23 శాతం తగ్గినది. ఈ స్థితిలో వీరద్దరూ వచ్చీరాని తెలుగు భాషలో పత్రికలు పంచుచూ గోదావరి ప్రాంతంలో పనిచేసిరి. 1842లో గ్రోవ్స్‌గారు రాయలసీమలోని చిత్తూరును దర్శించారు. పిమ్మట ఇంగ్లాండు వెళ్ళి పలు మిషనరీలను ఆంధ్రప్రాంతములో సేవకొరకై పురికొల్పిరి. 1845 నుండి గోదావరి ప్రాంత సేవ నిమిత్తము జార్జిముల్లర్‌గారు కొంత డబ్బు పంపేవారు. దీనిని కేవలం సేవకు తప్ప బేడన్‌గారు కనీసం పిల్లల చదువునకైనా వాడేవారు కాదు. చదువులేక పిల్లలు పాడైపోతున్నారని భార్య గోలపెట్టినా, చదువుకోసము ఎవరైనా డబ్బు పంపితే అప్పుడు మన పిల్లలు చదువుకోవటము దేవుని చిత్తమేనని తెలుసుకొంటాము. అంతవరకు పిల్లలు అంతే అనేవారు. కాని అటు పిమ్మట ప్రభువు కాటన్‌గారి ద్వారా పిల్లల చదువు ఏర్పాట్లు చేసిరి.

- క్రీ.శ. 1847లో గోదావరి ఆనకట్ట నిర్మాణము ప్రారంభించబడినది. ఆ కూలీలకు సువార్తనందించుటకై వచ్చిన బేడన్‌గారిని కాటన్‌గారు కలిసికొని గ్రోవ్స్, ముల్లర్ సేవలో వీరు ఒక భాగమని ఎంతో ఆనందించిరి. వారిని సేవలో ప్రోత్సహించిరి. ఈ రీతిగా గోదావరి ప్రాంతపు సేవ ఫలించికొనసాగుచున్నది. ఆహారపు అవసరములు, పిల్లల చదువు అవసరములవైపు చూడక ప్రభువును, ఆయన సేవను ప్రేమించిన దైవజనులు వీరు. 1853వ సం॥ము అక్టోబర్ నెలలో బీర్‌గారు ఉత్తర ఆంధ్రలో తన 41వ ఏట మరణించిరి. బేడన్‌గారు 1876లో ఆంధ్రలో మరణించిరి.

గ్రోవ్స్‌గారు పలుమారులు ఇండియాలోని సేవలో ముఖ్యముగా ఆంధ్రలోని

సేవలో 1853 వరకు పాల్గొని కడుపు క్యాన్సర్ వ్యాధితో 1853 మే నెల 20వ తేదీన బ్రిస్టల్‌లోని బావగారైన జార్జిముల్లర్‌గారి ఇంట్లో తన 58వ ఏట ప్రశాంతంగా కన్నుమూసిరి.

1834లో జార్జిముల్లర్ బ్రిస్టల్‌లో స్క్రిప్చరల్‌నాలెడ్జి ఇనిస్టిట్యూషన్ అనే సంస్థను స్థాపించి వాక్యమందలి సత్యము ఉన్నది ఉన్నట్టు బోధించుచూ బైబిల్ భాగములు, పత్రికలు పంచుచూ, వాక్యానుసారమైన సేవచేయు సేవకులకు ద్రవ్య సహాయము కొరకు ప్రభువు వైపు చూచుచూ చిన్న కానుకలను ప్రపంచపు నలుమూలలనున్న మిషనరీలకు పంపేవారు. ప్రతి సం॥ము కొన్ని లక్షల రూపాయలు మిషనరీలకు పంపేవారు.

1845 నుండి ప్రపంచములోని పలువురు మిషనరీలతోపాటు ఆంధ్రలోని బేడన్ దంపతులకునూ సహాయము పంపేవారు. గోదావరి జిల్లాలోని కొన్ని ప్రార్థనా మందిర నిర్మాణాలకునూ ద్రవ్యము పంపిరి.

1872 జనవరిలో **మిషనరీ ఎకో** అను పత్రిక స్థాపించబడి ప్రపంచపు నలుమూలల పనివాని అనుభవములు వ్రాయబడుచుండెను. ఈ పత్రిక చదివి ప్రభావితులైనవారు ప్రేరేపితులై పంపిన డబ్బును ప్రార్థనా పూర్వకముగా అవసరమున్న స్థలములకు పంపుచుండిరి. 1836 నుండి 1874 వరకు జార్జిముల్లర్ సువార్తసేవలో ఒక భాగముగా అనాధ శరణాలయములను ప్రారంభించి కొనసాగించిరి.

అనాధ బాలబాలికలను దగ్గరకు తీసి వారిని పోషించి మొదట ఆత్మీయతను పిమ్మట విద్యను నేర్పించువారు. ముందు అద్దె భవనములో సుమారు 20 మందితో 1836లో ప్రారంభింపబడెను. 1846వ సం॥మునకు 300 మందితో నున్న శరణాలయము కొరకు భవనములు కట్టవలెనని తలంపు కలిగెను. కేవలము ప్రార్థనలోనుండి ఒకరు 15,000 రూపాయలను పంపిరి. అది వరకు అంత మొత్తమెప్పుడూ రాలేదు. ఇరువది దినములలో మరియొకరు 15,000 రూపాయలను పంపిరి. ఒకరు 750 రూపాయలు పంపిరి. మరొకరు రెండు

రూపాయలు పంపిరి. వేల రూపాయలకై ప్రభువును స్తుతించిన రీతిగానే రెండు రూపాయల కొరకునూ స్తుతించెను. స్థలము అమ్ము యజమాని కొరకై ప్రార్థింపగా ఎకరాకురూ. 3000/- వెల గల స్థలము కేవలము రూ. 1800/-కు వచ్చెను. 1847 నుండి 1850 సం॥నకు 300 మందికి సరిపడు శరణాలయము లక్షల రూపాయలతో కట్టబడెను.

1851 నుండి ప్రారంభించి మరల ప్రార్థనతో 700 మందికి సరిపడు రెండవ శరణాలయము 1855లో ప్రారంభించి 1857లో ముగించెను. ఇందుకై 1851లో ముల్లర్‌కు రూ. 45,000 విరాళము ఒక్కదినమే వచ్చెను. అంత గొప్ప మొత్తము అయనకు అప్పటివరకు చేరలేదు. 1853లో కొందరు భక్తులు సభగాచేరి ముల్లర్‌గారి సేవకై 1,21,500 రూపాయలు పంపిరి. 1862 నాటికి, 6,50,000 రూపాయలతో మూడవ భవనము కట్టబడెను.

1861లో నాల్గవ, ఐదవ భవనములకై 7.5 లక్షల రూపాయలు అవసరముగానుండెను. ప్రార్థించుచుండగా ఒక క్రైస్తవ వ్యాపారి విరాళము పంపుచూ గతంలో విరాళము పంపగా తన వ్యాపారము నాలుగురెట్లు పెరిగెనని తెలిపెను. 1866లో ఒక భక్తుడు తన సోదరి మరణించియుండుటచే అమె సంపాదనయైన 30,000 రూపాయలు పంపెను. తన ఊరూపేరూ తెలుపని భక్తుడొకడు 75,000 రూపాయలు పంపెను. నాల్గవ, ఐదవ భవనములు 1868లోను, 1874లోను కట్టబడెను.

రెండువేల మంది బిడ్డలు గల శరణాలయమునకు దినానికి 1250 రూపాయలు అనగా సంవత్సరమునకు సుమారు ఐదు లక్షల రూపాయలు అవసరమైయుండెను. బాలురు సంవత్సరమునకు మూడు జతల దుస్తులు, బాలికలకు ఐదు జతల దుస్తులు మరియు ఇతర అవసరములన్నియు ప్రార్థనతోనే పొందేవారు.

శరణాలయములో గొప్ప ఉజ్జీవము కలుగుచుండెను. ఆ విధముగా పెంచబడినవారు ఉద్యోగములో ప్రవేశించి శరణాలయమునకు కృతజ్ఞతగా

సహాయము పంపుచుండిరి. తన విశ్వాస పరీక్షకు వచ్చిన నష్టములలో తాను పట్టుదలగా ప్రార్థించి నిలిచి యుండుటచేతనే తన విశ్వాసము హెచ్చెనని తెలిపేవారు.

తన పరిచర్య అంతటిలో తనతో కలిసి సాగిన తన భార్య 1870లో ప్రభువునందు నిద్రించిరి. ఆమె సంగీతమునందు, చిత్రలేఖనమునందు పేరెన్నిక పొందిననూ వివాహము తదుపరి వీటిలో ఐదు నిమిషములైననూ గడుపలేదు. తన భార్య చనిపోయిన ఆ దినము సాయంత్రము ఆలయములో "నీవు దయాళుడవై మేలు చేయుచున్నావని" కీర్తన 119:68 నుండి ప్రసంగించెను. "సహోదరులారా, నాతో కలసి ప్రభువును స్తుతించుడి. ఏలయనగా నా ప్రియ భార్యను శరీరబాధ నుండి తప్పించి ప్రభువు ఆమెను తన సన్నిధి చేర్చుకొనెను" అని చెప్పిరి. 1872లో తన కుమార్తె లిడియాను జేమ్సురైటు అను భక్తునకిచ్చి వివాహము చేసిరి. తన సేవలోని అవసరతలను గ్రహించి 67వ ఏట 50 సం॥ల వయస్సుగల సునానగ్రేస్‌ను వివాహమాడెను. ఆమె ప్రార్థనలోను, సేవలోను 25 సంవత్సరములు ముల్లర్‌గారికి తోడ్పడెను.

1874లో తన శరణాలయ పరిచర్యను అల్లుడు జేమ్సురైటు మరియు కుమార్తె లిడియాకు అప్పగించి దంపతులిద్దరూ బ్రిటన్ దేశములోను, ఐరోపాలోను, చైనాలోను, ఇండియాలోను 1892 వరకు సుమారు 17 సంవత్సరములు (తన 70వ ఏట నుండి 87వ ఏటవరకు) 42 దేశములలో 2 లక్షలమైళ్ళు పయనించి ఐదువేల కూటములు జరిగించిరి. బైబిలు గ్రంథములు, అందులోని భాగములు, పత్రికలు, శరణాలయ సాక్ష్యము తెలుపు పత్రికలు లక్షలకొలది పంచిపెట్టిరి.

## ఇండియాలో సేవ :

1883లో ఇండియాలోని సేవకై వచ్చెను. తన చిన్నతనంలో తూర్పు ఇండియాకు మిషనరీగా వెళ్ళవలెనన్న కోరిక కలిగినవాడు కావున సంతోషముగా కొలంబోచేరి అక్కడ నుండి మద్రాసుచేరి అక్కడ కొంతకాలము గడిపిరి. గోదావరి

ప్రాంతంలో తాను ఈవులు పంపుచుండిన బేడన్‌గారిని మద్రాసులో కలసికొనెను. పిమ్మట బెంగుళూరులోను, కొల్లార్‌లోను, కోయంబత్తూరులోను, కూనూరులోను సువార్తసేవ జరిగించి 1884లో కలకత్తాకు పోయిరి. వాక్యానుసారమైన ఆరాధనా క్రమాన్ని నేర్పించిరి. డార్జిలింగ్, బెంకీపూర్, దినాపూర్, బెనారస్‌లో విద్యాధికులైన హిందువులకు, మిషనరీలకు బోధించిరి. పిమ్మట అలహాబాదు, లక్నో, కాన్పూరును దర్శించిరి. పంజాబ్ గవర్నర్‌తో పది దినములు గడిపిరి. అచ్చట 70 మంది సువార్త సేవకులకు 500 మంది విద్యాధికులలకు బోధించెను. ఢిల్లీ, అజ్మీర్, బొంబాయి పట్టణములను దర్శించి తన 70వ ఏట 21000 మైళ్ళు ఇండియాలో సువార్త పర్యటన చేయుచూ 206 సమయములలో ప్రసంగించిరి. 1887-1888లో మరల కలకత్తాలో 15 వారములు, కాన్పూరులోను, అలహాబాదులో సేవచేసి జబల్పూరులోచేరి ప్రసంగించు సమయమున ఒక టెలిగ్రాం వచ్చెను. దానిని చదివి కొంచమైననూ కలత చెందక ప్రసంగించెను. ముల్లర్‌గారు వృద్ధుడైనను గొప్ప శాంతితో నిండియుండెను.

ఆ టెలిగ్రాం, కుమార్తె లిడియా మరణవార్త. "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము" అను వాక్యముతో తానును, తన అల్లుడునూ ఆదరింపబడిరి. పిమ్మట ఇంగ్లాండుచేరి స్థానిక సంఘసేవలో ముందుకు సాగుచూ ప్రపంచమందున్న సేవావిషయమై సహోదరులను ప్రేరేపించి అనేక దేశములకు సేవకులను పంపినారు. 1887లో కోయంబత్తూరు నివాసియైన ప్రముఖ వ్యాపారి రాబర్ట్‌గారు ఇండియాలో జార్జిముల్లర్‌గారు జరిగించిన సేవాపరిచర్యను కొనసాగించుటకై ఒక మిషనరీని పంపవలెనని కోరిరి. ముల్లర్‌గారు ఈ పనికై హేండ్లీబర్డ్‌గారిని కోయంబత్తూరు పంపిరి. ముల్లర్ గారి ప్రతేక ప్రోత్సాహమును బట్టి హేండ్లీబర్డ్‌గారి పెద్దన్న సిల్వర్ ఆఫ్రికాకు, రెండవ అన్న హవర్డ్ చైనాకు, పెద్దక్క మేరి ఆఫ్రికాకు రెండవ అక్క ఫ్లారెన్స్ ఇండియాలోని కర్నాటకకు సేవకు

వెళ్ళియుండిరి.

ముల్లర్ గారు, బర్డ్‌గారు ఇతరులు ఇండియాలో చేయుచున్నపని నిమిత్తమై బహుకాలము ఆర్థిక సహాయము అందించిరి. దంపతులు 1892లో తమ ప్రపంచ సువార్తసేవ ముగించి బ్రిస్టల్‌నందు రెండు సంవత్సరములు గడిపిరి. ముల్లర్ భార్య బైబిలు ప్రతులు, సువార్తలు, కరపత్రికలు పంచుచూ భర్తకు సహాయము చేయుచుండెను. 1895 జనవరిలో ఆమె తన 73వ ఏట ప్రభువు నందు నిద్రించెను. ముల్లర్‌గారికి అప్పుడు 90వ సంవత్సరము, అయినను క్రుంగక వాక్యధ్యానములో ప్రశాంతముగా, గంభీరంగా నుండెను.

తనకు గాయము చేసిన దేవుని ముద్దాడెను. తానే భూస్థాపనలో కడు ధైర్యముగా ప్రసంగించెను. విన్నవారు బహుగా కదలింపబడిరి. 90వ సంవత్సరము నుండి 93 ఏండ్ల వరకు నమ్మకమైన రీతిగా సంఘములోను, శరణాలయములోను పని జరిగించిరి. చిన్ననాడు మిలిటరీకి ఆరోగ్యరీతిగా తగనివాడు ప్రభువు ద్వారా 93 సంవత్సరములు కాపాడబడుట ఆశ్చర్యకరము. 1898 మార్చి 6న (93వ ఏట) ఆదివారము సంఘములో ప్రసంగించెను. సోమవారము మార్చి 7న రెండుమారులు ప్రసంగించెను. మార్చి 9న బుధవారము శరణాలయములో ప్రసంగించుచూ 'మనకొరకు మరణించిన కాపరి' అనుపాట పాడించిరి. పిమ్మట శరణాలయపు లెక్కలు చూచి శరణాలయ వాసులను ప్రేమతో దర్శించి వారిని ఆనందింపజేసిరి. తన గదిలో భోజనము చేసి పిమ్మట పరుండెను. ఉదయము 7 గంటల సమయములో సేవకుడు తలుపు తట్టినపుడు జవాబులేదు. బాధలేకయే ప్రభువు సన్నిధికి చేరిరి. తన జీవితకాలములో 72 ఏండ్ల సేవలో 200 మారులుపైగా బైబిలు చదివిరి. చివరి 25 ఏండ్ల కాలములో సంవత్సరమునకు 5 మారులు బైబిలు చదివిరి. తన ప్రార్థనకు 50,000 పర్యాయములు జవాబు వచ్చెనని సాక్ష్యమిచ్చిరి.

ముల్లర్‌గారు తన 60 ఏండ్ల సేవాజీవితములో కోట్లకొలది డబ్బును మిషనరీల ఈవులకుగాను, సేవా సంబంధమైన అక్కరలకుగాను బైబిలు భాగములు

కరపత్రికలకుగాను, శరణాలయములకుగాను వినియోగించిరి. పలుమారులు ఒకపూట భోజనమునకు మాత్రమే చాలిన పదార్థములు లేక ద్రవ్యముండెడిది. కాని ఒక్కసారైనను తానైనను, శరణాలయపు బిడ్డలైనను పస్తు వుండలేదనియు కష్టములలోనూ ఏ నిమిషమునకు ఆ నిమిషము దేవుని సహాయము అందెడిదని సాక్ష్యమిచ్చెను.

తన వ్యక్తిగత అవసరములకై పంపబడిన ఈవుల సైతము బహుకొద్దిగా తనకొరకు వాడి సుమారు రూ. 12,25,000/- ఇతర సేవకులకు పంపిరి.

పలుమారులు తన విషయమై "నశించిన నరక పాత్రుడనై యుండగా క్రీస్తు రక్షించెననియు క్రీస్తే ఆరాధ్య రక్షకుడనియు" చెప్పేవారు.

19వ శతాబ్ధములో ప్రపంచమంతటిలోను వాక్యానుసారమైన సేవాభారము, దేవునిపై గొప్ప నమ్మకము గల కొద్దిమంది విశ్వాస వీరులలో జార్జి ముల్లర్‌గారు మరపురాని వ్యక్తి!వారి సేవావిధానము ఈనాడు విశ్వాసులకు, సంఘములకు ఒక సవాలుగా ఉన్నది.

# హేండ్లీబర్డ్ గారి జీవితచరిత్ర

# హేండ్లీబర్డ్‌గారి జీవిత చరిత్ర

హేండ్లీబర్డ్ ఇంగ్లాండు దేశములోని బ్రిస్టల్ అను పట్టణములో బర్డ్ దంపతులకు 1865న జన్మించిరి. తండ్రిగారైన బర్డ్ ఆగ్లికన్ చర్చిని వదిలి ఆ దినములలో జార్జ్‌ముల్లర్‌తో కలిసి బ్రిస్టల్ పట్టణములోని 'బెతెస్థ' సంఘమునకు వెళ్ళుచుండిరి. బర్డ్‌కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. మొదటివాడు సిరిల్, రెండవవాడు హవర్డ్, మూడవ కుమార్తె మేరి,నాలుగవ కుమార్తె ఫ్లొరెన్స్, ఐదవవాడు హేండ్లీబర్డ్. బర్డ్ దంపతులు, వారి బిడ్డలు రక్షించబడి ప్రభువును సేవించినవారు.

హేండ్లీబర్డ్ చిన్నవాడుగా స్కూలుకు వెళ్ళునపుడు బహుతుంటరి. ఒక దినము స్కూలులో ఉపాధ్యాయుడు బోధించుచుండగా, ఉపాధ్యాయుడు కూర్చుండు బల్లక్రింద బాణాసంచా ప్రేలెను. ప్రధానోపాధ్యాయుడు తుంటరియగు హేండ్లీబర్డ్ ఈ కార్యము జరిగించియుండునని తలంచి హేండ్లీబర్డ్‌పై నేరము మోపెను. మరొకసారి చిన్న ఎలుకను పట్టి అగ్గిపెట్టెలోనుంచి అగ్గిపెట్టె క్రింద భాగాన ఎలుక కాళ్ళకొరకై నాలుగు రంధ్రములను ముక్కు, నోరు, కన్ను నిమిత్తముపై భాగమున ఒక రంధ్రముచేసి తన క్లాసుగదిలో వదిలెను. అగ్గిపెట్టె ఎలుక శరీరానికి పైకప్పువలె నుండగా ఎలుక దిక్కుతోచక క్లాసుగది అంతయు పరుగిడుచుండ అందరూ ఆశ్చర్య చకితులైరి.

భక్తిగల కుటుంబములో పెరిగిన కారణాన అన్నలు, అక్కల సహవాసములోపాపపు పశ్చాత్తాపము, క్షమాపణ, రక్షణ అవసరమని గుర్తించెను. ఒకసారి బాగా అనారోగ్య కారణముచే పడకపై నుండగా అక్క ఫ్లొరెన్స్ ఒక పుస్తకాన్ని హేండ్లీబర్డ్ కిచ్చెను. అది 'ఆర్చ్-బాల్డ్'గారి మరణగాధ. ఆర్చ్‌బాల్డ్ ఒక రాత్రి బాగుగా త్రాగి తన గుర్రముపైనుండి క్రిందపడి స్పృహలేని స్థితిలోనుండెను. అట్టి స్థితిలో తనను సాతానుడు నరకమునకు తీసుకువెళ్ళి అక్కడి బాధను శ్రమను చూపించి ఒక సంవత్సరము ఒక దినమునకు నీవీ నరకమునకు వచ్చెదవని తెలిపెనట. ఆర్చ్‌బాల్డ్ స్పృహవచ్చేసరికి ఆసుపత్రినందు పడకపైనుండెను. స్వస్థతనొందిన తరువాత తన హృదయములో కలిగిన భయమునుబట్టి 6వ మాసమున జీవితములో మార్పుకలిగియుండెను. కానీ మరల త్రాగుడుకు బానిసయై

ఖచ్చితముగా ఒక సంవత్సరము ఒక దినముకు రోడ్డు ప్రక్కనపడి చనిపోయివుండెను. ఈ కథ హేండ్లీబర్డ్ ఆత్మలో కార్యము చేయ మొదలుపెట్టెను.

ఒక ఆదివార సాయంకాలాన ఆత్మీయ చింతచేత రక్షణ పొందవలెనని తలంచి ప్రభువు సన్నిధిలో కనిపెట్టి తన పాప జీవితమంతటిని క్షమించుమని ప్రార్థించెను. తరువాత పడకకు వెళ్ళుచుండగా సమాప్తము అనుమాట గుర్తుకురాగా తన రక్షణ కార్యము ముగించబడినదని గుర్తించి అక్కయగు ఫ్లొరెన్స్‌ను తన గదిలోనికి పిలిచి తాను రక్షించబడితినని తెలిపెను. రక్షణ నిశ్చయత పొందినట్లుగా తెలిపెను.

బాల్య దశలోనే ఆత్మల విషయమైన నిజమైన చింతగలవాడై వీధులలో కొద్దిమంది సహోదరులతో కలిసి సువార్తను బోధించువాడు. హేండ్లీబర్డ్ 18 సం॥రాల వయస్సు రాగా 1882లో అస్వస్థతను బట్టి అమెరికాకు వెళ్ళెను. కెనడాలో తన పోషణ కొరకై వ్యవసాయము చేయుచూ మిగిలిన సమయమంతా సువార్తను ప్రకటించుచూ సేవాభారము కలిగిన సువార్తికుడుగా ఋజువు పరచుకొనెను. హేండ్లీబర్డ్ వద్ద డబ్బులేనపుడు పొలములో కూలికి వెళ్ళెడి వాడు ఈ రీతిగా సుమారు నాలుగు సంవత్సరములు కెనడా దేశములో గడిపెను. బర్డ్ అన్నలు, అక్కలు అందరూ ఇతరదేశముల సేవకైవెళ్ళినవారు. పెద్దన్న సిరిల్ ఆఫ్రికాకు, రెండవ అన్న హవర్డ్ చైనాకు సువార్తీకులుగా వెళ్ళిరి. అక్క మేరి ఆఫ్రికాకు సేవకైవెళ్ళెను. చిన్నక్క ఫ్లొరెన్స్ 1885వ సంవత్సరము కర్ణాటక రాష్ట్రమునకు వచ్చి 65 సం॥లు ప్రభువు సేవలో గడిపిరి. వీరందరూ జార్జిముల్లర్ ప్రత్యేకమైన ప్రోత్సాహమును బట్టి సేవకు వెళ్ళిరి. జార్జిముల్లర్ 1874 నుండి కొన్ని ఏండ్లు ఆయా దేశములు తిరిగి సేవచేసిరి. ఇండియాలో జరిగిన సేవా సమాచారములు పలువురికి తెలిపి ఇండియాలోని సేవకై ప్రోత్సాహపరచిరి. చిన్నవాడైన హేండ్లీబర్డ్ కూడా సేవకు వెళ్ళవలెనన్న తలంపు కలిగినపుడు అన్న సిరిల్ ఆఫ్రికాలో సేవలో మరణించెనన్న వార్తవినెను. అన్న స్థానమునకు ఆఫ్రికాదేశమునకు సువార్తికుడుగా వెళ్ళవలెనను ఆశ కలిగియుండెను.

హేండ్లీబర్డ్‌గారికి ఆత్మీయ తండ్రియైన జార్జ్‌ముల్లర్ ఇతని విషయమై ప్రార్థించుచుండగా, ఇండియాలోని కోయంబత్తూరు నివాసియైన రాబర్ట్సు అను ఒక వ్యాపారస్తుని నుండి జార్జ్‌ముల్లర్ గారికి 1887లో ఒక ఉత్తరము వచ్చెను. అందు క్రొత్త నిబంధన సత్యముల ప్రకారముగా ఇండియాలో సేవ జరిగించు

సామర్థ్యము గల సహోదరుని కోయంబత్తూరునకు పంపుమని కోరిరి. ముల్లర్ ఈ పిలుపు హేండ్లీబర్డ్ కొరకని గ్రహించినవారై బర్డ్‌కు తెలుపగా దేవుని పిలునకు విధేయత చూపుచూ ఇండియాకు పడవలో ప్రయాణమై 1887వ సంవత్సరము జనవరి మాసములో కోయంబత్తూరు చేరెను. సుమారు 11 సంవత్సరములు కోయంబత్తూరులో నివసించి పలు స్థలములలో సేవచేసిరి. ఒక అనాథశరణాలయమును, పాఠశాలను సంఘసేవకు అనుబంధముగా నడిపించుచుండిరి. చెఱసాలలోని ఖైదీలకు సహితము సువార్తను ప్రకటించువారు. చిన్న పిల్లలమధ్య సహితము పరిచర్య చేసెడివారు. హాస్పిటల్‌లోని రోగులను దర్శించి సువార్తను ప్రకటించి వారిని ప్రభువు నొద్దకు నడిపించుట వారి సేవలో ఒక భాగమైయుండెను. క్రైస్తవేతరులు సహితము మార్చబడి సంఘములో చేర్చబడుచుండిరి.

ఒకమారు కోయంబత్తూరు నివాసియైన వెంకట్రావు అను వ్యక్తి ప్రభువును నమ్మిన కారణాన క్రైస్తవేతరులు కోర్టుకు వెళ్ళి హేండ్లీబర్డ్‌గారిని చెఱసాలలో వేయించిరి. ఆ దినములలో బ్రిటీష్‌వారు ఇండియాను పరిపాలించుచున్నందున ఈవార్త ఇంగ్లాండులోని రాజ్యసభలో చర్చించబడి హేండ్లీబర్డ్‌గారి విడుదలకు కారణమాయెను.

మరియొకసారి కోయంబత్తూరులో 1891 సంవత్సరమున 'అప్పారావు' అను 19 సంవత్సరముల క్రైస్తవేతరుడు ప్రభువును నమ్మి బాప్తీస్మము పొందగోరెను. అతని బంధువులు న్యాయాధిపతి వద్దకువెళ్ళి తమ బిడ్డ 13 సంవత్సరముల వయస్సు కలవాడని అబద్ధ ప్రమాణముచేసి, దొరగారు తమ బిడ్డను అపహరించి బలవంతముగా బాప్తీస్మము యివ్వచూచుచున్నాడని తమ బిడ్డను దొరగారినుండి విడిపించమని కోరిరి. న్యాయాధిపతి ఆ బిడ్డను బంధువులకు అప్పగించవలెననియు, మరియు ఆరు మాసములు చెఱసాల శిక్ష అనుభవించ వలెనని తీర్పుతీర్చిరి. అప్పారావు కుటుంబీకులు అప్పారావును బాగుగా కొట్టి గదిలో బంధించిరి. కానీ అప్పారావు గదినుండి తప్పించుకొని నర్సపూర్ అను పట్టణము చేరి ఉన్నతమైన కోర్టులోని న్యాయాధిపతికి జరిగిన విషయమును తెలియపరచి హేండ్లీబర్డ్‌గారి మీద మోపబడిన అబద్ధనేరము కొట్టివేయబడునట్లుగా చేయుమని కోరెను. అందునుబట్టి హేండ్లీబర్డ్‌కి జైలుశిక్ష తప్పెను.

ఆ దినములలో మోటారుకారులు లేవు. రోడ్డుకూడా సరిలేని దినములలో పల్లెలో సేవచేయుట సులభసాధ్యము కాదు. తరచుగా ఎద్దులబండిలో ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు వెళ్ళుచూ సువార్తను బోధించెడివారు. అయినను సేవలో కొనసాగెడివారు.

ఒకసారి సువార్త నిమిత్తమై సుమారుగా వారం దినములు ఎద్దులబండిలో ప్రయాణంచేసి ఎనిమిదవ దినమున బండి సామానులు వూడదీసి సామానుతోసహా కొండలనెక్కి కొండలపైనున్న వేలకొలది కొండజాతుల వారికి సువార్తనందించిరి. పలుమారులు ఉజ్జీవ సభలలో గొప్ప కార్యములు జరుగుచుండెను. సభలలో ఉదయం 7 గంటలకు మొదట కూడిక, రెండవ కూడిక 10 గంటలకు, సాయంకాలము 3 గంటలకు కూడిక, రాత్రి 7 గంటలకు సువార్త కూడికలు వుండెడివి. సువార్త కూడిక సుమారు రాత్రి 10 గంటల వరకు కొనసాగెడిది. తరువాత ప్రభువును నమ్ముకొనుటకు ఆశపడిన వారితో రాత్రి చాలా సమయము గడుపువారు. సభలద్వారా అనేకులు రక్షించబడుచుండిరి. ఆత్మీయముగా వెనుకబడినవారు. ఉజ్జీవింపబడుచుండిరి. అనేకసార్లు మధ్యరాత్రి తరువాత పడకకు వెళ్ళిననూ చాల వేకువజామునసే ప్రార్థనలోనూ, దీపము సహాయముతో వాక్య ధ్యానములోనూ గడిపి తెల్లవారకముందే ఆ దినము చేయవలసిన నాలుగు కూడికలకు సిద్ధపడువారు.

కోయంబత్తూరులోని సంవత్సరిక కూడికలు జరుగునపుడు ఒక మారు పరిశుద్ధాత్మని కార్యము బహు గంభీరముగా జరిగెను. మధ్యాహ్నకాలపు కూడిక, ముగించు ప్రేమవిందులో పాల్గొనవలసియుండెను. కానీ మధ్యాహ్న కూడిక తర్వాత అనేకులు ఆత్మద్వారా కదలించబడి గట్టిగా దేవునికిని, మానవునికిని చేసిన తమ పాపములను ఒప్పుకొనుచుండిరి. వీరందరితో మాటలాడుచుండగా ఆనాటి సాయంకాలము గడిచెను. ఇంకను పలువురు ఆత్మల రక్షణ కొరకై వారితో మాటలాడుట, ప్రార్థించుచుండగా అర్థరాత్రి దాటి మరుసటి ఉదయము మూడున్నర గంటల వరకు కొనసాగినది. ఆ తరువాత ప్రేమ విందులో పాల్గొనిరి. ఆ దినములలో 1895 నుండి 1897 సంవత్సరము వరకు ట్యామిల్ డేవిడ్ అను భక్తుడు కేరళలో ప్రభువుచేత గొప్పగా వాడబడి సుమారు 30 వేలమందిని క్రీస్తునొద్దకు నడిపించిరి. విశ్వాసుల ఆత్మీయ ఆకలి తీర్చుటకు ఆరోగ్యకరమైన బోధ

అవసరమైయుండెను. వీరందరికీ హేండ్లీబర్డ్ ఆత్మీయబోధనందించగా పలువురు ఆశీర్వదించబడిరి. వారిలో కొందరు తమ జీవితములను ప్రభువు సేవకొరకై ప్రత్యేకపరచుకొనిరి.

ఆ దినములలో ప్రత్యక్ష గుడారముమీద హేండ్లీబర్డ్ చేయు ప్రసంగములు పలువురిని ఆకర్షించెడివి. ప్రత్యక్ష గుడారము యొక్క నమూనా చేయించి సభముందుంచి బోధచేయువారు. ఆ ప్రత్యక్ష గుడారపు నమూనానే కొలంబో పట్టణములో వున్నది. వారి కుటుంబ పోషణకొరకై ఆత్మీయతండ్రిగారైన జార్జ్ముల్లర్గారు సహాయము పంపుచుండిరి. ఒకమారు సేవకు బయటి ప్రాంతమునకు వెళ్ళునపుడు హేండ్లీబర్డ్గారు వద్ద డబ్బులేని కారణాన భార్యతో 'ఈవారము ముల్లర్గారి వద్దనుండి మనకు డబ్బువచ్చును. కనుక చింతపడవద్దు' అని చెప్పి సేవకై వెళ్ళిరి. కానీ ముల్లర్గారి నుండి మరెన్నడు డబ్బురాలేదు. కనుక ప్రభువుపైననే సంపూర్తిగా ఆధారపడుటను నేర్చుకొనెను. షూనేమీయురాలి తొట్టెలో కొంచెము పిండి, బుడ్డిలో కొంచెమునూనె వున్నను పిండికానీ నూనెకానీ ఎన్నడును తక్కువ కాలేదు. పలుమారులు ఈ విధముగానే జీవించు చుండిరి.

ఒకప్పుడు సేవ నిమిత్తమై హేండ్లీబర్డ్ దంపతులు బర్మా దేశములోని ఒక పట్టణమునకు పడవలో వెళ్ళిరి. పడవ ప్రయాణము వారికి సరిపడనందున బర్మాలో పడవదిగునప్పటికి ఎంతో శారీరక బలహీనతలో నుండిరి. పడవ దిగిన తరువాత గమనించగా తమ డబ్బంతయూ దొంగిలింపబడినట్టును, కొంత చిల్లర మాత్రమే ఉండుటను గమనించిరి. వారిరువురూ కలిసి బండిలో యవ్వన క్రైస్తవ సహోదరీల వసతి గృహము వద్దకు వెళ్ళిరి. అక్కడున్న వార్డనమ్మ అచ్చట స్థలములేదని చెప్పిరి. వర్షము పడుచున్నందున హేండ్లీబర్డ్ నా భార్యను ఇక్కడినుండి తీసుకొని వెళ్ళనని చెప్పి అక్కడనే వదలి తాను సహోదరుల వసతి గృహమువద్దకు వెళ్ళెను. ఆకలికి తన వద్దనున్న చిల్లరతో ఒక కప్పు టీ మాత్రము కొనగలిగెను. అప్పుడే ఒక యువకుడు లోపలికివచ్చి వందనములు చెప్పి "బర్డ్గారూ, మిమ్మును చూచి ఆనందిస్తున్నాను. మీరు రంగూన్లో నున్నంత కాలము నా ఆతిథ్యము స్వీకరించవలెను" అని చెప్పి వారికి గదిని ఏర్పరచిరి. హేండ్లీబర్డ్ రంగూన్లో నున్నంతకాలము పరిచర్య చేసెను.

క్రైస్తవ సహోదరీల వసతి గృహములో భోజన సమయమునకు విందు శాలలోనికి వచ్చుచున్న వ్యక్తులలో ఒకరు బర్డ్‌గారి భార్యను పలుకరించి 'మీరు బ్రిస్టల్ పట్టణ నివాసులని వినుచున్నాము. మేరిబర్డ్ గారిని మీరెరుగుదురా?' అని ప్రశ్నించెను. మేరి బర్డ్‌గారు నా వదిన అని మిసెస్‌బర్డ్‌గారు జవాబిచ్చిరి. ఆ మాట విన్న హాస్టల్ వార్డన్ తాను మేరిబర్డ్‌గారి ద్వారా ప్రభువు నొద్దకు నడిపించబడిన వ్యక్తినని చెప్పిరి, కావున అప్పటినుండి బర్డ్‌గారిని గౌరవించి వారు రంగూన్‌లో నున్నంతకాలము పరామర్శించిరి.

1907వ సంవత్సరములో పెద్ద అమ్మవారు చేత (Chicken Pox) దంపతులిరువురు బాధపడి ప్రభువు కృపవలన కోలుకొనిరి. కాని దొరసానిగారి ఆరోగ్యము క్షీణించెను. 1912లో బర్డ్‌గారి భార్య అస్వస్థతనుబట్టి హేండ్లీబర్డ్ ఆమెను ఇంగ్లాండులో వదిలి చుట్టూనున్న దేశములలో సేవచేయుచుండిరి.

1914లో హేండ్లీబర్డ్ హాంకాంగ్‌లో ఉండగా భార్య మరణపడకపై ఉన్నదని టెలిగ్రాము వచ్చెను. అవి మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభ రోజులు. బర్డ్ రైలు ప్రయాణమునందు సైబీరియా గుండా ప్రయాణము చేయునపుడు మరొక దొర సైబీరియాలో పరిచయమైరి. వారికి తాను హేండ్లీబర్డ్‌గారినని తెలుపగా 'అయ్యా! మీ కొరకై అనుదినము ప్రార్థించుచున్నాము' అని సైబీరియా దొర చెప్పిరి. అలాగైతే వారిరువురు కలసి ఎంత రమ్యముగా ఆనందించియుందురో ఊహించగలము. ఆ తరువాత ప్రయాణము చేయుచుండగా సైనికులు బర్డ్‌గారిని ఆపి ముందుకు పోనివ్వక ఆయన వద్దనున్న బైబిలు కాగితములను పుచ్చుకొనిరి. అందుచేత హేండ్లీబర్డ్‌గారు ముందుకు సాగలేకపోయిరి. ఒకచోట కూర్చుండి పాటలు పాడుచుండగా సైనికులలో ఒకవ్యక్తి దగ్గరకు వచ్చి బర్డ్ దైవజనుడని గుర్తించి వెళ్ళి మిలిటరీ ఆఫీసరుగారికి తెల్పెను. సైనికునికిగానీ, ఆ అధికారికిగానీ రష్యా భాష తప్ప ఇంగ్లీషు రాదు. బర్డ్‌గారికి రష్యా భాష రాదు. అందుచేత మిలిటరీ అధికారి సైగలతో 'మీరు పాస్టరుగారా? అని ప్రశ్నించెను. హేండ్లీబర్డ్ తాను పాస్టరునని తెలుపగా బైబిలు కాగితములను, డబ్బును తిరిగి ఇచ్చివేసిరి. సంతోషముతో తన ప్రయాణమును కొనసాగించి భార్యను కలుసుకొనెను. ఆమె ఆరోగ్య పరిస్థితి అప్పటికి కొంచెము మెరుగుపడిననూ ఆమె ఇంగ్లాండులోనే 1922 సం॥ ఆగష్టు నెల వరకు నివసించి ప్రభువునందు నిద్రించిరి.

హేండ్లీబర్గ్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో పెద్దబిడ్డ క్యారల్ ఆరు సంవత్సరముల వయసులో మరణించెను. భార్య మరణించిననూ హేండ్లీబర్గ్ నిరుత్సాహపడక ఇండియాకు వచ్చి ఒంటరిగా నుండి సేవను కొనసాగించిరి. మద్రాసు పట్టణవీధులలో సువార్తను ప్రకటించుచూ, పత్రికలను పంచుతూ పలువురిని ప్రభువునొద్దకు నడిపించిరి.

మద్రాసు పట్టణములోని ప్రాముఖ్య స్థలములో ఒక ఇంటిని అద్దెకు తీసుకొనిరి. ఆ ఇంటిపైన గడ్డిచే కప్పబడిన గదిలో అతి సామాన్యముగా నివసించుచూ, ఇంటి క్రింది భాగమును అనాథ శరణాలయముగాను, సంఘము కూడుకొను స్థలముగాను, విద్యార్థుల వసతి గృహముగాను వినియోగించుచుండిరి. విద్య నిమిత్తమును, ఉద్యోగముల నిమిత్తము మద్రాసు పట్టణమునకు వచ్చు యవ్వనస్థులను చేరదీసి ఆశ్రయమిచ్చి వారికి అన్ని విధములా సహాయపడేవారు. హాస్టల్‌లో నుండే విద్యార్థులకు ప్రతి దినము సాయంకాలము వాక్యమునందించెడి వారు. హాస్టల్‌లోనున్న విశ్వాసులైన విద్యార్థుల నిమిత్తమై ఉదయకాలమున బైబిలు క్లాసు జరిగించుచూ ఆదికాండము మొదటి నుండి ప్రకటన గ్రంథము చివరివరకు ప్రతి అధ్యాయములోను ఉన్న సంగతులను నేర్పించిరి.

సువార్త ప్రకటించుటకు విశ్వాసులైన యవ్వనులతో కలిసి వీధిలోకి వెళ్ళువారు. వీరితో సేవ చేయునప్పుడు యవ్వనస్థుల మధ్య హేండ్లీబర్గ్ ముందూ వెనుకాల వాక్యములు వ్రాయబడిన చొక్కావంటి పై వస్త్రమును ధరించెడివారు. ఆ చొక్కా ముందు భాగమున 'మీరు రక్షణ పొందవలయును' అను మాటయు, ఆ చొక్కా వెనుక భాగమున 'ప్రభువు రాకడ సమీపించినది' అను వాక్యపు మాటలు ఉండెను. వారితోనున్న యవ్వనస్థులు వాక్యముచే నింపబడిన బ్యానర్లను పట్టుకొని సువార్తకు వెళ్ళెదురు. హేండ్లీబర్గ్ సువార్తను ప్రకటించిన పిమ్మట మరియొక యవ్వనస్థుడు ప్రభువైన యేసును గురించి మీకు తెలుపునని ప్రకటించి, తనతోవున్న విశ్వాసియైన ఒక యౌవ్వనస్తుని ముందుకు నెట్టేవాడు. కనీసము పది నిముషములైనా మాటలాడునట్లు పురికొల్పువాడు. ఇటువంటి తర్ఫీదు పొందిన యవ్వనస్థులు బహుకాలము ఆ పరిచర్యలో కొనసాగిరి. వారిలో అనేకులు స్థానిక సంఘములలో అనుభవము కల్గిన వాక్యోపదేశకులుగా ఉండి సేవలో ఎంతో సహాయపడిరి. గృహపు కూడికలలో కూడా ఒక వాక్యము చూపించి ఒక్కొక్క యౌవ్వనస్తుని ఆ మాటపై

మాటలాడునట్లు ప్రోత్సహించుచుండెను. యౌవ్వన బిడ్డలను సేవలో పెంచుటయే కాక వారి ఆరోగ్య విషయమునందు, ఉద్యోగ విషయములో ఎంతో శ్రద్ధ తీసుకొనువారు.

ఒకమారు ఒక విద్యార్థి కలరా వల్ల తన అనాథ శరణాలయమందు చనిపోగా మిగిలిన పిల్లలకు కలరా వ్యాధి సోకకుండు నిమిత్తము వేకువనే లేచి శరణాలయములోని మరుగుదొడ్లు, శరణాయములోని పరిసర ప్రాంతము లన్నియు శుభ్రపరచి వ్యాధి నివారణ మందులను చల్లేవారు.

1898 మరియు 1900 సంవత్సరాలమధ్య ఇండియాలో సంభవించిన భయంకర కరువు దినములలో అనాధలైన పిల్లలకు ఎంతో సహాయము చేసిరి. ఆంధ్రాలో గోదావరి ప్రాంతములోనూ, కర్ణాటక, తమిళనాడు ప్రాంతములలోనూ అక్కయగు ఫ్లొరెన్స్‌తో కలిసి ఆహారములేని పేదలకు ఆహారము అందించుచూ కర్ణాటకలోనూ, తమిళనాడులోనూ అనాథ శరణాలయములను ఏర్పరచిరి. బర్డ్‌గారి బోధల ద్వారా క్షేమము పొందిన పలువురిలో వ్యాపారస్థులు గొప్ప ఉద్యోగాలు చేయువారుండిరి. వారిలో కొందరు తమ ఉద్యోగములను విరమించి సువార్త సేవకై తమను తాము అర్పించుకొనిరి.

ఆదివారము ఎవరైనా కూడికకు రానియెడల సోమవారము దినముననే హేండ్లీబర్డ్‌గారు దర్శింతురని సహోదరులు తలంచి తమ గృహముల యొద్ద కనిపెట్టియుందురు. విధిలేని పరిస్థితులలో సోమవారము అట్టివారిని దర్శించని యెడల మంగళవారమైననూ తప్పక దర్శించువారు. సహోదరుల క్షేమముకొరకై అంతటి చింత కలిగియుండెను.

1906న నర్సాపూర్ ప్రాంతములలో హేండ్లీబర్డ్ గారి పరిచర్య ద్వారా గొప్ప ఉజ్జీవము రగులుకొల్పబడి గోదావరి డెల్టా ప్రాంతములలో అసమానమైన గొప్ప పరిచర్య జరిగెను. 1926న ఆంధ్రలో సి.ఐ.జి. మిషన్‌లో పనిచేయుచుండి మిషన్ పనికి రాజీనామా ఇచ్చి సైలస్ ఫాక్స్‌గారు హేండ్లీబర్డ్‌గారిని కలుసుకొనిరి.

ఆ తరువాత వీరి మధ్య ఏర్పడిన బాంధవ్యమును బట్టి పౌలు - తిమోతిలవలె వారు కలిసి పనిచేయగా అనేకమంది ప్రభువులోనికి నడిపించబడిరి. వాక్యానుసార మైన సంఘసహవాసములో చేర్చబడిరి. హేండ్లీబర్డ్, సైలస్‌ఫాక్సు కలసి మద్రాసు

రాష్ట్రములోను, కేరళ రాష్ట్రములోనూ చివరగా బొంబాయి పట్టణములోనూ గొప్ప సేవను జరిగించిరి. ఆ సేవా ఫలితముగా పలు స్థలములలో సంఘాలేర్పడెను. ఈ సంఘము క్రొత్త నిబంధన సత్యముల ప్రకారము నేటికిని ముందుకు సాగుచున్నవి.

1931వ సంవత్సరము వరకు మద్రాసు పట్టణములో రమ్యమైన సేవను జరిగించి ఆరోగ్యము బాగుగా దెబ్బతిన్న కారణాన విశ్రాంతి నిమిత్తమై బర్డ్‌గారు ఇంగ్లాండుకు వెళ్ళిరి. బర్డ్‌గారు ఇంగ్లాండుకు వెళ్ళకమునుపు బొంబాయిలో జరిగించిన సేవ పనినిబట్టి విశ్వాసులు చిన్న గుంపుగా కూడుటకు ప్రారంభించిరి. ఇంగ్లాండుకు బయలుధేరునప్పుడు బొంబాయిలో "భయపడకుము. నేను నీతో కూడ ఉన్నాను. నేను నీకు తోడైయున్నాను. నీకు హానిచేయుటకు నీ మీదికి ఎవడునురాడు; ఈ పట్టణములో నాకు బహుజనమున్నది" అను అపోస్తలుల కార్యములు 18:10 వాక్య ప్రకారము బొంబాయి సేవ విషయమై భాగము కలవాడాయెను.

కొద్దికాలము ఇంగ్లాండులోనూ, దక్షిణ ఫ్రాన్సులోను గడిపిన పిమ్మట వారి ఆరోగ్యము మెరుగు చెందినది. హేండ్లీబర్డ్ తరచుగా గుండె జబ్బుతో బాధపడువారు. 1932వ సంవత్సరాంతమున కుమార్తెతో సహా ఇండియాకు హేండ్లీబర్డ్ వచ్చిరి. వైద్యులు బర్డ్‌గారి గుండె సంపూర్తిగా దెబ్బతిన్న కారణాన విశ్రాంతి అవసరమని చెప్పిరి. కానీ హేండ్లీబర్డ్ తన జీవితములో విశ్రాంతి అనుపదమునకు తావులేదు అని చెప్పేవారు.

మద్రాసు, కేరళ ప్రాంతములను దర్శించిన పిమ్మట బొంబాయిలో సేవ జరిగించవలెనన్న తలంపుతో బొంబాయి పట్టణము చేరిరి. బొంబాయిలో జరిగించిన సేవనుబట్టి అనేకమంది నామమాత్ర క్రైస్తవులు ప్రభువును నమ్మిరి. నిర్జీతమైన స్థితిలో నున్న ప్రభువు బిడ్డలు ఉజ్జీవింపబడిరి. బొంబాయిపట్టణములో, మద్రాసులో సేవచేసిన రీతిగానే యవ్వన సహోదరులను తన నివాసమందుంచుకొని వారిని ఆత్మీయ తండ్రిగా పెంచి పెద్దచేసెను.

వృద్ధుడై ఆరోగ్యము సరిలేకున్నను వాక్యపు బ్యానర్లతో వీధులలో సేవను కొనసాగించిరి. కొన్ని సందర్భములలో వీధి ప్రసంగములలోనే పురుషులు, స్త్రీలు

రక్షించబడి తమ్ముతాము తగ్గించుకొని ప్రభువుతో తమ జీవితములను సరిచేసుకొనుచుండిరి. పలువురు తమ జీవితములను సమర్పించుకొని ఇండియాలోనూ ఇతర దేశములోనూ నేటికీ నమ్మకముగా సేవ జరిగించుచున్నారు. హేండ్లీబర్డ్ బొంబాయిలో ఒంటరిగానుండి సేవచేయు దినములలో ఆరోగ్యము సరిగానుండెడిది కాదు. 'అంగీనా పెక్టోరీస్' అను దీర్ఘకాల రోగముచేత బాధపడుచుండెడివారు. అయిననూ సహోదరులను వారి గృహములయందు దర్శించుటలో వెనుకంజ వేయువారు కారు.

1938వ సంవత్సరమున హేండ్లీబర్డ్‌గారి ఆరోగ్యము బాగా దెబ్బతిని పలుమారులు హృద్రోగము సంభవించెను. విశ్రాంతి నిమిత్తము మే నెల 24వ తేదీన బెల్గాములోనున్న సహోదరుడు ఇర్విన్ గారింటికెళ్ళెను. అప్పటినుండి 27వ తేదీన మధ్యాహ్న కాలమున కుష్టువ్యాధి గల సహోదరులతో వాక్యము పంచుకొనగోరెను. ఆ కూడిన సమయమునకు అర్ధగంట ముందుగా గాఢ నిద్రపోయి లేవ శక్తిలేక కేకవేసి స్పృహ కోల్పోయెను. సుమారు నాలుగున్నర గంటల ప్రాంతమునకు ప్రభువునందు హేండ్లీబర్డ్‌గారు నిద్రించిరి. ఈ వార్త బొంబాయి పట్టణమునకు, మద్రాసు పట్టణమునకు మరియు ఇతర ప్రాంతాలకు తెలుపబడెను. బొంబాయి పట్టణములోని సహోదరులు తాము అనాథల మయితిమని ఇండియా సేవ విషయమైన విశాల హృదయమును కలిగిన ఆత్మీయ తండ్రిని కోల్పోతిమని దుఃఖించిరి. ఆ మరుసటి దినమున బొంబాయి పట్టణములోని సమాధుల తోటలో సామాన్యమైన రీతిలో హేండ్లీబర్డ్‌గారు సమాధి చేయబడిరి.

ఇండియాలో 10 సంవత్సరములు నమ్మకముగా చేసిన సేవ వారి జీవితము అనేకులకు ఆశీర్వాదకరముగానుండెను. హేండ్లీబర్డ్‌గారి సేవ మరియు సాక్ష్యములోని సువాసన నేటికినీ విశ్వాస గృహము అనుభవించుచున్నది. అపొస్తలుడైన పౌలువలె ప్రభువుచేత ఇండియాలోని సేవ కొరకై ప్రత్యేకించబడి ఇండియాకు పంపబడిన విశ్వాసవీరుడైన హేండ్లీబర్డ్ వంటి దైవజనుని మరెక్కడా చూడలేము. బర్డ్‌గారు విడిచివెళ్ళిన సాక్ష్యపు సువాసన నిమిత్తమై మనమందరము ప్రభువును స్తుతించ బద్ధులమై యున్నాము.

# అగ్రిప్పగారి జీవితచరిత్ర

# అగ్రిప్పగారి జీవిత చరిత్ర

అగ్రిప్పగారి జీవిత విషయము వారి మాటలలోనే విందాము.

కడప జిల్లాలో ప్రొద్దుటూరు తాలూకాకు దాదాపు మూడు మైళ్ళ దూరంలో కొత్తపల్లెయను గ్రామమున్నది. కొత్తపల్లి గ్రామములో నాగప్ప, ఓబులమ్మ యను దంపతులుండిరి. వీరు నూలు వస్త్రములను చేనేత మగ్గములతో నేయుచుండెడివారు. దంపతులిద్దరు 1884 సం॥లో చిలకరింపు అను బాప్తిస్మము నొందిన క్రైస్తవులై పాల్, జ్ఞానమ్మ పేర్లతో సంఘమున చేర్చబడియుండిరి. వీరు మారు మనస్సునొంది క్రీస్తును అంగీకరించినవారు కారుగాని మతము బాగున్నదని కులము పోవునని స్వీకరించినవారు. ఆ దినములలో బ్రిటీష్‌వారు రాజ్యపాలకులైయుండిరి. వారిదిదే మతము గదా! మత గౌరవము కొరకు చేరియుండిరి. నాగప్పయను పాల్ తప్పత్రాగే జీవి. ఓబులమ్మయను జ్ఞానమ్మ అయనకు తగిన భార్యయని, ఆమెలోని మంచి గుణమునుబట్టి చెప్పగలను. 1886వ సంవత్సరమున నేను వారికి జన్మించినవాడను. నా వెనుక ఇంకా నలుగురు జన్మించిరి. మొత్తము మీద ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. నేను నాల్గవవాడను. ఇంకా నెలల వయస్సులో నుండగానే తల్లిదండ్రులు మంచి పేరు పెట్టవలయునని మత గురువుల నడిగిరట. ఆయన "అగ్రిప్ప"యను నామమునిడి చిలకరింపు ద్వారా బాప్తీస్మము ఇచ్చి క్రైస్తవునిగా జేసెనట. అప్పటి దినములలో క్రైస్తవ పేర్లు పెట్టబడియుండినను ఇంటివారు అన్య పేర్లు కూడా పెట్టుకొని ఉండుట అలవాటైయుండెను. అట్టి అలవాటు ప్రకారము నాకు 'బయన్న'యను మారుపేరు పెట్టియుండిరి.

మా ప్రాంతములలో వేసవికాలములో ఎర్రగాడ్పులు మహా భయంకరముగా వీచేవి. ఆ గాడ్పులలో సుడిగాలు లేర్పడగా తడికలు, గుడిసెలకప్పు మొదలైన వస్తువులు గాలితో కూడ చుట్టబడి ఆకాశమునకెగిరేది కద్దు. అందువలన ప్రజలు అట్టిగాలిలో పొరపాటుగా తగులుకొనిన అపాయము నుండి తప్పించుకొనుటకై వెంటనే నేలపై కూర్చుందురు. తమ వస్తువులేవైనా గాలిలో చుట్టబడి ఎగసినయెడల వాటిని తీసుకొని వచ్చుటకు కొన్ని ఫర్లాంగులైనా పరుగెత్తవలసియుండును. ఇట్టి ప్రమాదకరమయిన గాలిలో నేను తగులుకొని సుడిగాలిలో పైకెత్తబడితిని. అప్పుడు

నా వయస్సు అయిదారు సంవత్సరములు వుండును. చుట్టబడి పైకెగసినది తప్ప మరియేమియు నాకు తెలియదు తరువాత కొంత సేపటికి ప్రాణమువచ్చి తెప్పరిల్లి తెరిచూడగా నా తల్లిదండ్రి మధ్యనున్నాను. జరిగిన సంభవమేమనగా నేను దాదాపు 40 అడుగుల ఎత్తుకు ఎత్తబడి గాలిలో చుట్టబడియుంటినట. చుట్టూ వున్న ప్రజలు కొందరు చూచుచూనే యున్నారు. గాని ఏమీ చేయలేక వెంబడించుచున్నారట. తరువాత కొంతసేపటికి క్రిందపడవేయగా వానిమీద పడితినట. పడిన నన్ను నాతల్లిదండ్రులు తీసుకొని నాయందు ప్రాణంవున్నట్లు కనుగొని పరిచర్యచేయగా బ్రతికితినట. ఇంత సంభవము జరిగినను నా శరీరమునందు ఏ హానియు కలిగియుండలేదు. కృపగల దేవుడు ప్రాణాపాయము నుండి తప్పించెను గాని ఆయన కృపనెరుగక యుంటిని. నాకు వయస్సు వచ్చుకొలది తల్లిదండ్రులమాట లెక్కచేయక ఇష్టానుసారముగా ప్రవర్తించుటకు అలవడితిని. నానాటికి నా చేష్టలు విపరీతమై పోకిరియు, హాస్యములతో నిండినవియునై కుయుక్తిగా ప్రవర్తించుచు వచ్చితిని. నా మోసపు మాటలకును, పనులలోను ప్రజలు బహు సులభముగా మోసపోయెడివారు. మోసకరమయిన నా తెలివితేటలకు జనులు మెచ్చుకొనుచు, మోసగాడని యర్థమిచ్చు 'అచ్చలాగాం బయన్న' అని పిలిచెడివారు.

మా ఊరిలో ఒక ఉపదేశి (బోధకుడు) యుండేవాడు. సాధారణముగా ఆ దినములలో బోధకులు, సంఘాధ్యక్షులు కల్లు, సారాయి త్రాగెడి అలవాటు కలిగియుండిరి. మా ఊరి ఉపదేశికి నేను సారాయి తెచ్చి యిచ్చువాడను. బట్టినుండి రెండు సీసాలలో నిండా తెచ్చి పెట్టుటకద్దు. తెచ్చునప్పుడు రెండు సీసాలలో కొంచెము కొంచెము త్రాగి వాటిని నీళ్ళతో నింపుకొనిపోయి ఇచ్చుచుంటిని. ఇట్లు నా పండ్రెండవ యేట త్రాగుటకు అలవాటుపడితిని. ఆ దినములలో పల్లెలందు కాఫీత్రాగే అలవాటు ప్రజలలో అరుదై యుండెను. పల్లెలందు కాఫీ ఎట్టిదో ఎరుగనివారు కూడా అనేకులు యుండిరి. అయా సమయములు యందు ఉపదేశిగారు తన ఇంటి నుండి కాఫీ తెచ్చి పెట్టుమనెడివారు. ఆ కాఫీని చూచుచున్నప్పుడు త్రాగవలెనని ఆశ నాలో పుట్టెను గనుక దాని రుచి ఎట్లుయుండునో యని ఆశపుట్టి త్రాగవలెనని ఉపాయము పన్ని ఒక ఈగను

చంపి కాఫీగ్లాసులో వేసుకొని వెళ్ళి ఉపదేశిగారికి అందించితిని. ఆయన కాఫీలో యున్న ఈగను చూచి కోపముతో నన్ను గద్దించి దానిని పారవేసి వేరే కాఫీ తెమ్మనెను. దానిని మరుగుచోటికి తీసుకొనిపోయి ఈగను తీసివేసి ఆ కాఫీ అమాంతముగా జుర్రుకొని తిరిగి ఇంటికి వెళ్ళి వేరే కాఫీని ఆయనకు తెచ్చి యిచ్చితిని. ఇట్లనేక పర్యాయములు చేయుచుంటిని. నేను దాదాపు 12 సంవత్సరముల ప్రాయముగల వాడనగుసరికి నా జీవితము భయంకరముగా మారిపోయెను. తల్లిదండ్రుల మాటలు పెడచెవిని బెట్టుటయేగాక వారిని నిందించి కొట్టుటకు ప్రారంభించితిని. వారికి నేను భయపడుటకు బదులుగా వారే నాకు భయపడసాగిరి.

నేను సుమారు 12 సంవత్సరముల వయస్సు కలిగియున్నప్పుడు మా ప్రాంతములో 1897వ సంవత్సరమున బొందకరువు సంభవించియుండెను. అప్పుడు మా అన్నయ్య కె.పి. చార్లెస్‌ను గుత్తికి చదువుకొనుటకు పంపియుండిరి. ఆయన గుత్తి బోర్డింగ్‌లో చదువుచుండెను. నా తల్లిదండ్రులు నన్నొక రైతు ఇంటిలో పశువుల కాపరి పనికిపెట్టిరి. పశువులు కాయుచున్న బయన్ననైన నేను అక్షరములు నేర్చుకొని రెండు మూడక్షరములు గల పదముల మాటలను నేర్చుకొంటిని. గుడికి వెళ్ళుచు చెప్పు మాటలను వింటూ వచ్చితిని.

1902వ సంవత్సరమున 'విల్లియం మనష్షే' యను బోధకుడు ఒక సమాజము నేర్పరచి అందులో నన్నొక మెంబరుగా చేర్చిరి. కొన్ని దినములు జరిగెను. మా అన్న కె.పి. చార్లెస్‌కు పని ఇచ్చి యొక గ్రామమునకు ఉపాధ్యాయునిగా పంపిరి. పైర్లు పండినప్పుడు రాత్రులందు పొలముపైబడి ధాన్యము కోసుకొనివచ్చి అమ్మి డబ్బునార్జించేవాడను. తినుబండారములను దొంగిలించుట, వీధులలో వెళ్ళునప్పుడు యేయంగడి ముంగిటనైను ఆ ఇంటివారి సొత్తు పడియుండిన యెడల సమయము కనిపెట్టి దానిని అపహరించువాడను. మా అన్న నన్ను పట్టుకొని మా తండ్రికప్పగించగా మా తండ్రినన్ను మగ్గము యొద్ద నేత నేయుటకు పెట్టేనాడు. నేను నేతలో మంచి నైపుణ్యత కలిగియుంటిని. రైతులు నేయుటకై ఒప్పించుకొన్నప్పుడు వారికి చెందవలసిన గుడ్డలో ఒక్కొక్క గుడ్డనైనను తీసుకొననిదే యిచ్చువాడను కాను. ఇందుకు సంబంధించిన ఒక సందర్భమును ఇందులో

వ్రాయుచున్నాను.

ఒకానొక రైతు గుడ్డనేయుటకు ఒప్పందము చేసికొనియుండెను. ఆ గుడ్డను తయారుచేసి అందులో ఒక గజము కత్తిరించుకొని ఆ రైతుకు ఇచ్చితిని. అతడు ఆ వస్త్రములో నుండి ఒక చొక్కాయిని కుట్టించుకొని యుండెను. రెండు రోజుల తరువాత నేను ఆ రైతు ఇంటిముంగిట వెళ్ళుచుండగా ఆ రైతు చొక్కాయిని బయట గాలిలో ఆరవేసి యుండెను. అది నేను నేసిన వస్త్రమేయని తెలిసికొని నేను అటుఇటు చూచి ఎవరును కనిపించనందున దాని నెత్తుకొనిపోయి మెడ పెద్దదని, వేరొక దర్జీ వాని వద్ద నా మెడకు తగినట్టుగా కుట్టించుకొంటిని. ఆ చొక్కాయిని తొడుగుకొని యుండగా ఆ రైతు నన్ను అడ్డగించి ఇది ఆయన చొక్కాయి అని పట్టుకొనెను. ఇది నాదని వాదించితిని గాని రైతు వదలకుండ నన్ను దానిని కుట్టించిన దర్జీవానివద్దకు లాగుకొనిపోయెను. మెడ వేరొకడు కుట్టినందున ఆ దర్జీ "దానిని నేను కుట్టలేదు" అనెను. అంతవరకూ నా ప్రాణం అరచేతిలో ఉంచుకొని గడగడ వణకు చుంటిని. ఇక రైతును గద్దింపసాగితిని ఆ రైతు సిగ్గునొంది తన దారిన వెళ్ళెను.

## దొంగతనములో నిపుణత

అంగళ్ళ నుండి ధాన్యము దొంగిలించుటకు వెళ్ళునప్పుడు ఒక సంచి మొలకు తగిలించుకొని పైన చొక్కాయి వేసుకొనెడి వాడిని. ఏ ధాన్యపుకొట్టులో ఎక్కువగా జనులుందురో ఆ అంగడికి వెళ్ళి ధాన్యపుసంచికి ఆనుకొని చొక్కాయి ముందు భాగము సంచిమీద వేసి కత్తితో ధాన్యపు సంచికి రంధ్రము వేసి ఆ రంధ్రముగుండా నా మెడకు తగిలించుకొనిన సంచిలోనికి ధాన్యము దించెదను. నా సంచి ధాన్యముతో నిండగానే ఆ రంధ్రమును ధాన్యము కారకుండా చేసి అక్కడనుండి వెళ్ళిపోవువాడను. ఇట్లు దినమునకు రెండు పర్యాయములు చేసి నాలుగు లేక ఐదు సేర్ల ధాన్యమును ఇల్లు చేర్చుదును. ఎక్కడివి ఈ ధాన్యము అని నా తల్లిదండ్రులు అడుగువారు కారు గాని సంతోషించువారు.

ఆ దినములలో తిరుణాళ్ళు అను ఉత్సవములకు వెళ్ళు వాడను. ఆ సమయమందు పురుషులు తమ డబ్బును తలపాగాయందు భద్రముగా

దాచుకొనేవారు. నా తోటి దొంగలు దాదాపు ఐదారుమందిమి కలిసి పుష్పగిరి తిరుణాళ్ళకు వెళ్ళితిమి. తిరుణాళ్ళలో దొంగతనమును ఈ విధముగా చేయుచుంటిమి. ఒక్కొక్కరిని పది లేక పండ్రెండు అడుగుల దూరములో వుంచి వారిచుట్టూ కైవారముగా తిరుగుచుందుము. మాగుంపు వారిలో ఎవరైనా ఎవరి తలపాగాలోనైనా డబ్బుయున్నదని తెలిసిన యెడల ఆ తలపాగా ఆ క్షణము ఆ తలనుండి వేరుచేయగలము. దానిని వేరే దొంగ చేతిలో పడునట్లుచేసెదము. అట్లా తలపాగ పోగొట్టు కొన్న వ్యక్తి దొంగ దొంగ అని కేకలు వేయగా వారితో మేము కూడ చేరి దొంగ దొంగ అని కేకలు వేసేవారము. అక్కడి ప్రజలు గుంపు చేరగానే మేమందరము ఆ స్థలము నుండి తప్పించుకొని మరియొక స్థలము చేరి ఆ డబ్బు వంచుకొనువారము. ఆ తలపాగా పోగొట్టుకొన్నవాని మొరవినువారెవ్వరు? వాడు దుఃఖించుచుండగా మేము ఆనందించెడివారము. మిఠాయిలు అమ్మే దుకాణములయొద్దకు రాత్రులందు వెళ్ళి బాగుగా నిద్రమత్తుతో కూర్చుండి తూలుతున్న వానినొద్ద గుంపుగా చేరి దీని ధర ఎంతయని ఖరీదు చేయుచుండగా వాని నిద్రమత్తు వలన సరిగా గమనించలేక మా మాటలలో ఉండగా మిఠాయి వున్న పాత్రను అమాంతంగా ఎత్తుకొని పోవువాడను. ఆ తరువాత అందరము ఒకచోట చేరి పంచుకొని తినువారము. ఈలాంటి పనులయందు పిక్‌పాకెట్ కొట్టుట్టలో చాల నిపుణత కలిగినవారిలో నేనొకనిని. ఇంకను ఎన్నియో విధముల దొంగతనములు చేయుచూ, చేయించుచుంటిని.

ఒకనాడు ఒక ఇంటిలో నుండి తప్పించుకొని వెలుపలకు వచ్చునంతలో అక్కడి ప్రజలు కర్రలతో హాజరైరి. అది గమనించిన నేను నా కాలి బలముకొలది పరుగిడుచూ ఆ రాత్రియందు నేను భయంకరమైన ఇరుకులో యున్నాని తలంచి ప్రాణభీతితో బహు వేగిరముగా పరుగిడుచుండగా ప్రజలు నన్ను వెంటాడిరి గాని అట్టి సమయమందు కటికచీకటిగా నున్నందున ఎవరును నన్ను కనుగొనరైరి. ఆ రాత్రి వారి చేతికి చిక్కియుంటే బయన్నను బజ్జీ చేసి యుందురు గాని నా జీవితము యొక్క పరలోక ఏర్పాటు మరియొకటియైనందున ఇట్టి ఉపద్రవముల నుండి తప్పింపబడితినని నేను రక్షింపబడిన తదనంతరము గ్రహించగలిగితిని. ప్రభువుకు స్తోత్రము.

# నరహత్య

మా స్వంత గ్రామములోని క్రైస్తవులలోనే రెండు పార్టీలు యుండెను. నేను వాటిలో నొకదానికి చెందినవాడను ఎదురు పార్టీవారు మా పార్టీవానిలో ఒకనిని చిక్కించుకొని కాలిజోడుతో బాగా కొట్టినారు. ఈ విషయము విషమస్థితికి దారి నరహత్య జరుగునంతటి పరిస్థితి వచ్చినది. నేను నా చేతులారా హత్య చేయలేదుగాని నేను మా పార్టీ వారితో కలసి హత్యకు తోడ్పడితిని.

# వ్యభిచారము

ఇట్లు దినదినమునకు దుష్కార్యములందు ఆరితేరుచూ పదిహేడు, పద్దెనిమిది సంవత్సరముల ప్రాయము కలవాడనై వ్యభిచారము నందు ముందంజ వేసితిని. నేను ప్రేమించిన స్త్రీని విడువువాడను కాను. ఆమెతో కలసి ఆమె ఎక్కడికి పోయినా అక్కడకు వెళ్ళువాడను గనుక అందరి అసూయకు కారణమాయెను. ఈ దుష్కార్యములు చేయుట చూచి నా తల్లిదండ్రులు. బంధువులు నాకు వివాహముచేసిన యెడల మానెదనని తలంచి నాకు పెళ్ళిచేయ వలయునను ప్రయత్నములో యుంటిరి. మా అన్న నాకు 1905వ సంవత్సరం ఏప్రిల్ నెలలో లాడిన్పేట తాలూకాలోని వనగల గుడూరు గ్రామములో 'ఆనందమ్మ' యను కన్యను వెదకి పెళ్ళి చేసెను. ఈమె నా ప్రియ భార్యగా యుండి నాకెంతో ఉపచారము చేసెను. నేను సేవలోనికి వచ్చిన తరువాత ఈమె చేసిన సేవ, విషయము ఈ పుస్తకము చివరలో చదువుదురు.

ప్రియ చదువరులారా! ఇట్టి ఘోర పాపములు చేయుచుండి నప్పటికిని నా యందు పాపభీతిగాని లేకపోయెను. కారణమేమనగా అక్కడ సంఘము నడిపించు సంఘనాయకులలోనే మంచిమార్పు, భక్తినాకు కనపడనందున పాపమనగానేమియో నాకు గోచరముకాలేదు. నా హృదయంలో నీతి నివసించుటకు స్థలము లేకపోయెను. త్రాగుబోతునైతిని, దుష్టుడనైతిని, దుర్మార్గుడనైతిని, అబద్ధీకుడనైతిని, లోభినైతిని, అల్లరితో కూడిన ఆటపాటలయందు ఆరితేరినవాడనైతిని. క్రిస్మస్ పండుగల సమయములందును నా జుట్టుకు పువ్వులు కట్టుకొని కోలాటములు వేయుచుంటిని. అసహ్యములును, చేయరానివియునైన దుష్క్రియలు

నెరవేర్చుచుంటిని. నా పాపము పరిపక్వమై మంచిచెడ్డలనైనా యోచింపలేనంతటి భ్రష్టమనస్సు గలవాడనై దేవుని ఎదుటను, మనుషుల ఎదుటను నేరస్థుడనైతిని. ఇక నా యొక్క అంతమునకు నరకమే మిగిలియున్నదని తెలియగా పాపమత్తునందు తులతూగుచుంటిని.

ఇట్లుండగా ఒకానొక దినమున [illegible] వేపరాళ్ళ పల్లయం సువార్తికులు మా గ్రామమున యవ్వనస్థులకు కూటములు పెట్టి దేవుని వాక్యము బోధించెను. ఆయన ప్రసంగములలో రక్షణయనగా యేమిటో దాని ఒక్కొక్క సంగతి వివరించుచుండెను. పాపము, దాని ఫలితము కూడ వివరించుచుండగా ఆ బోధన ద్వారా నా హృదయం తెరువబడెను. దేవుని వాక్యము నా హృదయమందు పనిచేయుచుండెను. హెబ్రీ 4:12 యందు వ్రాయబడిన ప్రకారము వాక్యము నన్ను పొడిచి గ్రుచ్చుకొని నా తలంపులతో దూరి నా హృదయమునందు గొప్ప శబ్దము నాకు వినవచ్చుచుండెను. వెంటనే నా హృదయము వేదననొంది నేను కలవరపడితిని. అయ్యో! ఇంత ఘోరపాపినైన నన్నెవరు రక్షింపగలరు? నా అతిక్రమములనుండియు, భయంకర పాపములనుండియు నన్ను విడిపించగల వారెవరు? సాతాను చేతినుండి నన్ను విమోచింపగలవారు ఎవరు? అసలు నా పాపమునకు ప్రాయశ్చిత్తము గలదా? ఏ విధమున నాకు విమోచనము దొరుకగలదు? పాపినైన నాకు పరిశుద్ధుడైన దేవునికి ఏమి సంబంధము? నన్ను క్షమించుటకు, రక్షించుటకు ఆయనకు ఉన్న నిమిత్తమేమి? అని నా హృదయమందు బాధపడుచూ బహుగా కృంగినవాడనై నేను మగ్గము నేయుచునే తలంచుచుంటిని.

ఎంత ఘోరపాపినైనను ప్రభువైన క్రీస్తుయేసు రక్షింపగలడని ఆయన పుణ్యరక్తము చేతనే పాపికి విమోచనము కలుగుచున్నదనియు, పాపి చేసిన అతిక్రమములు అన్నియూ కడిగివేయబడుననియు తమ తప్పిదములను ఆయన ఎదుట ఒప్పుకొని మనసు మార్చుకొని ఆయనను స్వంతరక్షకునిగా అంగీకరించిన యెడల మీ పాపములన్నియు నశించిపోవుననియు, ఇక పాపభీతి మీకు ఉండదనియు ఆ బోధకుడు యౌవనస్థుల మధ్య చేసినసేవ నా హృదయములో బహు పని చేసెను. అప్పుడే నా హృదయమును ప్రభువైన క్రీస్తుకు అప్పగించుటకు

సిద్ధపడి నా జీవితము ఆయన ఎదుట ధారపోసితిని. నేను పాపిని అని ఒప్పుకొని ఆయన నామమున పాప క్షమాపణ కోరితిని. ఆయన నామమున ప్రార్థించుచూ ప్రభువా నన్ను రక్షించుమని మొరవిడగా పాపక్షమాపణ నాకు కలిగినట్లు నా హృదయము నెమ్మది ఆయెను. నా హృదయములో ఒక చిన్న స్వరము - బిడ్డా! నీ పాపములు క్షమించబడినవి. నీవు నా బిడ్డవేనని చెప్పినట్లు కనుగొని ఆనందించితిని. నా పాపములు ఆయన రక్తంలో కడుగబడెనని సంతోషించితిని. తండ్రి కుమార పరిశుద్ధాత్మ యొక్క సమాధానము నా యందు చొరబడినట్లు ఆత్మలో నిశ్చయత కలుగగా నమ్మితిని. వెంటనే నా హృదయము తేలిక ఆయెను. చెప్పనశక్యమైన మహిమాయుక్తమగు ఆనందము నాలో ఉద్భవించెను. నేను రక్షింపబడినట్లు గ్రహించితిని. వెంటనే ప్రభువుకు స్తోత్రము చెల్లించితిని. వెంటనే మగ్గము నుండి లేచి మొదట నా తల్లిదండ్రులకు నేనెవరి యెడల ఎట్టి పాపములు, అతిక్రమములు చేసియుంటినో వారందరి యొద్దకు వెళ్ళి క్షమాపణ కోరి, వారి ద్వారా క్షమించబడినట్లు జవాబులు పొందితిని. ఆ దినమున నా తల్లిదండ్రుల సంతోషము నా బంధుమిత్రుల సంతోషము నేను వర్ణించుటకు చేతకాలేదు. వారందరు నాతో చేరి ప్రభువుకు కృతజ్ఞతాస్తోత్రములు చెల్లించిరి. ఆ దినము నా హృదయమందు పుట్టిన సంతోషము కూడా వర్ణించలేను. ఒక్కటి మాత్రము చెప్పగలను. నా పాపములు క్షమించబడెను. నరకము నాకు దూరమాయెను. ఆ నిత్యరక్షణ నా యందు ఆ దినమే ప్రారంభించెను. ప్రభువుకు స్తోత్రము.

నేను రక్షింపబడిన నాటినుండి నిశ్చలహృదయుడనై పరిశుద్ధ గ్రంథమును బహు కుతూహలముతోను, శ్రద్ధతోను చదువుయందు ఆసక్తితో ప్రార్థించుటయందు కాలము గడుపుటయు ప్రారంభించితిని. నేను రక్షింపబడుటయు, రక్షణతో కూడ ప్రవచన కృపావరము పొందుటయు లోతుగా గ్రహింపలేదు. కాని నేను నా పనిలో మగ్గము నేయుచు సమయమున్నంతవరకు క్రీస్తును గూర్చి వారితో వీరితో సంభాషించుచుండగా ఎంతవరకు ప్రభువు తన కృపను నాకు బయలుపర్చెనో గమనించిన వారనేకులు ఆశ్చర్యముతో వాక్యము వినుటకైనా వద్దకు అరుదెంచుచుండిరి. ప్రభువు కృపవలన అందరితో క్రీస్తును గురించి, ఆయన నాకు కలుగజేసిన రక్షణానందమును గురించి చెప్పువాడను. నాయందు ప్రభువు

కలుగజేసిన ఈ గొప్ప మార్పు నా తల్లిదండ్రులకు నా బంధువులకు మిత్రులందరికి చాల సంతోషము కలుగజేయుచుండెను.

ఇవ్విధముగా కొంతకాలము జరిగిన తరువాత నాకు రక్షింపబడిన వారి సహవాసము లేనందున సంఘ సత్యములు సంఘ నియమములు తెలియనందున రక్షణలోని ప్రత్యేకత, పరిశుద్ధత యొక్క విలువ గ్రహించక యుండినందునను, పాపము మీద సంపూర్ణ విజయము సంపాదించలేకపోతిని, ఒకవైపున భక్తి మరియొకవైపున పాపపుక్రియల ప్రేరేపణవలన ఒక గొప్ప పోరాటము నాలో బయలుదేరెను. అయినను ప్రభువు ఆత్మ నన్ను నడిపించుచుండెను. ప్రభువుకు స్తోత్రము.

ప్రియ చదువరీ! ఇంత ఘోరపాపినైన నా వంటివారు క్రైస్తవులలో ఉండగలరా? లేరనుకుంటాను. చదువరీ! నీవు నాలాంటి పాపివి కాదనుకుంటాను, అయితే ఇంతటి పాపినైనన్ను ప్రభువు కరుణించి నన్ను రక్షించెను. చదువరులారా! నాలాంటి వారెవరైనాయుండిన నాకిచ్చిన ఆ నిత్యరక్షణ వారికి కూడా ప్రభువు ఇచ్చును. తక్షణమే మీరు ప్రభువైన క్రీస్తును మీ స్వంతరక్షకునిగా అంగీకరించవలయునని ప్రార్థన. ఒక పాపి దేవుని రాజ్యమునకు వారసుడు కావలయునంటే దైవచిత్తానుసారమైన ఈ క్రమమున రక్షణ నందుకొని యుండవలయును.

1. ప్రభువైన యేసు నామమున రక్షణ కలదని ఒప్పుకొనుచున్నావా?
2. దేవుని ఆత్మయందు కనబడియున్నానని ఎరుగుచున్నావా?
3. పరిశుద్ధ పరచబడితినని గ్రహించుచున్నావా?
4. నీతిమంతునిగా తీర్చబడునట్లు నమ్ముచున్నావా?

స్వపరీక్ష అవసరమైయున్నది. 2 కొరింథీ 13:5. 'స్వపరీక్ష లేనియెడల భ్రష్టత్వమున్నది.' యోహాను 8:21 - 'పాపములో జీవించుచూ చనిపోయిన యెడల ప్రభువు ఏర్పరచిన స్థలమునకు వెళ్ళ జాలరు. లోకము వదలకముందే రక్షణ నిశ్చయతను కలిగి రాబోవులోకమును స్వతంత్రించుకొందునను నిరీక్షణ కలిగి పరిశుద్ధముగా జీవించవలసియున్నది. చనిపోయిన తరువాత పరదైసులో సువార్త వినిపించబడును. అప్పుడు రక్షణ పొందవచ్చునని తప్పుడు బోధజేయు జెహూవా

[illegible] వారి యొద్దను, సంఘక్రైస్తవుల యెడలను జాగ్రత్తగా యుండుడి.

నా సహోదరుడైన శాస్త్రిగారు ఆ దినములలో లండన్ మిషనులో టీచర్‌గా యుండి ఆ మిషనుకు రాజీనామా ఇచ్చి రాయచూరులో మెథాడిస్టు మిషనులో పాస్టరైయుండెను. ఆయన నన్ను గురించి మిషనరీ వారితో చెప్పి పిలిపించి బైబిలు ట్రైనింగుకు గుల్బర్గాకు పంపెను. రెండు సంవత్సరములు సెమినరీ ట్రైనింగ్ ఇచ్చుటకు ఏర్పాటు చేసిరి నా యొక్క ట్రైనింగ్ ముగిసిన వెంటనే 1944వ సంవత్సరమున రాయచూరులో ప్రీచరుగా యుండుటకు పంపిరి. ఆ ప్రాంతములలోని క్రైస్తవులు తమ కులములు దాచుకొనుచు కల్లు, సారాయి మొదలగునవి సేవించుటకు అలవడి యుండిరి. ఈ అలవాట్లు సంఘస్థులయందే కాక బోధించు టీచర్లలోను, ప్రీచర్లలోను, పాస్టర్లలోను యుండెను. అందువలన అసంతృప్తిగా అనేక దినములు గడపవలసి వచ్చెను. ఇట్లు వుండగా అదే సంవత్సరమందే భయంకర విషజ్వరములు, దగ్గులు మా ప్రాంతములందు వ్యాపించెను. ఆ నెపముతో అక్కడపనికి రాజీనామానిచ్చి సి.ఐ.జి. మిషనులో చేరి కళ్యాణదుర్గములో ప్రీచరుగా నియమించబడి పనిచేయుచుంటిని.

అక్కడ స్కాటుయను మిషనరీ వారు గొప్ప భక్తులుగా యుండిరి. ఆయన మంచి విశ్వాసియైనందున నన్ను వాక్యములో బహుగా బలపర్చెను. నాకు ప్రభువు చూపించిన [illegible]ములు, సేవను గురించి తన కన్నులారా చూచినవాడై నన్ను [illegible] ప్రోత్సహించెను. ఇట్లు ఇరువురము కలిసి పనిచేయుచుండగా ఒకరి [illegible] కలసిపోతిమి. సేవయందును, సహవాసమందును, ప్రార్థనయందును ఆనందించువారము. ఇట్లుండగా మనుష్యులను [illegible] సాతానుడొక మంత్రముతో నన్ను [illegible]. ఎట్లనగా [illegible] కొంత [illegible] ఇచ్చియుండిరి. ఆ [illegible] ప్రేరేపించెను. నేను బలహీనుడనై లోబడి ఆ [illegible] నా పేరు వ్రాయించితిని. ఆ పాత్రతో ప్రతి [illegible] భోజన [illegible] ఆ [illegible] గొప్ప [illegible]. [illegible] వ్యవహరించి [illegible]

[illegible] అను రోగము [illegible] వచ్చినది. ఆ రోగము [illegible] నుండి సంక్రమింపబడునది [illegible] ఈ ప్రాంత [illegible] నన్ను క్షమించిరి. కాని మొదటి నాయందు [illegible] ప్రేమను చూపలేకపోయిరి. ఈ మచ్చపోవుట అసాధ్యమాయెను. [illegible] చేసితిని.

ప్రియ చదువరీ! మన రక్షణ జీవితములో ఇటువంటి పొరపాట్లు రాకుండా చూచుకొనవలయునని మిమ్ములను హెచ్చరించుచున్నాను. తప్పిదము చిన్నదిగా కనబడవచ్చును గాని దాని ఫలితము చాలా బలముగా యుండును. తరువాత శాస్త్రిగారు కళ్యాణ దుర్గము నుండి కదిరికి మార్చబడిరి. ఆ స్థలమునకు సైలస్ శాస్త్రిగారు మిషనరీగా వచ్చిరి. వారితో కలసి నేను పది సంవత్సరములు వాక్యమునందును, ప్రభువు సేవలో గడిపితిని. క్రీస్తు ప్రేమచేత నేను [illegible]. ఈ భక్తుడు వాక్యముచే నన్ను [illegible] అనేక సత్యములను నేర్చుకొంటిని. ఆ ప్రాంతములయందు బహుగా క్రీస్తును ప్రకటించుచుంటిమి. అయినను శాస్త్రిగారికి ఈ సేవలో తృప్తి కలుగలేదు. [illegible] ఆచారములు [illegible] శాస్త్రిగారు 1920వ [illegible] పనికి [illegible] వెళ్ళిపోయిరి. [illegible] ప్రారంభించితిని [illegible] ఆరాధన [illegible] ఏర్పాటు చేసుకొంటిని. ఇట్లు జరుగుచుండగా ప్రభువు [illegible] కలుగునట్లు ఒక చిన్న [illegible].

[illegible] ముగిసినది [illegible] వచ్చెను. [illegible]

నేను మిషనునుండి వేరై సేవ చేయుచున్నానని, మిషనరీలు నామీద రేగి నా పిల్లలను బోర్డింగ్ నుండి తరిమివేసి నాకేలాటి సహాయము లేకుండ చేసిరి. నా పిల్లలు బోర్డింగ్ నుండి ఇంటికి పంపబడిరి. నా జీవితము చాలా కష్టతరముగా యుండెను. గాని అధైర్యపడక పిల్లలు, మేము ప్రార్థన చేయుచు ప్రభువుయందు ఆనుకొని జీవించుచుంటిమి. నా పిల్లలు బడినుండి రాగానే మొదట పొయ్యి యొద్దకు వెళ్ళి చూచెదరు. పొయ్యి మండుచున్న యెడల అన్నము ఉన్నదని తలంచి సంతోషించెదరు. పొయ్యి అంటించలేదని కనిపెట్టిన యెడల చింతచే ప్రార్థన చేయుటకు ప్రారంభించుదురు. ఇట్టి స్థితియందు మేము జీవించుచున్నామని గ్రహించగలిగి సైలస్ ఫాక్స్‌గారు తదితరులు అప్పుడప్పుడు తమ కుడిచేతులను కలుపుతూ ప్రభువు పేరట సహాయము చేయువారు. ఇట్లు ఆశ్చర్యకరమైన సహాయము ఆ దినములలో పొంది ప్రభువును బహుగా మహిమపరచ గలిగితిమి.

ఆయన మహిమ కొరకు కొన్ని సంభవములు వివరింతును. ఒకప్పుడు ఇంటిని శుద్ధిచేసుకొంటానని నా భార్య కొంతపేడ తెచ్చి ఇల్లలుకుచుండగా పేడలో ఒక ఉంగరము దొరికినది. ఇది ఏదియో ఇత్తడిదై యుండవచ్చునని తలంచి ఆమె ఒక గూటిలో ఉంచెను. కొన్ని దినముల తరువాత ఆ సమయమును జ్ఞాపకము చేసుకొని నాతో చెప్పగా నేను తీసి దానిని రుద్దినపుడు పచ్చగా కనబడెను. ఇది దేవుడిచ్చినదేయని బజారునకు వెళ్ళి పదునైదు రూపాయలకు అమ్మి ఇంటికి కావలసిన వంట సామాగ్రిని తెచ్చుకొంటిమి, దేవునికి స్తోత్రము.

2. మరొకదినమున ఆకలి బాధతో ఇంటియందు వుండగా నా కుమారుడు ఆంద్రు చాల తొందరచేయుచుండగా బెత్తముతో రెండు దెబ్బలు వేసితిని. వాడా బెత్తమును విరిచి అవతల పారవేసెను, పోయి దానిని తీసుకొని రమ్మనగా వాడు గోడ అవతలకు పోయి చూచి పందికొక్కు గింజలు తోడినదని చెప్పెను. నేను కూడ వెళ్ళి చూసితిని ఒక పందికొక్కు నా ఇంటిలోకి రంధ్రముచేసి ఆరు సేర్లు రాగులు తెచ్చివేసినది. ఏలియాకు కాకుల ద్వారా ఆహారము పంపినట్లు దేవుడు ఆనాడు మాకు పందికొక్కు ద్వారా ఆహారము పంపెను. ఎవ్వరిదైనది విచారించితే తెలియకపోయెను. దేవునికి స్తోత్రములు చెల్లించితిమి. మా బలహీనత చేత తిరిగి రాగులు ఆ రంధ్రముగుండా వచ్చునేమోయని మరునాడు రంధ్రము యొద్దనే

కాచుకొంటిమి గాని మా ప్రయత్నము నిష్ప్రయోజనమాయెను. ఇట్లు సమయానుకూలముగా సహాయములు క్రీస్తుద్వారా పొందుచూ రాగిగంజి మొదలైన అల్పవ ఆహారములతో మా దినములు సంతోషముగా గడుపువారము.

3. ఒకానొక దినమున ఒక భక్తుడు మమ్ములను దర్శించెను. మాకు ఉన్న భోజనమే అనగా రాగిగంజియే ఆదిధ్యము నిచ్చితిమి. వారు కూడ సమ్మతించి ఆ గంజినే త్రాగిరి. తిరిగి రాత్రికి అదే గంజిని వారికివ్వగా వారు మరుదినము మమ్ము విడిచి వెళ్ళిపోయిరి. పోపును మమ్మును గురించి ఆయా స్థలములయందు దుష్ప్రచారము చేయుచూ మేము వారికి మంచి భోజనము పెట్టలేదని చెప్పుచూ మమ్మును నిందించెను గాని మా స్థితి ఎట్లున్నదో, మా ఆకలిదప్పులు వస్త్రహీనత ఆయన గుర్తించలేకపోయెను.

రెండవ సమూయేలు 16:10-12లో నున్నట్లుగా దేవుడతని దూషణను దీవెనగా మార్చెను. ఎట్లనగా ఆ దూషణ మాటలు వింటున్న ఒక సోదరి వంటచేయునపుడెల్ల పిడికెడు బియ్యమును తీసి ఒక డబ్బాలో వేసేది. ఆ దినము ఆ డబ్బా నిండియుండుటయు, అదే సమయములో ఆ దూషణమాటలు వినుటయు దేవుని చిత్తము. కనుక ఆమె డబ్బాను తలపైనిడుకొని ఇంటికి తెచ్చి కొంత పైకము కూడ చేతికిచ్చి వంట చేసుకొని తినండని చెప్పి జరిగిన యాసంగతి చెప్పగా విని అమ్మో దేవునికి స్తోత్రము. అతడు మరి యొక వీధికి వెళ్ళి దూషించియుంటే బాగుండునంటిని.

ఆహా! ఇట్టి పరిస్థితులయందు నాతో సహకారిగానున్న నాకుడి భుజమైన భార్య సంగతి ఏమి చెప్పుదును? తన కడుపు జూచుకొనక సేవచేసివచ్చే భర్త కడుపును, బడినుండి వచ్చిన పిల్లల కడుపు చూచి తన కన్నీరు కార్చుచు ఒక మూలకు వెళ్ళి ప్రభువును కొంగుబట్టి అడిగేది. పిల్లలు కూడ మోకరించి ప్రార్థించేవారు. సణుగుకొనకను, సేవ చాలించి ఏదైనను పనిచేసి జీవించెదమనిగాని ఏ విధముగానైనను నన్ను నిరుత్సాహపరచేది కాదు. అంతేగాక, వచ్చిన అతిథులకు పరిచర్య మరియు తన కడుపున పుట్టిన వారినేకాక తల్లిదండ్రి లేని అనాథ పిల్లలను పరామర్శించుచు, సేవ నుండి వచ్చిన నాకు ఉపచారము చేయుచుండి ప్రభువు నందు ఆమెకు గల గట్టి నమ్మకమును వర్ణించలేను.

ఇట్లు ప్రభువు సేవచేయుచు వారమునకు నాలుగైదు పర్యాయములు సాయంత్రములలో కూటములు జరుపుచూ వాక్య పారాయణము చేయుచూ ప్రభువునందు ముందుకు సాగుచుంటిమి. అంతటితో తృప్తిలేక ప్రియుడైన ఫాక్స్‌గారిని బెంగుళూరు నుండి పిలిపించి కూటములు పెట్టుచుంటిని. సంఘములు బహు ఉజ్జీవముతో విశ్వాసమందు ఎదుగుతూ ముందుకు సాగుచుండెను. తర్వాత ఫాక్స్‌గారు నా యొద్దకు వచ్చిసహూదరుడా నేనుకూడ అనంతపురమునందు యుండి నీతోకూడ చేరి సువార్తసేవ చేయుదనని తీర్మానించుకొని బెంగుళూరు విడిచి అనంతపురము చేరెను. ప్రభువుకు స్తోత్రములు. ఆ మీదట కూడుకొనుటకు ఒక ఇల్లు అద్దెకు తీసుకొని దానికి **బైబిలు స్కూలు** అని పేరుపెట్టి అందులోనే ఆరాధన కూటములు జరుపుచుంటిమి. వాక్యపరిచర్యలో ఫాక్స్‌గారు తగుశ్రద్ధ వహించిరి. విశ్వాసుల సహవాసము రానురాను సంఘముగా ఏర్పాటాయెను చదువుల నిమిత్తము, ఉద్యోగముల నిమిత్తము ఆయా ప్రాంతములనుండి యవ్వనులు ఈ బైబిలు స్కూలునందు రక్షింపబడినవారై వాక్యములలో తర్ఫీదునుపొంది వారివారి ప్రాంతములకు పోయి ప్రభువుకు ప్రీతికరమగు సేవ జరిగించుచూ సంఘములను నెలకొల్పి దేవునికి మహిమ తెచ్చిరి. మరియు అనంత పురమునందు యౌవ్వనస్థులు సువార్తలో తర్ఫీదునొంది చుట్టు గ్రామములకు సైకిళ్ళమీద వెళ్ళి సాక్ష్యమిచ్చుచూ ప్రభువును ధైర్యంగా ప్రకటించువారు. సేవ బహుసార్థకముగా జరుగుచుండెను.

సహవాసమునందు విశ్వాసులు బహుగా ఆనందించుచుండిరి. మరియు దేవుని భక్తులను పిలిపించి పెద్దపెద్ద కూటములు జరుపగా అనేకులు రక్షించబడి సంఘములో చేరిరి. అనంతపురము నుండి పులివెందుల ప్రాంతములకు సువార్త ప్రాకగా రెడ్లజాతివారనేకులు ప్రభువు నిజమైన దేవుడని ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించి రక్షింపబడి బాప్తీస్మము పొందిరి అనంతపురము నుండి పులివెందులకు ప్రతి గురువారము సైకిల్‌పై వెళ్ళి సువార్త ప్రకటించువాడను. అనంతపురము నుండి శ్రీశైలం (200 మైళ్ళు) వెళ్ళి తిరునాళ్ళలోను సువార్త ప్రకటించుచుండిరి. ఒకానొక కూటములో పులివెందుల వెలుపల వేయబడిన పందిటిక్రింద గొప్ప మీటింగును జరిపితిమి. అందు 76 మంది రక్షించబడి ఒక్క

దినముననే పులివెందుల లంకలో ఒక మడుగునందు పి.వి. జార్జిగారును, ఫాక్సుగారును, నేను కలిపి బాప్తీస్మము ప్రసంగితిమి. ఇట్లు ఆ ప్రాంతములయందు ఆ రెడ్లమధ్య ప్రభువు నామము ఘనపరచబడెను. ఆయనకే స్తోత్రములు! అట్టి కూటములయందు రక్షింపబడిన పోలీసువారు నేటివరకు ప్రభువు నందుయుండి ఆనందించుచున్నారు. వీరు ఉద్యోగములో యుండి ప్రభువుకొరకు అక్కడక్కడ సాక్ష్యమిచ్చుచూ సాక్షులుగాయున్నారు.

ఇంకయు ఎంతోమంది విద్యాసంబంధముగాను, ఉద్యోగ సంబంధముగాను ఆయా ప్రాంతములనుండి వచ్చిన యవ్వనస్థులేమి ఆయా కుటుంబీకులేమి అనేకులు బైబిలు స్కూలునందు రక్షింపబడి సహవాసములోను, వాక్యములోను ఎదిగి ఆత్మచేత నింపబడినవారై ఆయా ప్రాంతములకు వెళ్ళి ప్రభువు సేవ చేయుచు ప్రభువునందు ఆనందించుచున్నట్లు ఆయా స్థలములనుండి సాక్ష్యములు వినిపించుచున్నవి. వీరిని ప్రభువు దీవించుగాక!

సేవలో సాధారణముగా జరిగెడు ఇబ్బందులను కొంత తెల్పిన ప్రయోజన మనుకొంటాను. పల్లెయందు సువార్త ప్రకటించునప్పుడు కొన్ని సమయములలో భోజనము దొరకక పోవచ్చును. ఉపవాసముండ వలసివచ్చును. ఈ అనుభవము అనేకసార్లు నేను కలిగియున్నాను. దృష్టాంతముగా, నేనొక పల్లెకు వెళ్ళి సువార్తను ప్రకటించితిని. సువార్తను ముగించిన తరువాత అక్కడ నిలిచి కడవరకు వాక్యము వినుచున్న ఒక గొల్ల కులములకు చెందిన స్త్రీ నా యొద్దకు వచ్చి -అయ్యా! అనంతపురము సంతయందు మీరేకదా ప్రకటించుచుందురు అని నన్ను ప్రశ్నించగా అవును నేనేనని ఆ స్త్రీతో జవాబు ఇచ్చితిని. ఆమె నాతో సంతోషముగా మాటలాడి మీరు మా ఇంటికి భోజనమునకు రండి అని చెప్పి ఆమె ఇల్లు నాకు చూపించి వెళ్ళిపోయెను.

నేను ఆ వూరియందు రెండు స్థలములలో ప్రభువును ప్రకటించి ఆకలిగా వున్నందున ఆ స్త్రీ ఇంటికి వెళ్ళి చూడగా ఆమె ఇంటికి బీగమువేసి యుండెను. సంగతి విచారించగా అవూరి కరణముగారు ఆ స్త్రీ నాతో మాటలాడుట చూచి ఏమమ్మా ఆ బోధకునితో నిండా మాటలాడితివని ప్రశ్నించగా ఆమె, అయ్యా వారిని భోజనమునకు రమ్మని చెప్పి వచ్చితినని జవాబు ఇచ్చెనట. అందుకు

కరణము గారు ఆ స్త్రీతో - నీవు పిచ్చిదానవు. వారు ఇలాటి రాగిఅన్నము తినరు. వారు కాల్చిన మాంసము, కోడిగ్రుడ్లు, బిర్యాని, రొట్టె అనునవి భుజించువారు. అమెరికా నుండి దండిగా డబ్బు వస్తుంది గనుక, నీకు తెలియదేమో? నీకెందుకు బడాయి అని గద్దించగా ఆ స్త్రీ నిండా బాధతో ఇల్లు బీగము వేసి పోయినట్లు తెలిసెను.

ఇక చేయునది ఏమియు లేక ఆకలి బాధతో స్వగ్రామమునకు ప్రయాణం చేయవలసి వచ్చినది. దారిలో నాగజెముడు పండ్లు (అనగా పాపిచ్చి) తీసికొని తిన్నాను. ఈ పండ్లు అంతగా ఎవరూ తినరు. పేదలు, కోతులు, పక్షులు తప్ప. వీటి రుచి తియ్యగా నుండును. దాని నిండా విత్తనములు యుండును. ఎక్కువగా తినిన ఆ విత్తనముల ద్వారా అపాయము కూడ రాగలదు. దాని ద్వారా ఆకలి తీర్చుకొని ఇల్లు చేరితిని.

1947వ సంవత్సరము గుంతకల్లు ఉరుసునందు మహమ్మదీయులు అన్యులతో నిండియున్న స్థలములో సువార్త ప్రకటించుటకై కొంతమంది సహోదరులతో కలసి వెళ్ళితిమి. నేను బోధించు చుండగా కొందరు దుండగులు నా చేతిలోని సువార్తలను లాగుకొని కాల్చి నా గొంతుపట్టుకొని నిన్ను చంపుదుమని నా గొంతును తమ చేతులతో బిగించుచు, నీవు క్రీస్తువార్త చెప్పితే నిన్ను ఇట్లు చంపుదుమని బెదిరించి విడిచిపెట్టిరి. ఇట్లు నన్ను బాధించుచుండగా నాతో కూడ యున్న సహోదరుడు అక్కనుండి తమ కాలికి బుద్ధిచెప్పి పరారైరి. అప్పుడు ప్రభువు నాకు మరి ఎక్కువగా ధైర్యము ఇచ్చినందున ప్రాణభీతి లేక ప్రభువును ప్రకటించితిని. అంతమాత్రము ఆగక ప్రతిదినము అదే స్థలములో ప్రభువును బహు బలముగా ప్రకటించునట్లు చేసెను. నన్ను ఎవరును ఎదిరించలేదు. ప్రభువుకు స్తోత్రములు.

ఇట్లు నంద్యాల, కర్నూలు, తిరుపతి, నెల్లూరు మరి అనేక స్థలములలో మిక్కిలి ఆపదలు కలిగెను గాని నా ప్రభువు నాతో యుండి నన్ను రక్షించుచూ వచ్చెను. కొన్ని స్థలములలో ఎదిరించిరి, వారి మతగ్రంథములతో తర్కించిరి గాని ప్రభువే జయించు చున్నందుకు వారి నోరులు మూయబడి పోవువారు. ఇట్లు నన్ను తన సేవయందు సాక్షిగా పెట్టిన ప్రభువుకు స్తోత్రములు.

# హుబ్లి నందు జరిగిన సంఘటన :

1938వ సంవత్సరము హుబ్లినందు యున్న కొందరు సహోదరులు నన్ను ఉజ్జీవ కూటములకు పిలువగా వెళ్ళితిని. అక్కడ క్రైస్తవుల మధ్య పాపమును గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు ప్రకటించుచుండగా వాక్యము వారి హృదయమందు గ్రుచ్చుకొనెను. పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపింపబడినవారై మారుమనస్సు పొంది వారి వారి పాపములు బాహాటముగా ఒప్పుకొనిరి.

వీరందరు రైల్వే వర్కుషాపు నందు రైల్వేకంపెనీలో పని చేయుచుండిరి. ప్రభువుచేత కదిలించబడిన వారు తాము దొంగగా అపహరించిన రైల్వే వారి సామానులు తీసికొనివెళ్ళి తమ తప్పిదములు ఒప్పుకొని కంపెనీ వారికి అప్పగించిరి.

రక్షింపబడినవారు డెబ్బది ముగ్గురు పురుషులు మరియు స్త్రీలు! చిలకరింపు సరియైనది కాదని వాక్యమునను సరించి ముంచడము తీసికొని దేవుని పిల్లలై ఆనందించిరి. ఈ విషయమై అక్కడ యుండిన కొందరు రెవరెండ్లు నా మీదే రేగి నా మీద దుష్ప్రచారము చేయుచు గవర్నమెంట్ వారికి వ్రాతమూలముగా రిపోర్టు ఇచ్చిరి. యుద్ధమునకెవరిని మనుష్యులను పంపవద్దనియు, సర్కారు పన్ను చెల్లించవద్దనియు, సర్కారుకు విరోధముగా నేను ప్రచారముచేసినట్లు కనపరచియుండిరి.

ఆ రిపోర్టును బట్టి నన్ను పోలీసువారు అరెస్టుచేసి జైలునందు యుంచిరి. అక్కడయున్న నిజక్రైస్తవులు, స్త్రీ పురుషులు 150 మంది వరకు ఆ పోలీసు ఆఫీసరు యొద్ద హాజరై మమ్ములను కూడ అరెస్టు చేసి వారితో కూడ లాకప్ నందుంచండి. వారు క్రీస్తు భక్తులు, మేముకూడ వారితో చేరి శిక్షనుభవించ సిద్ధముగా నున్నామని తెలియజేసిరి. ఆ పోలీసు ఆఫీసరు వారు చెప్పిన సంగతి విని నన్ను జైలు నుండి వెలుపలకు తెచ్చి ట్రంకురోడ్డులో నిలువబెట్టి మీరు బోధించు విషయములు ఇప్పుడునేను వినెదను. అందు సత్యము కనుగొనెదనని ఉత్తరువు చేయగా కన్నడ భాషయందు సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించితిని. పాపికి రక్షణ క్రీస్తేనని నొక్కి బోధించగా ఆ పోలీసు ఆఫీసరు మిక్కిలి సంతోషించుచు ఇందు గవర్నమెంటుకు విరోధమైన సంగతులు ఏమియు లేవని తనకు రిపోర్టు ఇచ్చిన

పాదిరీలను కఠినముగా దండించిరి. రిపోర్టు చేసిన వారినే అరెస్టు చేస్తామనిరి. అప్పుడు నేను నా గురువు వద్దన్నాడు, క్షమించమన్నాడు అంటిని. ఎవరు నీ గురువు అని ఆ ఆఫీసరు నన్నడుగగా యేసుప్రభువంటిని. వారిని క్షమించమంటావాయని వారిని క్షమించి నన్ను విడిచిపెట్టిరి తర్వాత బైబిలు గ్రంథము నాకొక్కటివ్వండని బైబిలును తీసుకున్నాడు. ప్రభువుకు స్తోత్రములు చేయుచూ, పాడుచూ ఆ స్థలము విడిచి వచ్చితిమి.

ఒక చిన్న కాలువ గట్టుమీద నిలిచి క్రీస్తును ప్రకటించుచుంటిని. ఒక మాంత్రికుడు తన మంత్రశక్తిని ప్రజలకు కనుపరచుచూ నా నోరు ఆ మంత్రశక్తిచే మూయించెదనని ప్రజలకు చెప్పి తను నా నోటికి ఎదురుగావచ్చి మంత్రపఠనము చేయుచూ ఏమేమో శబ్దములు పలుకుచూ తన దేవుండ్లనుచ్చరించుచుండగా ఆ గ్రామ వాసులు మావైపే చూస్తూ భయముతో యుండిరి. అప్పుడు సహోదరుడైన లూకాగారు నాతో యుండిరి. అప్పుడు నేను-లూకా గారూ! మీరు ప్రార్థన చేయండంటిని. ఆయన ప్రార్థించుట, నేను సువార్త చెప్పుట, మాంత్రికుడు గొనుగుచూ వంగి, లేచి, నీలిగి, చెయ్యి ఆడించుట, ప్రజలీచిత్రమును చూచుట ఆహా! ఏలాగు వర్ణించగలను? మీరే ఊహించండి ప్రభువు శక్తియందు మాంత్రికుని విద్య పనికిరాలేదు. వాని ప్రయత్నము భంగమైనదని అతడు ఎరిగి ఈయన నోరు మూయించుటకు నా మంత్రములకు శక్తిలేదు, వీరికి దైవశక్తియున్నది. భూతశక్తి పనికిరాదని అక్కడనే సాక్ష్యమిచ్చి సిగ్గుచే తలవంచుకొని ఆ స్థలమును విడిచి పోయెను. ఇట్లు జరుగునప్పుడు నాతోకూడ వుండిన సహోదరుడు మోకాళ్ళమీద యుండెను. చూచితిరా! ఆయన అత్యున్నతమైనట్టి శక్తి ఎదుట ఎవడు నిలువగలడు. ప్రభువిట్లు మమ్మును ఆదరించి తన నామమును అక్కడ మహిమపరచుకొన్న ప్రభువుకు స్తోత్రములు. ఆహా! అపోస్తలుల కాలములో అపోస్తలుల కార్యములు 13వ అధ్యాయములోని 'ఎలుమ' అను గారడీ వాని సంగతెంతో సత్యమని దీనివలన తెలుసుకొనుచున్నాము. అంతకుముందున్న కొద్ది సమూహమునకు మాంత్రికుని వలన పెద్ద సమూహము చేరెను. సువార్త వారికి బోధించితిమి. ప్రభువుకు స్తోత్రములు.

ప్రియ చదువరీ! నేను ప్రయాణము చేయునపుడుగాని, బస్సులలోగాని

సువార్తను అందించువాడను. ఒక ప్రయాణమందు క్రీస్తును ప్రకటించుచుండగా అందు ఒక బి.ఎ.బి.యల్. చదివిన లాయరుగారు ప్రయాణము చేయుచుండిరి. నేను ప్రసంగము ముగించిన వెంటనే ఆ వకీలు నన్ను సంబోధించి నీవు ఏమి చదివావని ప్రశ్నించెను. అందుకు నేను బైబిలు చదివినానని సమాధానము ఇవ్వగా పెదవి విరిచి 'పూర్' అను శబ్దముతో గేదెలను తోలు మాదిరిగా నన్ను సంబోధించి పలికెను. అప్పుడు నేనుకూడ వారిని - అయ్యా! మీరేమి చదివితిరని ప్రశ్నించగా వారు బహు డాంభికముగా బి.ఎ.బి.యల్. అడ్వకేట్‌నని జవాబిచ్చెను. అందుకు నేను పూర్ అని అతడు నాకు జవాబు ఇచ్చినటులనే నేను కూడ అతనికి జవాబు ఇవ్వగా వారు నిండా కఠినముగా నన్ను చూడసాగిరి. వెంటనే నేను గ్రహించి అయ్యా! నీవు డబ్బుకొరకు మీ బి.ఎ.బి.యల్. ను అబద్ధంగా వాడుచూ సత్యమును అసత్యంగా మార్చువాడవు. దానిద్వారా పాపము చేయువాడవు. ప్రజలను మోసము చేయుచున్నావు. దేవుని ఉగ్రతకు పాత్రుడవు నేనైతే దేవుని సత్యమును వెలలేకనే చదివి వున్నది ఉన్నట్లు చెప్పుచు అనేక ఆత్మలను దేవునివైపు త్రిప్పి శాంతి సమకూర్చుచున్నాను. ఇట్లు నేను లాయరుగారితో మాటలాడి సమాధానపరచి క్రీస్తును వారికి అందించితిని ఇట్లు మేము సేవలో నుండునట్లు ప్రభువు బలపరచియుండగా కష్టములలోను, నిందలలోను, సుఖములలోను నాతోపాటు ప్రభువు కొరకు నిలిచి నన్ను సేవచేయుటకై ప్రోత్సాహపరచుచున్న నా ప్రియ భార్య చివరి దినములు వచ్చినవి. నేను సువార్తసేవలో గుంటూరు జిల్లాలో పల్లెయందు సేవలోనుంటిని. 1956వ సంవత్సరము జూన్ మాసము 9వ తేదీ రాత్రి నాకొక స్వప్నము వచ్చెను. నేను స్వప్నములనుగాని, దర్శనములనుగాని నమ్మువాడనుగాను, కోరేవాడనుకాను. కాని ఆ రాత్రి నాకు కుడికన్ను పోయినట్లు స్వప్నము చూచి మెలుకువకు వచ్చి చూడగా నా కన్ను బాగుగనే యున్నది. అప్పటికి అనంతపురములోనున్న నా భార్య తనకేదో ఒక విధముగా నున్నదనియు తలనొప్పియనియు ఆ రాత్రి కడపటి అల్లుడైన సొలును బట్టి నీవు నీ భార్యను బాగా చూచుకొనుము. నేను ప్రభువుయొద్దకు వెళ్ళుచున్నాని చెప్పి ప్రభువా వచ్చుచున్నాననెను. అంతట మాటలు లేవట. నా కుమారుడు మోటారు కారు

మీద వేసుకొని ఆసుపత్రిలో చేర్చి అందరికి టెలిగ్రాములు పంపినారు. నాకు కూడ పంపినారట గాని నేనున్న ఆ పల్లెకు రాలేదు. తంతీ వార్త రాకముందే స్వప్నమును బట్టి నా మనసు బాగులేక ఎవరో నన్ను బలవంతముగా త్రోసుకొనిపోయినట్లు బయలుదేరి వచ్చితిని గాని మాటలులేని,స్వాధీనములేని ఆమెను చూచి మోకరించి-ప్రభువా నోరు దయచేయుము అని నా భార్యతో రెండు మాటలు మాటలాడకోరితిని గాని అది దేవుని చిత్తము కాదు. డాక్టర్లందరు ఇది హైబ్లేడ్ ప్రెషరనిరి మేము ఇంటికి తెచ్చితిమి. 1956వ సంవత్సరము జూన్ మాసము 11వ తేదీ సాయంత్రము 6 గంటల 15 నిమిషములకు ప్రభువునందు నిద్రించెను. 12వ తేదీన ఇంటిఎదుట నుండి సమాధుల వరకు బజారు ద్వారా శవమును తీసికొని పోవుచు మరణమును గురించి చెప్పుచూ ప్రతివారు సిద్ధముగా ఉండవలసినదనియు ప్రభువైన క్రీస్తునందు విశ్వాసముంచి దేవుని సంధించుటకు సిద్ధముగా నుండుడనియు సువార్త చెప్పుచూ పెద్ద సమూహముతోను, గుఱ్ఱపు బండ్లతోను వెళ్ళి సమాధి చేసితిమి. బజారులోని ప్రజలందరు ఇది ఏమనగా "ఒకమ్మ పరలోకమునకు పోయినదియని సంతోషవార్త చెప్పితిమి."

పైవిధముగా అగ్రిప్పగారు ప్రభువును సేవించుచూ, ఆంధ్రలోని సంఘములను బలపరచుచూ 1967వ సంవత్సరము ఫిబ్రవరి 24వ తారీఖున ప్రభువునందు నిద్రించిరి.



విశ్వాసవీరులైన

# సైలస్‌ఫాక్స్ - అగ్రిప్ప

## హేండ్లీ బర్డ్ - జార్జ్‌ముల్లర్

కొన్ని సంవత్సరముల క్రిందట బ్రదర్. టి.పి. వరప్రసాదరెడ్డి గారు సమకూర్చిన ఈ పుస్తకమును అచ్చువేసి ప్రచురించితిమి. ఆంధ్ర క్రైస్తవ లోకమునకు దైవజనులు సైలస్‌ఫాక్స్ చిరపరి చయస్తులు! సమకాలికులైన అగ్రిప్ప, హేండ్లీబర్డ్, జార్జ్ ముల్లర్ అనువారును ఆనాడు సువార్త సేవలో గొప్ప పాత్రవహించిరి.

స్వదేశమును విడిచి మన దేశమునకు వచ్చి స్థిరపడి భాషనేర్చుకొని గొప్ప పరిచర్య జరిగించిన సైలస్ ఫాక్స్‌గారి జీవిత చరిత్రను విశదపరచిన తరువాత, రచయిత మిగతా ముగ్గురి జీవిత చరిత్రలను కూడా క్లుప్తముగా అందించు చున్నారు.

రచయిత యొక్క ఇతర రచనలు 1. సంఘచరిత్ర, 2. రూతు గ్రంథము, 3. పరమగీతము 4. పాత నిబంధన యందలి చిన్నప్రవక్తల పరిచయము.

మా అడ్రస్

బ్రదర్ ఆర్. ఇశ్రాయేలు

లోగోస్ ప్రింటర్స్ & పబ్లిషర్స్

రాజేంద్రనగర్, 3వ లైను, గుంటూరు-522 006.

SUDARSAN PRINTERS, 0863 - 2246245